ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 4, పేజీలు : 10+4 వెల : 6.50


జమ్ము-కాశ్మీర్‌లోనూ కుంగుతున్న భూమి 5లో

నిర్మలమ్మ బడ్జెట్‌ను మెచ్చుకున్న తాలిబన్లు

## కొత్త సచివాలయంలో

# అగ్నిప్రమాదం!



శుక్రవారం తెల్లవారుజామున మంటలు వ్యాపించి పొగలు కమ్ముకున్న దృశ్యం

### మాక్‌డ్రిల్‌గా పేర్కొన్న అధికారులు

### ప్రమాదం స్వల్పమేనన్న మంత్రి వేముల

### మీడియాకు అనుమతి నిరాకరణ

### కాంగ్రెస్ నేతలను అడ్డుకున్న పోలీసులు, అరెస్టులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన సచివాలయంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నీచర్ పనులు జరుగుతున్న ప్రాంతంలో ఏర్పడ్డ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ≫2



## సంక్షేమం, అభివృద్ధిలో..

# అగ్రగామి తెలంగాణ

## అన్ని రంగాలలో అద్భుత ప్రగతి

### కాళేశ్వరం ప్రాజెక్టు రికార్డు స్థాయిలో పూర్తి

### ప్రపంచం ప్రశంసిస్తున్న 'రైతు బంధు'

### అంతర్జాతీయ ప్రమాణాలతో కొత్త సచివాలయం

### 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహ నిర్మాణం

### ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న సమ్మిళిత సమగ్రాభివృద్ధి యావత్ దేశానికి ఆదర్శయ ప్రాయంగా నిలుస్తుందని, ప్రతి రంగంలోనూ దేశం ఆశ్చర్యపోయే విధంగా అద్భుతమైన ప్రగతిని ఆవిష్కరిస్తూ పురోగమిస్తుందని గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్ అన్నారు. గురువారం నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. కాళోజీ వాక్కులతో గవర్నర్ ప్రసంగం ప్రారంభించి, దాశరథి కవితతో ముగించారు. పుట్టుకనీది, చావునీది బతుకంతా దేశానికి అంటూ గవర్నర్ తమిళి సై తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి పరిపాలన దక్షత, ప్రజా ప్రతినిధులు నిరంతర కృషి, ప్రభుత్వం సిబ్బంది అంకితభావం వల్లనే తెలంగాణ అపూర్వ విజయాలను సాధించిందన్నారు. ఒకప్పుడు కోతలతో అంధకారంలో కొట్టుమిట్టాడిని తెలంగాణ, నా ప్రభుత్వం చేసిన అవిరళమైన కృషితో నేడు 24గంటల విద్యుత్ సరఫరాతో వెలుగు జిలుగుల రాష్ట్రంగా విరాజిల్లుతున్నది. వ్యవసాయంకుదేలైపోయి విలవిలలాడిననేల, నేడు దేశానికిఅన్నంపెట్టే ధాన్యాగారంగా ≫7



గవర్నర్ ప్రసంగాన్ని వింటున్న సిఎం కెసిఆర్, మంత్రులు

## 6న రాష్ట్ర బడ్జెట్

### 8 నుంచి పద్దులపై చర్చ

### గవర్నర్ ప్రసంగానికి నేడు ధన్యవాద తీర్మానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి3:** బడ్జెట్, పద్దులపై చర్చ, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం అవసరమైతే మిగిలిన అంశాలపై చర్చ చేపట్టాలని అసెంబ్లీ వ్యవహారాల సలహా సంఘం(బిఏసీ) నిర్ణయించింది. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన బిఏసీ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, నిరంజన్‌రెడ్డి,కొప్పుల ఈశ్వర్,ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్,కాంగ్రెస్ శాసనసభా పక్షనేత మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. శనివారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చేపట్టాలని సభ్యులు నిర్ణయించారు. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. 6న ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 7న అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 8న బడ్జెట్,పద్దులపై చర్చించనున్నారు. 8న మరోసారి బిఏసీ సమావేశమై అసెంబ్లీ సమావేశాల కొనసాగింపుపై నిర్ణయం తీసుకోవాలని సభ్యులు నిర్ణయించారు. కాగా, శుక్రవారం గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత జరిగిన ≫2

## పార్లమెంటులో

# అదానీ తుఫాన్



- హిండెన్‌బర్గ్ కుంభకోణంపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు
- జెపిసి వేయాలంటూ నినాదాలు
- స్తంభించిన కార్యకలాపాలు
- నిరసనల మధ్య సోమవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల్లో రెండోరోజు కూడా సభా కార్యక్రమాలకు విపక్షాలు ఆటంకం కలిగించాయి. అదాని హిండెన్‌బర్గ్ నివేదికలపై చర్చలుజరపాల్సిందేనని పట్టుబట్టాయి. ప్రస్తుతం స్టాక్‌మార్కెట్‌లో అదాని‌గ్రూప్ కంపెనీలపైనా దర్యాప్తులుజరపాలని పట్టుబట్టారు. ఉభయ సభలను వాయిదా అనంతరం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. ప్రతిపక్ష సభ్యులు ఉభయసభల్లో వెల్‌లోనికి దూసుకువచ్చి మాకు జెపిసి కావాలి అంటూ నినాదాలుచేసారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సభ్యులు వెల్‌లోనికి దూసుకుని రావడం నిబంధనలకు వ్యతిరేకమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతకుముందు ప్రీలంచ్ సమావేశంలోకూడా ఉభయసభలు మొదటి అర్ధభాగం వాయిదాపడ్డాయి. తర్వాత ప్రారంభించినప్పటికీ రాజ్యసభలో విపక్షాలు 15 నోటీసులు ఇచ్చాయి. 267 నిబంధన కింద అదాని గ్రూప్ హిండెన్‌బర్గ్ అంశాలపై సమగ్ర విచారణ జరపించాలని పట్టుబట్టాయి. ఈ ఆరునోటీసులు కాంగ్రెస్‌ఎంపిలు ఇచ్చారు. లోక్‌సభలో సభా కార్యకలాపాలుకూడామధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదాపడ్డాయి. కాంగ్రెస్ సభాపక్షనేత మల్లికార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలోని మొత్తం విపక్షాల కూటమి అదాని‌గ్రూప్‌పై విచారణ జరిపించాలని, జెపిసి లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని పట్టుబట్టాయి. శుక్రవారం కూడా విపక్షనేతలు మల్లికార్జున్‌ఖర్గే ఛాంబర్‌లో సమావేశం అయి సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అదాని గ్రూప్ స్టాక్ కుంభకోణంపై మరింతగా నిలదీయాలని కోరారు. గతనెల 31వ తేదీ ప్రారంభించిన బడ్జెట్‌సమావేశాలు ఏప్రిల్ ఆరవ తేదీవరకూ జరుగుతాయి. మొత్తం 66 రోజుల్లో 27 సార్లు సమావేశాలుంటాయి. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోనికి దూసుకువచ్చి మరీ నినాదాలుచేయడంతో పదేపదే సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తుండటంతో ఉభయసభలను సోమవారానికి వాయిదావేసారు.



**సుప్రీంకోర్టుకు అదాని వ్యవహారం**

దేశంలో ఇపుడు రెండేరెండు ప్రధాన సంఘటనలు కుదిపేస్తున్నాయి. ఒకటి ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ముడిపడి ఉన్న న్యూఢిల్లీ లిక్కర్‌స్కామ్‌కాగా ఇపుడు తాజాగా వెలుగులోకి వచ్చిన అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారం రెండోదిగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదాని‌గ్రూప్ సంస్థలు గడచిన పదిరోజుల్లోనే 108 బిలియన్ డాలర్లు నష్టపోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండోస్థానంనుంచి అదాని 21వ స్థానానికి పడిపోయారు. కేవలం పదిరోజుల్లోనే అంతా తారుమారై పోయింది. నివేదికను ఖండించిన అదాని తమ సంస్థపై చేసిన దాడి కాదని దేశంపై జరిగిన ≫2

## రాష్ట్రంలో రైల్వేకు

# రూ. 4418 కోట్లు

### దక్షిణ మధ్య రైల్వేకు గతేడాదికంటే 65% అధిక కేటాయింపులు: ద.మ. రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్



ద.మ జిఎం అరుణ్ కుమార్ జైన్

**హైదరాబాద్ (మెట్టుగూడ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** బడ్జెట్‌లో రైల్వే విభాగంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు కలిపి రూ. 12,800 కోట్లు కెటాయించినట్లు దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. రాష్ట్రాలకు రైల్వే జోన్ల వారీగా నిధులు కేటాయింపులకు సంబంధించిన పింక్‌బుక్‌ను వివరాలను సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. బడ్జెల్ రూ.4,418 కోట్లు తెలంగాణలోని ప్రాజెక్టులకు, రూ.8,406 కోట్లు ఏపీలోని రైల్వే ప్రాజెక్టుల కోసం కేటాయించినట్లు వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు భారీగా కేటాయింపులు జరిగాయని వెల్లడించారు. అండర్‌పాస్‌లు,రైల్వే బ్రిడ్జిల నిర్మాణం పనులకోసం కేటాయించారారు. డబ్లింగ్, ట్రిపులింగ్ చేసే ప్రాజెక్టులు ఉన్నాయని చెప్పారు. దక్షిణ మధ్యరైల్వేకు అధిక మొత్తంలో 2023..24 సంవత్సరానికి రూ. 13,786.19 కోట్లు, 2022..23కి రూ.8,349.75 కోట్లు ఇది గతేడాది కంటే 65శాతం అధికంగా ఉంది.డబ్లింగ్, మూడవ లైన్, బైపాస్ లైన్ పనుల కోసం మూలధనం కేటాయింపులు మొత్తం రూ.3,374.44 కోట్లు గత సంవత్సరం కేటాయింపులు రూ. 1,531 కోట్లు, కొత్తలైన్లకోసం రూ. రూ.819 కోట్లు, విద్యు దీకరణ పనులకోసం రూ.588కోట్లు, రోడ్డు బద్రత పనులకు రూ. 768 కోట్లు, ట్రాక్ పునరుద్ధరణ పనుల కోసం రూ.1,360కోట్లు కేటాయించారు. మునిరాబాద్....మహబూబన్‌నగర్ ప్రాజెక్టుకు రూ. 345కోట్లు, అదేవిధంగా నడికుడి.. ≫2

## గ్రూప్-4కు 9,51,321 మంది దరఖాస్తు

### జులై 1న పరీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసిన గ్రూప్-4 పరీక్షకు 9,51,321 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షను జులై 1న రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరీల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ డిసెంబర్ 1, 2022న గ్రూప్-4 నోటిఫికేషన్‌ను .. నోటిఫికేషన్ నంబర్ 19/2022ను జారీ చేసింది. గ్రూప్-4 నోటిఫికేషన్‌ను జారీ చేసిన సమయంలో 9163 పోస్టులను భర్తీచేయనున్నట్టు ప్రకటించినప్పటికీ..ఆతరువాత వాటిలో పోస్టులను తగ్గించారు. అనంతరం బీసీ గురుకులాల్లోని 141 పోస్టులను కలిపి ప్రస్తుతం 8180 పోస్టులకు గ్రూప్-4 పరీక్షను నిర్వహించనున్నారు. గ్రూప్-4 పరీక్షను జులై1న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్ లలో నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు జనరల్ స్టడీస్‌లో పేపర్-1ను నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెక్రటేరియల్ ఎబిలిటీస్‌పై పేపర్-2నునిర్వహిస్తారు. పేపర్-1ను 150 మార్కులకు.. పేపర్-2ను కూడా 150మార్కులకు పరీక్షను నిర్వహించనున్నట్టు కమిషన్ ఇప్పటికే ప్రకటించింది.



శుక్రవారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ అంతిమయాత్ర దృశ్యం

## 'కళా తపస్వి'కి

# కన్నీటి వీడ్కోలు

### అభిమాన జనసందోహంమధ్య విశ్వనాథ్ అంత్యక్రియలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** తెలుగు చిత్ర పరిశ్రమకు అద్భుతమైన చిత్రాలను అందించిన దిగ్గజ దర్శకుడు కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ (93) ప్రస్తానం ముగిసింది.ఆయన భౌతికకాయానికి శుక్రవారం మధ్యాహ్నం పంజాగుట్ట శ్మశానవాటికలో బ్రాహ్మణ సాంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి.కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. విశ్వనాథ్ పార్థివదేహానికి ఆయన కుమారులిద్దరు నాగేంద్రనాథ్, రవీంద్రనాథ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన కడసారి చూపు కోసం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సినీ ప్రముఖులు తరలివచ్చారు.

అంతకు ముందు ఫిలింనగర్‌లోని ఆయన నివాసం నుంచి పంజాగుట్ట శ్మశానవాటిక వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. తెలుగు జాతి గర్వించదగ్గ దిగ్గజ దర్శకుడు కె.విశ్వనాథ్‌కు కడసారి వీడ్కోలు పలికేందుకు అభిమానులు భారీ సంఖ్యలో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కాగా, తెలుగు సినిమాకు ఒక స్థాయిలో నిలిపారు కళాతపస్వి ప్రముఖ దర్శకుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్. ఆయన మరణంతో ≫2

# 'కృష్ణా'పై మరో న్యాయపోరాటం!

### నదీ జలాల్లో న్యాయమైన వాటా తేల్చాలని తెలంగాణ డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** కృష్ణా నదీ జలాల వివాదాన్ని పరిష్కరించాల్సిన కేంద్రం మరో కొత్త వివాదానికి తెరతీసింది. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి కృష్ణా నదీ వాటా తేల్చాలని తెలంగాణ ప్రభుత్వం 2014 నంచి ఆందోళన చేస్తున్నా స్పందించని కేంద్రం కొత్త కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటుపై కీలక పరిణామాన్ని తెరపైకి తెచ్చింది. ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలా? వద్దా? అనే దానిపై అభిప్రాయం తెలిపేందుకు అటార్నీ జనరల్ వెంకటరమణి నిరాకరించారు. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై గతంలోనే ఏజీ అభిప్రాయాన్ని కేంద్రం కోరింది. అయితే, ఏజీగా ఆయన బాధ్యతలు చేపట్టక ముందు.... సీనియన్ న్యాయవాదిగా ఏపీ ప్రభుత్వం తరఫున కొన్ని కేసుల్లో హాజరైనందున తన అభిప్రాయాన్ని చెప్పలేనని స్పష్టం చేశారు.

దీంతో ఆ ఫైల్‌ను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపింది. రాష్ట్ర విభజన తర్వాత... తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆ తర్వాతే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేయాలంటూ సుప్రీంకోర్టులో తెలంగాణ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణ పిటీషన్‌ను ఉపసంహరించుకుంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రం పలుమార్లు పేర్కొంది. కేంద్రం హామీ మేరకు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌ను తెలంగాణ ఉపసంహరించుకుంది. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని తొలుత కేంద్ర న్యాయశాఖ



తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉన్న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌తోనే విచారిస్తే సరిపోతుందని అభిప్రాయపడింది. దీనిపై అటార్నీ జనరల్ అభిప్రాయం ప్రకారం ముందుకెళ్లాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఏజీ అభిప్రాయాన్ని కోరింది. ఇందుకు ఏజీ విముఖత చూపడంతో ఆ ఫైల్‌ను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపింది. తుషార్ మెహతా అభిప్రాయం తర్వాత కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తుషార్ మెహతా నిర్ణయం కీలకంగా మారనుంది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతం అధికంగా ఉన్న తెలంగాణ నదీ జలాల్లో న్యాయమైన వాటా కావాలని ఇప్పటికే ≫2

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై 6న హైకోర్టు తీర్పు

7లో



శుక్రవారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి తలసాని,చిరంజీవి తదితరులు

# 'కళా తపస్వి'కి కన్నీటి వీడ్కోలు

>> సినీ పరిశ్రమ ఒక్కసారిగా మూగబోయింది.ఆయన ఎన్నో అద్భుత చిత్రాలను తెరకెక్కించి సినీ ప్రియుల మదిలో చెరగని ముద్రను వేశారు. లోతైన మాటలు, వీనుల విందైన సంగీతంతో ఆయన తెరచెక్కించే చిత్రాలు ప్రతి సినీ ప్రియుల మదిలో చెరగని ముద్రను వేశారు. కళలకు జీవం పోస్తూ ఆయన తీసిన చిత్రాలు అజరామరం. అందులోనూ ఆయన రచించి, తెరకెక్కించిన 'శంకరాభరణం, సప్తపది, స్వాతిముత్యం, సూత్రధారులు, స్వరాభిషేకం' ఈ ఐదు చిత్రాలు అంతటా ప్రాచుర్యం సొంతం చేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ ఐదు చిత్రాలకు జాతీయ అవార్డులను అందించింది. ఆయన ప్రతి సినిమాలో సంస్కృతి, సంప్రదాయాలకు, కళలకు పెద్దపీట వేశారు. ఎన్నో చిత్రాల్లో నటించారు.

**పార్థివదేహానికి ప్రముఖుల నివాళులు..**

కళాతపస్వి విశ్వనాథ్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. మెగస్టార్ చిరంజీవి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబులు విశ్వనాథ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సినీ నటులు రాజశేఖర్ కోటా శ్రీనివాసరావు, చంద్రమోహన్, మురళీమోహన్, ఆర్.నారాయణమూర్తి, దర్శకుడు బోయపాటి, శేఖర్ కమ్ముల తదితరులు నివాళులర్పించారు.

**అపురూప కళాఖండాలు సృష్టించి,ఇంటిల్లిపాది చూసే సినిమాలను తీశారు: వెంకయ్యనాయుడు**

'విశ్వనాథ్ పరమదించడం చాలా విచారకరం. ఆయనకు నేను అభిమానిని. ఎన్నో అపురూప కళాఖండాలు సృష్టించి ప్రజలకు అందించారు. సమాజంలో మార్పును సృష్టిస్తూ ఎన్నో అధ్భుతమైన సినిమాలు ఆయన తీశారు. అశ్లీలత, అసభ్యతకు తావు లేకుండా ఇంటిల్లిపాది చూసే సినిమాలను తీశారు విశ్వనాథ్' అన్నారు.

**సమాజానికి చక్కని సందేశం అందించారు: మంత్రి తలసాని**

"విశ్వనాథ్‌గారు తీసిన చిత్రాల ద్వారా సమాజానికి చక్కని సందేశం అందించారు. ఆయన సినిమాలు చాలా మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి. ఇండస్ట్రీలో ఎన్నో జానర్ల సినిమాలొచ్చాయి కానీ..విశ్వనాథ్ గారు తీసిన సినిమాలు ప్రత్యేకం. ఆయన సంస్కృతి, సంప్రదాయాలపై ఆయనకు మంచి పట్టుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయనది ప్రత్యేక స్థానం. ఆయన లేని లోటు తీరనిది" అన్నారు.

**ఆయన సినిమాలు యువదర్శకులకు గ్రంథాలయాలు: చిరంజీవి**

'విశ్వనాథ్ దర్శకత్వంలో నేను ఎంతో నేర్చుకున్నా. ఆయన సినిమాలు యువదర్శకునికి గ్రంథాలయాలు. ఆయన నాకు పితృసమానం. ఆయనతో నాకు పరిచయం ఏర్పడటం దేవుడు ఇచ్చిన వరం. ఇంద్ర సినిమా వారణాసిలో షూటింగ్ అయ్యే టైంలో నా పక్కనే ఉన్నాడు. ఈరోజు శంకరాభరణం సినిమా రిలీజ్ అయింది. అదే రోజు ఆయన మనకి దూరం అయ్యాడు".

# ఐఏఎస్ అధికారులపై ఏపి హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి హామీ పథకం బిల్లుల చెల్లింపులో ఐఏఎస్ అధికారులపై ఏపీ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారులు గోపాలకృష్ణ ద్వివేది.ఎస్‌ఎస్‌రావత్, దినేష్‌కుమార్ హైకోర్టుకు హాజరయ్యారు.ఇందులో ద్వివేది, రావత్ 70 కోర్టు దిక్కరణ కేసుల్లో న్యాయస్థానానికి రావడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇన్ని కేసులు నమోదవవుతుంటే, కోర్టు ఉత్తర్వులంటే అంత లెక్కలేని తనం ఎందుకని న్యాయస్థానం ప్రశ్నించింది. ఏమవుతుందిలే అనే బరితెగింపు వైఖరి ప్రదర్శిస్తే, ఊరుకుంటామనే భ్రమల్లో అధికారులు ఉండొద్దని కోర్టు హెచ్చరించింది.తరచు మిమ్మల్ని చూడటానికి న్యాయస్థానానికే చికాకు వేస్తోంది.దేశంలో కల్లా ఏపీలోనే కోర్టు దిక్కారణ కేసులు ఏపీలోనే ఎక్కువగా ఉన్నాయని హైకోర్టు కామెంట్ చేసింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:03/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 923856
2nd Prize Rs.7000/- 79614
3rd Prize Rs.3500/-
11613 11866 33624 43732 47511
51110 70069 80245 94565 95749
4th Prize Rs.200/-
1783 1970 2181 2499 3306 3955 4572
5051 6737 9198
5th Prize Rs.100/-
2212 4881 6231 6867 7623 7643 8423
8812 9482 9953
6th Prize Rs.50/-
0027 1431 3432 4529 5657 6904 8421
0047 1476 3461 4622 5667 6996 9102
0072 1718 3613 4627 5740 7056 9164
0146 1743 3708 5033 5911 7075 9266
0202 1967 3787 5095 6224 7248 9351
0209 2026 3949 5119 6305 7737 9520
0246 2214 3950 5137 6316 7752 9592
0390 2413 3984 5159 6536 7852 9616
0544 2678 4162 5166 6592 7908 9637
0565 2805 4163 5338 6640 8040 9660
0786 2865 4187 5360 6674 8159
0957 3160 4301 5399 6676 8220
1069 3170 4340 5429 6732 8239
1133 3309 4341 5496 6759 8324
1265 3418 4369 5539 6826 8419

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 796845
2nd Prize Rs.7000/- 96359
3rd Prize Rs.3500/-
01760 23954 27491 29573 60636
68285 71075 77567 83980 86691
4th Prize Rs.200/-
1132 2327 3391 3756 4148 4495 5968
9272 9839 9869
5th Prize Rs.100/-
0100 1026 1315 3187 4815 5414 8175
8248 8604 9807
6th Prize Rs.50/-
0000 1736 2881 4398 5846 7659 9186
0003 1874 2913 4454 5875 7680 9247
0250 1984 2927 4461 6233 7692 9254
0267 2121 2967 4692 6363 7781 9294
0289 2168 2983 4803 6776 7971 9383
0383 2235 3030 5078 6824 7977 9491
0437 2395 3764 5158 6958 8030 9603
0958 2410 3862 5198 7141 8050 9826
1062 2425 4106 5225 7316 8061 9910
1081 2558 4113 5250 7324 8103 9927
1115 2564 4209 5292 7329 8315
1133 2624 4256 5561 7330 8348
1242 2641 4295 5583 7416 8363
1601 2688 4303 5639 7583 8391
1624 2771 4341 5762 7637 9110

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:03/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 329974
2nd Prize Rs.7000/- 83531
3rd Prize Rs.3500/-
00243 14803 27651 46388 55439
61404 63358 77007 77722 92887
4th Prize Rs.200/-
0615 1300 1934 2150 4129 4310 4504
4540 4751 9952
5th Prize Rs.100/-
0710 1601 2718 3149 3599 4130 4471
7731 7895 8267
6th Prize Rs.50/-
0100 1399 2921 4639 5910 7041 9061
0138 1469 2953 4687 6011 7066 9160
0148 1520 2958 4722 6130 7124 9366
0287 1525 2967 4808 6190 7128 9376
0302 1566 2986 4859 6325 7180 9468
0328 1637 3007 5044 6351 7277 9508
0447 1646 3656 5055 6446 7348 9555
0554 1753 3729 5378 6477 7363 9676
0557 1760 3758 5404 6486 7424 9715
0720 1883 3926 5507 6491 7541 9936
0800 1899 4037 5521 6559 8061
1140 2236 4340 5728 6652 8166
1264 2476 4377 5729 6938 8232
1285 2564 4524 5745 6953 8444
1341 2692 4591 5792 7012 8477

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 843237
2nd Prize Rs.7000/- 91770
3rd Prize Rs.3500/-
04009 16264 17685 32690 42540
60973 67607 79391 92692 98916
4th Prize Rs.200/-
0233 0284 0789 0917 1561 3820 7882
8395 9607 9958
5th Prize Rs.100/-
1193 2122 2820 4096 5577 5881 6390
7898 8079 9106
6th Prize Rs.50/-
0119 1376 3322 4780 6387 7714 9011
0146 1389 3428 4852 6397 7796 9240
0241 1418 3475 4944 6488 8014 9320
0352 1661 3510 5202 6527 8083 9452
0487 1727 3641 5217 6595 8116 9461
0494 1762 3744 5227 6599 8118 9470
0558 1802 3796 5501 6666 8137 9538
0586 1893 3984 5672 6939 8192 9609
0660 2341 4092 5722 6967 8351 9832
0812 2466 4135 5733 7054 8435 9949
0987 2589 4265 5832 7061 8801
1104 2774 4362 5906 7170 8821
1141 2842 4581 6043 7269 8842
1216 3203 4595 6103 7491 8873
1257 3294 4735 6175 7624 8895

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:03/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 518389
2nd Prize Rs.7000/- 14295
3rd Prize Rs.3500/-
15016 17065 20446 36996 57349
63873 71583 79943 86715 87827
4th Prize Rs.200/-
0192 0275 3052 4648 4992 6138 6846
8582 9285 9332
5th Prize Rs.100/-
0055 2537 3230 4508 4805 5731 6117
7661 8449 8540
6th Prize Rs.50/-
0205 2175 3645 5030 6169 7452 9146
0282 2242 3680 5040 6180 7834 9227
0402 2382 3885 5064 6330 7878 9273
0451 2433 3894 5121 6370 7916 9425
0853 2504 3952 5185 6417 7965 9514
0868 2727 4019 5240 6472 8029 9549
1101 2769 4071 5269 6768 8238 9651
1251 2848 4084 5307 6865 8404 9670
1507 2934 4147 5421 7027 8486 9901
1728 2936 4211 5666 7159 8569 9907
1812 3239 4372 5714 7184 8630
1847 3303 4457 5733 7197 8751
1856 3401 4660 5782 7362 8912
1969 3562 4856 5813 7365 8940
2128 3569 4859 5860 7420 9104

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 173218
2nd Prize Rs.7000/- 90495
3rd Prize Rs.3500/-
16951 28523 30822 36178 39921
39960 40557 63732 65823 84396
4th Prize Rs.200/-
0858 2233 2529 3705 4071 4879 5728
7824 8586 9706
5th Prize Rs.100/-
0274 1948 3261 3680 4632 7356 7927
8016 8225 9973
6th Prize Rs.50/-
0277 1793 2993 4304 5658 8009 8975
0316 1810 2998 4327 5698 8014 9139
0636 1841 3090 4343 5852 8141 9233
0705 2075 3195 4436 5868 8177 9276
0819 2110 3228 4452 5954 8386 9552
1031 2154 3481 4456 6019 8468 9580
1324 2155 3530 4698 6409 8495 9717
1483 2173 3547 4734 6454 8587 9718
1504 2230 3603 4765 6466 8644 9771
1583 2549 3694 4881 6862 8659 9919
1613 2685 4038 4903 6968 8670
1671 2690 4042 5297 7101 8787
1694 2909 4087 5327 7481 8813
1727 2923 4152 5452 7516 8845
1779 2943 4302 5649 7860 8885

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:03/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 968520
2nd Prize Rs.7000/- 39017
3rd Prize Rs.3500/-
09698 14492 31649 37763 41651
47663 48990 57356 66970 83834
4th Prize Rs.200/-
0308 0380 1485 2379 3148 3707 7038
8845 9446 9892
5th Prize Rs.100/-
0125 1147 1636 1830 2386 2648 3668
4715 7125 7336
6th Prize Rs.50/-
0047 2118 3919 5499 6717 8264 9087
0145 2220 3999 5510 6847 8290 9107
0164 2299 4115 5607 7101 8296 9159
0487 2462 4247 5616 7206 8342 9201
0524 2473 4355 5628 7335 8396 9319
0547 2707 4491 5656 7389 8412 9395
0777 2881 4696 5930 7417 8502 9463
0996 2910 4714 5962 7462 8566 9761
0999 3094 4861 5985 7569 8613 9819
1287 3363 5176 6103 7790 8702 9962
1580 3414 5316 6345 7935 8714
1664 3586 5397 6378 7939 8794
1776 3627 5454 6443 7961 8855
1991 3748 5467 6447 7971 8870
2081 3852 5493 6686 8002 8898

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 489341
2nd Prize Rs.7000/- 13881
3rd Prize Rs.3500/-
07522 13201 23564 35835 44794
58449 64103 70270 83010 99038
4th Prize Rs.200/-
0352 1355 3090 3119 5027 6326 8897
9537 9556 9935
5th Prize Rs.100/-
2819 5463 5485 6524 6839 7980 8680
8695 8919 9235
6th Prize Rs.50/-
0456 1338 2836 4562 5977 7486 9141
0491 1358 2946 4660 6037 7667 9423
0511 1403 3002 4816 6059 7708 9447
0539 1507 3215 5199 6102 7820 9540
0599 1544 3304 5282 6140 7876 9581
0738 1548 3719 5318 6207 7962 9766
0739 1585 3799 5319 6287 8562 9770
0816 2180 3816 5353 6342 8599 9787
0897 2183 3896 5486 6389 8703 9958
0992 2297 4210 5532 6508 8772 9977
1119 2402 4241 5556 6659 8774
1196 2499 4386 5667 6701 8807
1198 2702 4492 5672 7274 8862
1219 2736 4529 5684 7394 8956
1313 2789 4530 5688 7455 9105

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:03/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 629947
2nd Prize Rs.7000/- 38737
3rd Prize Rs.3500/-
00386 37572 44492 49377 61031
67929 94285 97140 97413 98014
4th Prize Rs.200/-
0189 2584 4180 4286 6660 7220 7760
8375 8399 9880
5th Prize Rs.100/-
1274 1657 1863 4172 4593 5114 7486
9311 9457 9876
6th Prize Rs.50/-
0056 1429 2978 4107 6091 7451 9504
0261 1615 3170 4139 6454 7772 9512
0285 1686 3229 4435 6487 7780 9545
0370 1710 3245 4538 6519 8144 9617
0407 2097 3423 4796 6553 8387 9646
0639 2228 3536 4854 6609 8890 9686
0730 2261 3759 5017 6661 8961 9755
0816 2268 3802 5442 6792 8974 9861
0898 2372 3911 5449 6818 9016 9927
0952 2381 3927 5451 6821 9140 9996
0969 2651 3937 5700 7167 9167
1156 2706 3956 5823 7183 9246
1191 2785 4021 5838 7214 9345
1380 2796 4065 5961 7248 9452
1385 2848 4099 6078 7259 9475

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 432189
2nd Prize Rs.7000/- 76419
3rd Prize Rs.3500/-
00272 04953 19310 19644 20147
22257 73928 86482 90815 90982
4th Prize Rs.200/-
0003 1306 3289 3898 4664 7229 7492
8803 9509 9563
5th Prize Rs.100/-
0579 0604 1359 1381 4008 4051 4151
5032 7135 7683
6th Prize Rs.50/-
0091 1616 2853 4935 6370 7628 8869
0107 1686 3010 5080 6384 7836 9037
0233 1699 3053 5330 6391 7993 9049
0320 1756 3122 5356 6407 8021 9237
0410 1852 3192 5422 6490 8035 9255
0518 1891 3241 5497 6510 8037 9274
0731 1938 3347 5501 6721 8074 9397
0767 2054 3360 5514 6838 8172 9564
0871 2090 3591 5858 6867 8199 9743
0923 2318 3606 5889 6893 8274 9841
0961 2462 3802 5965 7223 8302
1024 2557 3945 6060 7417 8345
1046 2615 4086 6109 7465 8474
1392 2818 4580 6195 7474 8772
1601 2850 4616 6316 7584 8831

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:03/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 351652
2nd Prize Rs.7000/- 73845
3rd Prize Rs.3500/-
16611 27118 38235 38747 49442
51141 62519 73714 84976 95592
4th Prize Rs.200/-
0600 0737 1832 2026 4282 6076 7237
8852 9411 9670
5th Prize Rs.100/-
0523 2722 2935 4491 6403 6556 6573
7050 8609 9414
6th Prize Rs.50/-
0095 1925 3293 5033 6499 7655 9227
0201 1926 3427 5307 6557 7746 9432
0337 1955 3449 5385 6643 7829 9470
0713 2149 3588 5666 6665 7894 9506
0748 2355 3784 5694 6776 7895 9556
0765 2356 3873 5881 7147 7968 9641
0837 2371 3965 5905 7177 8262 9676
1021 2467 4130 5962 7246 8293 9718
1143 2567 4155 6089 7282 8336 9851
1201 2615 4324 6201 7487 8507 9922
1383 2823 4469 6233 7506 8586
1436 2837 4688 6328 7509 8611
1577 2878 4846 6401 7559 8832
1681 2880 4852 6411 7570 9053
1762 3103 4956 6467 7624 9168

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 315940
2nd Prize Rs.7000/- 48973
3rd Prize Rs.3500/-
15147 26728 37768 48184 59303
59956 61862 72980 83832 94623
4th Prize Rs.200/-
2233 2369 4491 4638 5194 5942 6920
8406 8798 9431
5th Prize Rs.100/-
2070 3049 3627 4399 5791 6020 6435
6680 9455 9467
6th Prize Rs.50/-
0020 1597 2900 4287 5722 7144 9092
0031 1627 2902 4324 5754 7225 9233
0195 1806 2912 4340 6138 7279 9256
0224 2179 2968 4366 6203 7781 9331
0250 2202 3028 4397 6213 7787 9475
0258 2305 3179 4486 6335 8031 9619
0327 2354 3184 4541 6485 8068 9716
0354 2489 3266 4655 6505 8095 9748
0502 2550 3320 4688 6747 8313 9786
0719 2605 3424 4948 6864 8438 9950
0738 2701 3565 5029 6902 8788
0819 2744 3783 5056 6990 8856
0899 2798 3894 5121 7015 8971
1094 2853 3952 5145 7082 9015
1472 2881 4202 5376 7126 9089

# అదానీ తుఫాన్

>> దాడి అన్నారు. అయితే అదానిగ్రూప్ 413 పేజీల స్పందనను హిండెన్‌బర్గ్ తిప్పికొట్టింది. జాతీయ వాదంపేరుతోచేసిన మోసాన్ని దాచలేరని వెల్లడించింది. ఈ క్రమంలో హిండెన్‌బర్గ్‌పై న్యాయ పరంగా చర్యలు తీసుకుంటామని అదానిగ్రూప్ ప్రకటించింది. ఇపుడు అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అమెరికాకు చెందిన నాథన్ ఆండర్సన్ నేతృత్వంలోని హిండెన్‌బర్గ్‌కు వ్యతిరేకంగా న్యాయవాది ఎంఎల్‌శర్మ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. భారత్‌లోని సంస్థల పైనా దర్యాప్తుచేయించాలనికోరారు. హిండెన్‌బర్గ్ సంస్థ అధికారులు కలిసి అమాయకులైన ఇన్వెస్టర్లను దోపిడీచేస్తున్నారని, కల్పిత కథలతో అదానిగ్రూప్‌స్టాక్స్ కుప్పకూలేలా చేస్తున్నారని ఆరోపించారు.

హిండెన్‌బర్గ్ అధినేత నాథన్ అండర్సన్ భారత్ లోని ఆయన సంస్థలపైనా దర్యాప్తు జరిపించాలని కోరారు. లక్షలాదిమంది అమాయక ఇన్వెస్టర్లను మోసంచేస్తున్నందున ఆండర్సన్‌తో పాటు ఆతని భాగస్వాములపై కేసునమోదు చేయాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు. హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదాని గ్రూప్ షేర్లు భారీగా పడిపోయి ఇన్వెస్టర్లు కోట్లాదిరూపాయలు నష్టపోయారు. స్టాక్‌ప్రైస్‌లో భారీగా నష్టపోయిన ఇన్వెస్టర్లకు పరిహారం ఇప్పించాలని కోర్టును కోరారు.

# న్యాయపోరాటం

>> కృష్ణా నదీ జలాల యాజమాన్య బోర్డు ముందు తెలంగాణ ప్రభుత్వం సమర్థవంతమైన వాదనలు వినిపించింది. బోర్డుజాప్యం చేస్తే న్యాయ పోరాటం తప్పదని హెచ్చరించింది. తెలంగాణకు 299 టిఎంసీలు,ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసీల నీటి వాటాను అంగీకార యోగ్యం కాదని కనీసం 50శాతం వాటాను తెలంగాణకు కేటాయించాలని నీటిపారుదల శాఖ డిమాండ్ చేసింది. కృష్ణా నదీ జలాల్లో న్యాయమైన వాటాకోసం న్యాయ పోరాటానికి మరోసారి సిద్ధం అవుతున్నట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ కేంద్రాన్ని హెచ్చరించింది. ఇప్పటికైనా కేంద్రం స్పందించి కృష్ణా నదీ జలాల వాటా తేల్చాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి రజత్‌కుమార్ కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నీటిపారుదల శాఖ అధికారులు ప్రశ్నిస్తున్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో ఐఆర్ఎస్, ఐసిఎస్, తపాలాశాఖలకు చెందిన ప్రొబెషనరీ అధికారులతో రాష్ట్రపతి ముర్ము

# అగ్నిప్రమాదం!

>> చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాదం తెల్లవారుజామున సంభవించడం, ఆ సమయంలో అక్కడ తక్కువ సంఖ్యలో వున్న సెక్యూ రిటీ సిబ్బంది మినహా ఇతరులు లేకపోవడంతో మంటలు నిమిషాల వ్యవధిలోనే చెలరేగి గుమ్మటం వరకు వ్యాపించింది. దీంతో నూతన సచివాలయంలో ఏం జరిగిందనే విషయం ఎవరికీ తెలియకుండా పోయింది. కాగా దీనిపై వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక విభాగం అధికారులు 11 ఫైర్ ఇంజన్లను రంగంలోదించి స్వల్ప వ్యవధిలోనే మంటలను ఆర్పివేయడంతో పెద్ద ముప్పు తప్పింది. ఈ ప్రమాదం ఏ ఫ్లోర్‌లో సంభవించాయనే దానిపై అగ్నిమాపక విభాగం అధికారులు సమాచారం వెల్లడించలేదు. దీనిపై సమాచారం సేకరించేందుకు మీడియా సిబ్బంది శుక్రవారం ఉదయం నుంచి సచివాలయం వద్దకు వెళ్లినా పోలీసులు అనుమతి నిరాకరించారు. మొదట ఈ ప్రమాదాన్ని మాక్ డ్రిల్‌గా అధికారులు చెప్పడంతో పాటు ఎలాంటి ప్రమాదమే జరగలేదని బుకాయించడం గమనార్హం. అయితే దీనిపై ఆర్ అండ్ బి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమాచారం ఇస్తూ నూతన సచివాయంలో చిన్నపాటి అగ్ని ప్రమాదం జరిగిన మాట వాస్తవమేనని తెలిపారు. దీంతో మాక్ డ్రిల్‌గా అధికారులు చెప్పడం అబద్ధమని తేలిపోయింది. కాగా సచివాలయంలో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా కొంతసేపు ఎన్టీఆర్ మార్గ్‌ను మూసివేయడంతో ఆ మార్గంలో ప్రయాణించే వారు ఇబ్బందులకు గురయ్యారు. కాగా అగ్ని ప్రమాదం కారణంగా సచివాలయంలో ఏ మేరకు నష్టం వాటిల్లిందనే విషయం కూడా తెలియరావడం లేదు. మరోవైపు అగ్ని ప్రమాదం జరిగిన సచివాలయంలో పరిస్థితిని తెలుసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ, అంజన్ కుమార్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు శుక్రవారం ఉదయం వేళ తర లిరాగా వారిని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. కొందరు కాంగ్రెస్ నేతలు పోలీసుల వలయాన్ని చేధించుకుని సచివాలయం లోపలికి వెళ్లేందుకు విఫలయత్నం చేశారు. దీంతో సచివాలయం వద్ద గంటకు పైగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ నాయకుల రాకను పురస్కరించుకుని సచివాలయం వద్ద భారీగా పోలీసులను మొహరించారు.

# అనిల్‌పై కోటంరెడ్డి ఆగ్రహం

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** నన్ను అనుమానించకుంటే, నేను తప్పుచేసి ఉంటే, నేనే జగన్మోహన్‌రెడ్డికి దూరమై ఉంటే ఆ దేవుడిని అడుగుతా నన్నే శిక్షించమని అని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం రూరల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనిల్‌కుమార్ యాదవ్ మీద నేను ఏనాడు విమర్శలు చేసే పరిస్థితి లేదని, కానీ నాపై అనిల్ విమర్శలు చేసిన నేపథ్యంలో వాటికి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందని, అంతేకాక నేను అడిగే ప్రశ్నలకు అనిల్‌కుమార్ యాదవ్ సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. మా ఇద్దరి బంధం చాలా గొప్పదని, ప్రాణ స్నేహితుల కన్నా ఎక్కువగా ఉండేవాళ్లం. కానీ కొన్ని పరిస్థితుల వలన దూరంగా ఉంటున్నామనే తప్ప పూర్తిగా దూరం కాలేదని తెలిపారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జగన్మోహన్‌రెడ్డికి ద్రోహం చేశాడని, అది నీ బిడ్డలకు శాపంలా తగులుతుందని అన్నావని చెప్పారు. అనిల్ నీ నోటి నుంచి ఆ మాటలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నువ్వు నన్ను విమర్శించ వచ్చు కానీ నా బిడ్డలను ఎందుకు శపించావని బాధను వ్యక్తపరిచారు. 2009లో 90 ఓట్లతో నువ్వు ఓడిపోతే నా బిడ్డలు భోజనం కూడా చేయ లేదు. ఆ విషయం మరిచిపోయావా నా కుటుంబం నీ కుటుంబం అని నేను అనుకోలేదు.. ఇద్దరి కుటుంబం ఒక్కటేనని నేను అనుకున్నానని తెలియజేశారు.



శుక్రవారం అసెంబ్లీలో మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, హారీష్‌రావు తదితరులు

# అసెంబ్లీలో ఆత్మీయ పలకరింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** రాష్ట్ర శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీ సమావేశ మందిరంలో శుక్రవారం ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. శాసనసభ సంయుక్త సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పరస్పరం పలకరించుకున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఉదయం 11.55 గంటలకు అసెంబ్లీ సమావేశ మందిరంలోకి వచ్చారు. లోపలికి వస్తూనే మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను పేరు పేరునా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ తరుణంలోనే బిజెపి,కాంగ్రెస్ సభ్యుల దగ్గరికీ తనే స్వయంగా వెళ్లారు. తాను వెళ్లగానే మర్యాదపూర్వకంగా లేచినిలబడి సభ్యులు కరచాలనం చేశారు. బిజెపి ఎమ్మెల్యేలు రాజాసింగ్, రఘునందన్‌రావు,ఈటల రాజేందర్‌తో చాలాసేపు ముచ్చటించారు. అలాగే భట్టి విక్రమార్కతో ముచ్చటిస్తూనే ఎమ్మెల్యే జగ్గారెడ్డి వైపు చూసి అభివాదం చేశారు. దీంతో జగ్గారెడ్డి మంత్రి కెటిఆర్ వద్దకు వచ్చి పలకరించారు.తర్వాత ఎంఐఎం సభ్యుల దగ్గరికి వెళ్లి విష్ చేశారు. మొత్తంగా మంత్రి కెటిఆర్ సభలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి,సభలో ఒక ఆహ్లాదకర వాతావరణాన్ని తీసుకొచ్చారు.

# రూ. 4418 కోట్లు

>> శ్రీకాళహస్తీ కొత్త లైన్ల కోసం రూ.202 కోట్లు, మనోహరాబాద్...కొత్తపల్లిలైన్ ప్రాజెక్టులకు రూ.185 కోట్ల కేటాయింపు, కోటిపల్లి...నర్సాపూర్ కొత్తలైన్ ప్రాజెక్టులకు రూ.100 కోట్ల కేటాయింపు,బీదర్...నాందేడ్ కొత్తలైన్ ప్రాజెక్టు కోసం రూ.100 కోట్లు, మణుగూరు... రామగుండం కొత్తలైన్ ప్రాజెక్టులకు రూ.10 కోట్లు కేటాయించారు.

ఎంఎంటీఎస్ రెండవ దశకు రూ...600 కోట్లను కేంద్రం కేటాయించింది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ముందుకు రావాలని కోరారు. విజయవాడ...గూడూరు మధ్య 3వ లైన్ ప్రాజెక్టు కోసం రూ.800 కోట్లు, గుంటూరు....గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టు కోసం రూ.980 కోట్లను కేటాయించింది. అదేవిదంగా కాజీపేట్...బల్హార్షా 3వలైన్ ప్రాజెక్టు( రాఘవాపురం...మందమర్రి మినహా) కోసం..రూ.450 కోట్లు, గుత్తి ...దర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టుల కోసం రూ.90.6 కోట్లు కేటాయింపులు, విజయవాడ... గుడివాడ, మచిలీపట్నం, భీమవరం,నర్సాపూర్ డబ్లింగ్ విద్యుదీకరణకోసం. రూ.100కోట్లు కేటాయింపు, గుంటూరు... బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.60 కోట్ల కేటాయింపు. బైపాస్ లైన్ల కోసం... రూ.383.12 కోట్లు కేటాయింపు. ఏపీ.తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలల్లో బై పాస్ లైన్ల నిర్మాణానికి రూ.383.12 కోట్లను కేటాయించారు.

మన్మాడ్..ముద్ఖేడ్..ధోన్ వి భాగానికి రూ.315.6 కోట్ల కేటాయింపు. ట్రాఫిక్ సౌకర్యాల పనుల కోసం రూ.204 కోట్లు, కాజీపేట్‌లో పీఓహెచ్ వర్క్‌షాప్ కోసం. రూ.160 కోట్లు, స్వర్ణ చతుర్భుజ మార్గాలల్లో ఆర్‌యూబీ నిర్మాణాలకు రూ.200 కోట్లు, చర్లపల్లి స్టేషన్‌లోని శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి రూ.82 కోట్లు మంజురు. కర్నూల్‌ల్లో మిడ్‌లైఫ్ పునరావాస ఫ్యాక్టరీకి రూ.125 కోట్లు, తిరుచారూరు రైల్వే స్టేషన్‌కు రూ.8.5 కోట్ల కేటాయింపులతో పాటు వివిధ స్టేషన్లలో అభివృద్ధి పనులకు నిధులను కేటాలయించినట్లు జీఎం వెల్లడించారు.

# 6వ రాష్ట్ర బడ్జెట్

>>స్పీకర్ అధ్యక్షతన జరిగిన బిఏసీ సమావేశంలో సమస్యలు,చర్చించాల్సిన అంశాలు అధికంగా ఉన్నందున బడ్జెట్ సమావేశాలు ఎక్కువ రోజులు నిర్వహించాలని భట్టి విక్రమార్క కోరారు. కనీసం 25 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని స్పీకర్‌ను కోరారు. అన్ని అంశాలపై చర్చిద్దామన్న మంత్రులు... బడ్జెట్‌పై,పద్దులపై చర్చ,ద్రవ్య వినిమియ బిల్లు అనంతరం అవసరం అనుకుంటే మిగిలిన అంశాలపై చర్చిద్దామని తెలిపారు. కాంగ్రెస్ శాసనసభ్యులకు సరిగా ప్రోటోకాల్ ఇవ్వడం లేదని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నిర్మాణ అంశాన్ని కూడా ఆయన లేవనెత్తారు. బడ్జెట్ సమావేశాలను 20 రోజుల పాటు నిర్వహించాలన్న మజ్లీస్ పార్టీ... సమావేశాల్లో చర్చించేందుకు 25 అంశాలను ప్రతిపాదించింది. ఈనెల 12 వరకు తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగనున్నాయని సమాచారం.

## వారం - వర్జ్యం

**4-2-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం
చతుర్దశి రా.08-50; పునర్వసు ఉ.09-06
వర్జ్యం సా.05-59 ల 07-45
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ప్రముఖులతో పరిచయం. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కన్య:** సాహితీ మిత్రులను కలుసుకుం టారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** శారీరక, మానసిక అలసట ఉంటుంది. విలువైన వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడు తుంది. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**మకరం:** భూ తగాదాలు మరింత తీవ్రం. వాక్చాతుర్యంలో పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** కుటుంబ గౌరవం పెంపొందు తుంది. స్త్రీలకు స్థిరాస్తి యోగం.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. వ్యవసాయ భూమి కొనుగోలు చేసే సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



పూర్ణకుంభంతో గవర్నర్ తమిళిసైకి స్వాగతం పలుకుతున్న అర్చకులు

## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గవర్నర్‌కు యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సాదర స్వాగతం పలికారు. ప్రధాన ఆలయం తూర్పు రాజగోపురం గుండా స్వామివారి ఆల యంలోకి దర్శనానికి వెళ్లిన గవర్నర్‌కి ఆలయ మర్యాదలతో, మంత్రోచ్ఛారణలు చేస్తూ ప్రధాన అర్చకులు నల్లంతీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు, మాధవ చార్యులు ఇతర అర్చక బృందం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో గర్భాలయంలో స్వంభువులను దర్శించుకుని శ్రీ స్వామివారి ముందు అస్టోత్తరం, స్వర్ణపుష్పార్చన ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ముఖమండపంలో వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు. గవర్నర్‌కు తీర్థప్రసాదాలను ఇన్చార్జి ఈవో రామకృష్ణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలు అందజేశారు. గవర్నర్ వెంట ఆలయ డిఈవోలు దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, డిసిపి రాజేష్ చంద్ర, రాజన్‌బాబు, రమ్మోహన్, ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. మొదటగా ఈవో కార్యాలయం ముందు గవర్నర్‌కు పోలీసు గౌరవ వందనం అందించారు. ఉదయం 8:29 గంటలకు యాదగిరిగుట్టకు వచ్చి గవర్నర్ 9:03 గంటలకు తిరిగి హైదరాబాదు వెళ్లిపోయారు. గవర్నర్ రాక సందర్భంగా ఆలయ ఉద్యోగులు, అధికారులు, పోలీసు అధికారులు ప్రత్యేకంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అరగంట పాటు గవర్నర్ పర్యటన యాదగిరిగుట్టలో జరిగింది.

# ఎన్టీఆర్ మార్గ్‌లో ఫార్ములా ఇ-రేస్

● ఐదు, ఆరు తేదీల్లో పాక్షిక, 7 నుంచి 12 వరకు పూర్తిగా ఎన్టీఆర్‌మార్గ్, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ మార్గ్‌లో మూడవ దఫాగా నిర్వహిస్తున్న ఫార్ములా ఈ రేస్ పురస్కరించుకుని ఎన్టీఆర్ మార్గ్‌తో పాటు దాని పరిసర ప్రాంతాలలో ఈ నెల ఐదు, ఆరు తేదీల్లో పాక్షికంగా, ఏడవ తేదీ నుంచి 12వ తేదీల్లో ఉదయం నుంచి రేస్ ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లించడం, లేదా పూర్తిగా మూసి వేయడం, ఆంక్షలను విధించడం చేస్తారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ గొట్టె సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. ఖైరతాబాద్ చౌరస్తా ను ంచి ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా వచ్చే వాహనాలను నేరుగా లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు. బుద్ధభవన్ నుంచి రసూల్‌పురా, మినిస్టర్స్ రోడ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహనాలను రాణీగంజ్, ట్యాంక్‌బండ్, నల్లగుట్ట మీదుగా మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా వెళ్లే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా కట్టమైసమ్మ మార్గంలో మళ్లిస్తారు. ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. బూ ర్గుల కృష్ణారావు భవన్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహనాలను కూడా ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ వైపు నుంచి మింట్ కంపౌండ్ వైపు వచ్చే వాహనాలను కూడా ఇక్బాల్ మినార్ చౌరస్తా నుంచి ర వీంద్ర భారతి లేదా తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు. ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం ప్రాంతం నుంచి ప్రింటింగ్ ప్రెస్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహ నాలను రాజ్‌ధూత్ వైపు మళ్లిస్తారు. కాగా ఇదే సమయంలో ఎన్టీఆర్ గార్డెన్, ఎ న్టీఆర్ ఘాట్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్‌లను రేస్‌లు జరిగే సమయంలో మూసి వుం చుతారు. వాహనదారులతో పాటు ఈ మార్గాలలో ప్రయాణించే వారు ట్రాఫిక్ ఆంక్షలను పాటించి, పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు కోరారు. అ ఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్‌బండ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు లు తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా కట్టమైసమ్మ మార్గంలో మళ్లిస్తారు. ట్రాఫిక్ ఆంక్షలు వున్న సమయంలో ఖైరతాబాద్ చౌరస్తా, పాత సైఫాబాద్ పిఎస్ చౌరస్తా, రవీంద్ర భారతి చౌరస్తా, మింట్ కంపౌండ్ మార్గం, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట జంక్షన్, కట్టమైసమ్మ దేవాలయం, మాసాబ్ ట్యాంక్ చౌరస్తా, ట్యాంక్‌బండ్‌లపై ట్రాఫిక్ జాంలు వుండే అవకాశాలున్నాయి. వీటిని కూడా వాహనదారులు గమనించాలని ఆయన కోరారు.




కార్ రేస్ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షల ప్రాంతాల వివరాలు

## గడ్డికి గడ్డు పరిస్థితులు.. పశువులు కనుమరుగు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గడ్డికి గడ్డు పరిస్థితులు ఏర్పడటంతో కాడెడ్లతో కళకళలాడిన రైతుల వాకిళ్ల ప్రస్తుతం పశువులు లేక బోసిపోతు న్నాయి. ప్రతీ ఊరిలో 90 శాతం మంది రైతు కుటుంబాల్లోకాడెద్దులు ఉండగా, ప్రస్తుతం 10 శాతం కుటుంబాల్లోనైనా పశువులు కనిపించడం లేదు.పశు గ్రాసం దొరక్క పోగా, వాటి ధరలు భారీగా పెరగడంతో నిర్వహణ భారం పెరిగి తెలంగాణలో పలువురు పశువులను సంతల్లో అమ్ముకుం టున్నారు. కొందరు అయితే కబేళాలకు సైతం తరలిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, నల్లగొండ, చేవెళ్ల, కొత్తగూడెం, వరంగల్, భూర్గంపాడు తదితర ప్రాంతాల్లో పశు గ్రాసం దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎద్దుల పోషణ భారంతో రైతులు వాటిని పోషించ లేక సంతలు, కబేళాలకు తరలిస్తున్నారు. దీంతో గ్రామాల్లో పశు సంపద బాగా తగ్గింది. పాడి పశువులు, దున్నుకానికి పనికొచ్చే ఎడ్లు, దున్నల పోషణ పడిపోయింది. సాగు విస్తీర్ణం పెరగడం, బంజరు భూముల్లో మొక్కల పెంపకం, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం, వర్షాలతో వరి పంట దెబ్బతినడం, వరి కోతలో యంత్రాల వినియోగం తదితర కారణాలతో పశు గ్రాసానికి సమస్యలు తలెత్తుతున్నాయి. పశువుల మేత తీవ్ర సమస్యగా మారడంతో పచ్చిక దొరగక, దూర ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలు పెట్టి గ్రాసాన్ని తెచ్చుకునే ఆర్థిక పరిస్థితి లేని పలువురు దిక్కుతోచని స్థితిలో తెగనమ్ముకుంటున్నారు.

గడ్డికి గడ్డు పరిస్థితులు ఏర్పడడంతో, పచ్చి గడ్డి, ఎండు గడ్డిదొరక అష్టకష్టాలు పడుతున్నారు. పశు గ్రాసం లేక పాడిరైతులుసైతం విలవిల్లాడుతున్నారు. ఈ నేపధ్యంలో కొందరు అయినకాడికి పశువులను తెగనమ్ముకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. పెబ్బేరు, నర్సాపూర్, ఎల్లారెడ్డి, బాన్స్‌వాడ తదితర సంతలకు పశువులను అమ్మకానికి తరలిస్తున్నారు. గ్రాసం సమస్య రోజు రోజుకూ పెరగడంతో వాటి యజమానులు కబేళాలకు తరలిస్తున్నారు. మరో పక్క మేత తక్కువ కావడంతో పాల దిగుబడి కూడా తగ్గుతోంది. పాడి పశువులే పలువురు చిన్న, సన్నకారు రైతులకు జీవనాధారంగా ఉన్నాయి. పాడి పశువులను పోషిస్తే అవి తమ కుటుంబాలకు ఆధారం అవుతున్నాయని భావిస్తున్నారు. దీంతో పశువులకు మేత తగినంత లేకపోవడంతో పాడిరైతులు ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. దీనికి తోడు దాణా ఖర్చులు పెరిగిపోయాయయిన చెబుతున్నారు. ఇదే అదనుగా భావించి పచ్చి గడ్డి, ఎండు గడ్డి వ్యాపారులు వివిధ క్రమాల్లో వాటి ధరలను అమాంతం పెంచివేస్తున్నారు. సాధారణంగా ఒక్కో ఆవుకు పశ్చిమ మేత, ఎండు మేతతోపాటు, అర కిలో తవుడు, కిలో ఫీడ్‌ను కూడా వేస్తారు.

పచ్చిగడ్డి, ఎండుగడ్డి దొరకక పోవడంతోపాటు, దాణా ఖర్చు అందుబాటులోలేకుండా పోతున్నాయి. 50 కిలోల తవుడు ధర దాదాపు 1,300 రూపాయలు, బస్తా పిండి ధర 1,000 రూపాయలు, 50 కిలోల జొన్నల ధర 1,300 రూపాయలు ఉండడంతో రైతులకు పశు పోషణపై ఆసక్తి సన్నగిల్లుతోంది. ఒక ట్రాక్టరు ఎండగడ్డి సుమారు 10 వేల రూపాయల వరకూ పలుకుతుండగా, గత్యంతరం లేక అప్పులు చేసి మరీ పాడిరైతులు వరి గడ్డిని కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే వేసవి కాలంలో పశు గ్రాసం సమస్య మరింత తీవ్రతరం అవుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

> భారంగా పశువుల పెంపకం
> భారీగా పెరిగిన మేత ధరలు
> సంతలు, కబేళాలకు జీవాలు

## విశ్వనాథ్ మరణానికి సిపిఎం, సిపిఐ సంతాపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సినీదర్శకుడు, నటుడు, కళాతపస్వీగా పేరొందిన కె విశ్వనాథ్ మరణానికి సీపీఐ, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీలు సంతాపం ప్రకటించాయి. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపాయి. డైరక్టర్ కె విశ్వనాథ్ శంకరాభరణం, స్వాతిముత్యం, సాగరసంగమం లాంటి గొప్ప చిత్రాలతోపాటు సామాజిక సమస్యలపై ఎత్తిచూపే సప్తపది, శుభలేఖ, స్వయంకృషి వంటి అనేక ఆణిముత్యాల్లాంటి చిత్రాలను ప్రజలకు అందించారని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గుర్తు చేశారు. సినీరంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న టెక్నాలజీని ఉపయోగించి తెలుగు, తమిళ భాషల్లో సినిమాలను అందించారని.. డాక్టరేట్‌తోపాటు అనేక అవార్డులను స్వంతం చేసుకున్న కె విశ్వనాథ్ మరణం చాలా బాధాకరమన్నారు. వారి మరణం సినీ, సాహిత్య కళారంగానికి తీరని లోటన్నారు. వారి మరణానికి సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం.. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తుందన్నారు.

**సిపిఐ సంతాపం**

కళాతపస్వీ కె విశ్వనాథ్ మృతిపట్ల సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన దర్శకత్వం వహించిన 50 సినిమాలు 90 శాతంపైగా సక్సెస్ రేటు సాధించాయని గుర్తు చేశారు. ఎంత పెద్ద నటులైనా, హీరోలైనా దర్శకత్వంలో ఆయన చెప్పినట్టు వినేవిధంగా నియంత్రణలో ఉండేవారని అన్నారు. తెలుగు ప్రజలకు ఆయనంటే ఎంత ఇష్టమో తమిళ ప్రజలకు కూడా అంతే ఇష్టమన్నారు. సాహిత్యపరంగా లలిత కళలు, సంగీత పరంగానూ తెలుగు సినిమా రంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన మహనీయుడు కె విశ్వనాథ్ అని కూనంనేని కొనియాడారు. అనతి కాలంలోనే తెలుగు సినిమారంగంలో ప్రముఖులు ఒకరి తరువాత ఒకరు మృతి చెందడం విచారకరమన్నారు. కె విశ్వనాథ్ స్ఫూర్తితో తెలుగు చిత్రసీమ ప్రగతి పథంవైపు పయనించాలని కోరుకుంటున్నట్టు కూనంనేని తెలిపారు. కె విశ్వనాథ్ మృతికి సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## కంటోన్మెంట్ విలీన ప్రతిపాదనపై ఎనిమిది మంది సభ్యులతో కమిటీ

ఎంపి రేవంత్‌రెడ్డి ప్రశ్నకు రక్షణ శాఖ సహాయమంత్రి అజయ్‌భట్ సమాధానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్‌ఎంసిలో విలీనం చేసే ప్రతిపాదనపై అధ్యయనం చేయడానికి ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు రక్షణ శాఖ సహాయమంత్రి అజయ్‌భట్ వెల్లడించారు. ఈ మేరకు లోకసభలో మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. సంబంధిత ప్రాంత ప్రజాప్రతినిధులతో పాటు భాగస్వామ్య పక్షాల అందరిని సంప్రదించిన తరువాతే సికింద్రాబాద్ కంటోన్మెంట్ విలీన విషయంలో ఒక నిర్ణయానికి వస్తామన్నారు. పక్కనే ఉండే పట్టణాలతో పోలిస్తే కంటోన్మెంట్ ప్రాంతాలు అభివృద్ధి విషయంలో కొంత వెనుకబడి ఉన్నట్లు, గతంలో నియమించిన సుమితో బోస్ కమిటీ తెలిపిందని అజయ్‌భట్ అన్నారు. 15వ ఆర్థిక కమిషనర్ సిఫార్సులాధరంగా ప్రత్యేక నిధులు కేటాయించడం, అమృత్, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్, స్మార్ట్ మిషన్, ఆయూష్మాన్ భారత్ వంటి కేంద్ర పతకాల ద్వారా కంట్రోన్మెంట్ ప్రాంతాల అభిబుద్ధి కోసం చేస్తున్నామని తెలిపారు.

## టూరిజం కోసం రూ.1135.79 లక్షలు

కేంద్ర మంత్రి నరేంద్రసింగ్ థోమర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** టూరిజం శాఖ తెలంగాణ కేటాయించిన నిధులపై ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించగా కేంద్ర మంత్రి నరేంద్రసింగ్ థోమర్ సమాధానం ఇచ్చారు. నేషనల్ నేషనల్ హాండి క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ ప్రోంగ్రాం, హాండ్ క్రాఫ్ట్ కస్టర్ డెవలప్‌మెంట్ స్కీం సిహెచ్‌సిడిఎస్ పథకం ద్వారా రూ.1135.79 లక్షలు కేటాయించిం దన్నారు. 2017-18లో రూ.226.75, 2018-19లో రూ.147.28 లక్షలు, 2019-20 రూ.263.65లక్షలు, 2021-22 రూ.289.36లక్షలు, 2021-22 రూ.208.75లక్షలు కేటా యిం చినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి కృషిపించాయ్ యోజన పిఎంకెఎస్‌వై పథకంలో యాక్సిలరేటడ్, ఇరిగేషన్ బెన్ ఫీట్ ప్రోగ్రాం హర్ కేథ్ కో పానీల ద్వారా 2005-06ల నుంచి రూ.4369.91 కోట్లు తెలంగాణకు విడు దల అయినట్లు, చొక్కారపు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన రూ. 43.95 కోట్లు మాత్రం వినియోగం కాలేదన్నారు.

## గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధం: మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** అసెంబీలో గవర్నర్ చదివిన ప్రసంగం అంతా, నిన్నటి వరకు గవర్నర్ మాట్లాడిన దానికి, ఈ రోజు ప్రసంగానికి పూర్తి వ్యతిరేకంగా ఉందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఆమె ఎందుకు పూర్తిగా యూ టర్న్ తీసుకుందో ప్రజలకు చెప్పాల న్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఫాంహౌజ్‌లు, సెక్రటేరియట్ కట్టడాలు అభివృద్ధి సూచికలు కావని రిపబ్లిక్ డే రోజున చెప్పారన్నారు.

## అదానీ వ్యవహారంపై ఉభయ సభల్లో బిఆర్ఎస్ వాయిదా తీర్మానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** ఆదానీ వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టాలని మరోసారి పార్లమెంట్ ఉభయ సభల్లో శుక్రవారం ఉదయం బిఆర్ఎస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు.ఆదానీ వ్యాపార సంస్థలపై హిండెన్‌బర్గ్ నివేదికపై చర్చించాలని... జాయింట్(సంయుక్త) పార్లమెంటరీ సంఘం లేదా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో విచారణ జరపాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై శుక్రవారం కూడా విపక్షాలు పూర్తి స్థాయిలో ఆందోళన కొనసాగించాయి. ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో విపక్ష పార్టీల నేతలు భేటీ అయ్యారు. అనంతరం అక్కడి నుంచి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఉభయ సభల్లో విపక్ష ఎంపీలు ఆందోళన కొనసాగిస్తూ చర్చకు పట్టుబడుతున్నారు.

ఎట్టి పరిస్థితుల్లో ఆదానీ వ్యవహారంపై ప్రభుత్వం దిగిరాక తప్పదని విపక్షాలు అంటున్నాయి. కాగా, ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలు ఆమోదించకపోవడంతో విపక్ష పార్టీలు ఆందోళనను ముమ్మరం చేశాయి. దీంతో ఎలాంటి చర్చ లేకుండానే పార్లమెంట్ ఉభయ సభలు గురువారం వాయిదా పడ్డాయి. శుక్రవారం కూడా కాంగ్రెస్,బిఆర్ఎస్ ఇతరత్రా పార్టీలు వాయిద తీర్మానాలు ఇచ్చాయి. గురువారంనాటి వాయిదా తీర్మానాలు ఫార్మాట్‌లో లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ అన్నారు. అందుకు అనుగుణంగా విపక్ష ఎంపీలు శుక్రవారంనాడు తగిన ఫార్మాట్‌లో మళ్లీ వాయిదా తీర్మానాలు ఇచ్చారు. బిఆర్ఎస్ తరపున రాజ్యసభలో ఎంపీ కె.కేశవరావు, అలాగే లోక్‌సభలో ఎంపీ నామానాగేశ్వరరావు తీర్మానాలు సభలో అందజేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు మొండిచేయి సిసిజిజిఒఒ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వేతన జీవులకు ఉపయోగకరంగా లేదని కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫిడ రేషన్(సీసీజీజీఓఓ) తెలిపింది. ఆదాయపు పన్ను మినహా యింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవటం సమం జసం కాదని సీసీజీజీఓఓ జాతీయ ఉపాధ్యక్షులు వి కృష్ణ మోహన్ తెలిపారు. వేతన జీవులను కేంద్ర ప్రభుత్వం వంచిం చిందన్నారు. పాత, కొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాత పన్ను విధానాన్ని ఎత్తేయటానికే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైం దన్నారు. పరోక్ష పన్నుల ద్వారా వేతనాల నుంచి ఆదా యాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వాటిపై భారీగా పన్ను వేయటమే అర్థరహితమని విమర్శించారు. కార్పొరేట్లు, ధనికు లకు అధిక పన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న మధ్య తరగతి ఉద్యోగులకు ఏ మాత్రం ప్రయోజనం కలిగించలేదని కృష్ణ మోహన్ పేర్కొన్నారు. కొత్త పన్ను విధానంలో పన్ను రాయితీ రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షలకు పెంచారని తెలిపారు. కానీ కొత్త విధానంలో ఎలాంటి మినహాయింపు లుండబోవని పేర్కొన్నారు. అధికాదాయ వర్గాలకు మాత్రమే ఇది కొంత మేరకు ఉపయోగకరమని ఆయన తెలిపారు.

## రిమోట్ ఓటింగ్ యాంత్రాలను వాడే ఆలోచన లేదు: కేంద్రం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిమోట్ ఓటింగ్ యాంత్రాలను(ఆర్‌విఎం) వినియో గించే ఉద్దేశమేదీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. శుక్రవారం లోక్‌సభలో పలువురు ఎంపీలు అడిగిన ప్రశ్నకు న్యాయశాఖమంత్రి కిరణ్ రిజీజు ఈమేరకు లిఃతపూర్వక సమాధాన మిచ్చారు. 'రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్‌విఎంలను పరిచయం చేయాలనే ఆలోచన లేదు. అలానే ఆర్‌విఎంలను ఎన్‌ఆర్‌ఐ ఓటర్ల కోసం ఉపయోగిస్తారనేది కూడా వాస్తవం కాదు. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘానికి తెలియజేశాం' అని మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు.



కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలోని సాంకేతిక బృందం మార్గదర్శకత్వంలో ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఇసిఐఎల్) ఆర్‌విఎంలను అభివృద్ధి చేసింది. దేశంలోని వలస కార్మికులు వారు ఉన్నచోటు నుంచే రిమోట్ విధానం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వీటిని తీర్చిదిద్దారు. గత నెలలో వీటి పనితీరును పరిశీలిం చేందుకు రాజకీయ పార్టీ లను ఇసి ఢిల్లీకి ఆహ్వానిం చింది. ఆ సమావేశంలో మెజార్టీ రాజకీయ పార్టీలు ఆర్‌విఎంల పనితీరును పరిశీలించేందుకు విముఖత వ్యక్తం చేశాయి. వాటికన్నా ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై(ఇవిఎంలపై) నెలకొన్న అను మానాలను నివృత్తి చేయాలని ఇసిని కోరాయి.

## మీరిచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధులను కేటాయించండి

### సిఎంకు పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రైతులు, నిరుద్యోగ యువత, బిసి, దళిత, మైనార్టీ వర్గాలకే అనేక వరాలు కురిపించారని, మరో దఫా అధికారం ఇస్తే ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చుకుంటామని చెప్పారని, ఇప్పటికీ నాలుగు బడ్జెట్‌లు పూర్తయ్యాయని, కనీసం ఈ బడ్జెట్‌లో అయినా నిధులను కేటాయించాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. ప్రతి బడ్జెట్‌లో సగటున రెండు లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేశారని, అదనంగా అప్పులు తెచ్చారను. ఇంతా చేసినా ఒక్క హామినైనా నెరవేర్చారా అంటే అదీ లేదన్నారు. కొన్ని హామీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. మరికొన్నింటికి నిధులు కేటాయించినా ఖర్చు చేసింది లేదన్నారు. మరో పది నెలల్లో మీ ప్రభుత్వ పదవీకాలం పూర్తవుతుందని, ఈ నేపథ్యంలో కనీసం ఈ బడ్జెట్‌లో అయినా నిధులను కేటాయించాలన్నారు.

- రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. మొత్తం 47.4లక్షల మంది రైతులు ఈ పథకానికి అర్హులు కాగా, మొత్తం రూ.24,738 కోట్లలో ఇంకా రూ.20,857 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.
- దళిత బంధు కూడా అంతంత మాత్రంగానే ఉందని, మూడు ఎకరాల భూమి ఇవ్వలేదన్నారు. రూ.17,700 కోట్లు కేటాయిస్తున్నట్లు బడ్జెట్‌లో చూపించారు, కానీ ఖర్చు చేసింది శూన్యం.
- పాలమూరు- రంగారెడ్డికి ద్రోహం చేశారన్నారు. రూ.35,200కోట్ల ప్రాజెక్టు అంచనా వ్యయం ఉండగా, ప్రస్తుతం రూ.60వేల కోట్లకు చేరిందని, ఏడున్నర సంవత్సరాలలో కేటాయించిందిన రూ.7421 కోట్లు అన్నారు.
- డబల్ బెడ్ రూం అదే పరిస్థితి, సొంత జాగ ఉంటే రూ.3లక్షలు ఇస్తామని చెప్పారు. అదీ ఇవ్వలేదన్నారు.

## మరింత దిగజారిన పాక్ పరిస్థితి

### 18 రోజుల దిగుమతులకే విదేశీ మారక నిల్వలు..

**కరాచీ, ఫిబ్రవరి 3:** పాకిస్థాన్‌లో విదేశీ మారక నిల్వలు భారీగా క్షీణించి 10 యేళ్ల కనిష్ఠానికి చేరాయి. బుధవారానికి విదేశీ మారక నిల్వలు 16.1 శాతం క్షీణించి 3.09 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఆ దేశ సెంట్రల్ బ్యాంక్..స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ తెలిపింది. ఈ నిల్వలు కేవలం 18 రోజుల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. రుణ చెల్లింపుల వల్ల 592 మిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు తగ్గినట్లు సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ప్రస్తుతం ఆ దేశంలోని కమర్షియల్ బ్యాంకుల వద్ద ఉన్న 5.65 బిలియన్ డాలర్లతో కలుపుకొని మొత్తం విదేశీ మారకపు నిల్వలు 8.74 బిలియన్ డాలర్లున్నాయి. నగదు కొరతతో సతమతమ వుతున్న పాకిస్థాన్ ప్రభుత్వం.. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీ కోసం ఎదురు చూస్తోంది. 7 బిలియన్ డాలర్లు రాగలవని ఆశిస్తోంది.

## అదానీ ప్రభావం ఎస్‌బిఐ, ఎల్ఐసిపై స్వల్పమే

### ఇన్వెస్టర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి సోమనాథన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** దేశాన్ని కుదిపేస్తున్న ఆదానీ గ్రూప్ వ్యవహారంపై ఎట్టకేలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది. ఆదానీనప్రభావం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)పై స్వల్పమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సెక్రటరీ టీవీ సోమనాథన్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రైవేటు కంపెనీల వ్యక్తిగత సంపద పతనంపై స్పందించలేమన్నారు. ఆయా కంపెనీల బలాలు, బలహీనతల ఆధారంగా సంపద పెరుగుతుంది, తరుగుతుందని చెప్పారు. అయితే ఎస్‌బిఐ, ఎల్ఐసీ విషయంలో మాత్రమే స్పందిస్తానని, ఈ రెండు సంస్థల్లోని ఇన్వెస్టర్లు (పెట్టుబడి పెట్టిన వారు) పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రిస్క్ పరిమితికి లోబడే ఎస్‌బిఐ, ఎల్ఐసీ సంస్థలు ఆదానీ కంపెనీల్లో పెట్టుబడిపెట్టాయని వెల్లడించారు. ఇది చాలా స్వల్పమని, ఒక కంపెనీ తలరాత ఇతర కంపెనీలపై పెద్దగా ప్రభావం చూపదని వివరించారు. జాతీయ బ్యాంకులు లేదా కంపెనీలకు చెందిన డిపాజిట్లు లేదా పాలసీహోల్డర్లు ఆందోళన చెందడానిక ఎలాంటి కారణం లేదని ఖచ్చితంగా చెప్పగలనని తెలిపారు. కాగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణల నేపథ్యంలో ఆదానీ గ్రూప్ స్టాకుల పతనపరంపర శుక్రవారం కూడా కొనసాగింది. ఆదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో సహా పలు కంపెనీ షేర్లు ఒడుదుడుకులకు లోనై నష్టాల బాటలో పయనించాయి. ఈ ప్రభావంతో రోజుల వ్యవధిలోనే ఆదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ వ్యాల్యుయేషన్ సగానికి పైగా పతనమైంది. దాదాపు 120 బిలియన్ డాలర్ల దిగజారింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు 9.8 లక్షల కోట్ల రూపాయలకు సమానం. ఈ పరిణామంతో ప్రభుత్వ రంగ సంస్థ ఎస్‌బిఐ, బీమా సంస్థ ఎల్ఐసీ ఖాతాదారులు, పెట్టుబడిదారులైన పాలసీ దారులను ఆందోళనకు గురి చేస్తోంది. మరోపక్క ఆదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఎస్ఐసీ 4 బిలియన్ డాలర్లు (32,863.82 కోట్ల రూపాయలు), ఎస్‌బిఐలో 2.6 బిలియన్ డాలర్లు (21,364.60 కోట్ల రూపాయలు) చొప్పున పెట్టుబడి పెట్టాయి. అయితే అవినీతి, అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఆదానీ గ్రూప్ నుండి వివరణ కోరేందుకు ఎస్‌బిఐ, ఎల్ఐసీ యంత్రాంగాలు సిద్ధమయ్యాయి.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు
నిట్ నెం. EE/R&B/NGKL/A.M/Bldg.Works/09/2022-23. తేది: 02.02.2023
1. నాగర్ కర్నూల్ జిల్లాలో (రెండు) పనులకు టెండర్లు కోరబడుతున్నవి. 2. టెండరు దారులు టెండర్ షెడ్యూల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు తదుపరి వివరాలు 04.02.2023 ఉ.11.00గం. ఆపైన https://tender.telangana.gov.in వద్ద. చివరి తేదీ: 08.02.2023.
సం/-. జిల్లా R&B అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) నాగర్ కర్నూల్ జిల్లా.
DIPR.No.3401-DP/CL/Advt/1/2022-23 తేదీ: 03.02.2023

తెలంగాణ ప్రభుత్వం
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.28/TS/EE/R&B/KGM/2022-2023/ తేది: 01.02.2023
క్ర.సం.1. పనిపేరు: 1,2,3,4 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుండాల (M)లో 18/0 కి.మీ నుండి 51/6 వరకు, ఎల్లెందు-గుండాల రోడ్ కొరకు E.R (BYHMP) అంచనా మొత్తం (రూ.లక్షలలో) 8.30. (2) అదే జిల్లా ఎల్లెందు (M)లో 0/0 కి.మీ నుండి 18/0 వరకు ఎల్లెందు-గుండాల రోడ్ కొరకు E.R (BYHMP) అంచనా మొత్తం: రూ. 7.60 లక్షలు. (3) అదే జిల్లాలో 0/0 కి.మీ నుండి 3/0, 13/600 నుండి 25/0 వరకు దమ్ముపేట-పాల్వంచ రోడ్ కొరకు E.R (BYHMP) అంచనా మొత్తం: రూ.10.00 లక్షలు. 4 అదే జిల్లాలో 25/0 కి.మీ నుండి 39/0 వరకు దమ్ముపేట-పాల్వంచ రోడ్ కొరకు E.R (BYHMP) అంచనా మొత్తం : 8.50 లక్షలు. 1. బిడ్ డాక్యుమెంట్ల జారీ: 06.02.2023 ఉ.11.00గం. నుండి 14.02.2023 మ.2.00గం. వరకు. 2. బిడ్ దాఖలుకు చివరి తేది, సమయం: 14.02.2023 మ.2.30గం. 3. తెరచు తేది: 14.02.2023 సా.4.00గం. తదుపరి వివరాలు www.eprocurement.gov.in వద్ద.
సం/-. జిల్లా (R&B) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B), స్పెషల్ డివిజన్: కొత్తగూడెం.
DIPR.No.3383-DP/CL/Advt/1/2022-23 తేది: 03.02.2023

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు,
ఆశ్చర్యపరిచేవాడు.

-లా ఎస్ట్రేంజ్

-డేవిడ్ మెకాల్నే

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

నిజం గెలిచే మాట వాస్తవమే కావచ్చు. కానీ గెలిచేదంతా నిజం అనుకోవడం పొరపాటు. అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజమని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటకు రాక తప్పదు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. అవినీతి, ఆరోపణలు కానీ, బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ప్రయత్నించేవారు కాదు. అవకాశం ఇచ్చేవారు కాదు. ఒకవేళ కొన్ని సందర్భాల్లో వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలని కొందరు నేతలకు ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. ఎప్పుడూ తమను వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి పాలకులకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలకు ఒకేఒక అర్హతడబ్బు అని తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అనికాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ తలదూరుస్తున్నారు. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అందుకే ప్రభువులు వ్యాపారులు అయితే ప్రజలు బికారులు అవుతారు. మన అర్థశాస్త్రం ద్వారా చంద్రగుప్తుడికి చాణక్యుడు ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీతదాటి ధరలను పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారం ఉన్న ప్రభువులే వారి వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతి ఏమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఆ ఆలోచనలతో ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారాలు చేసేవారుకాదు. తమ పక్కనున్న వారిని కూడా వ్యాపారం చేయనిచ్చేవారు కాదు. మన ఇతిహాసం, పురాణాల్లో చూసినా రాజులు వ్యాపారాలు చేసిన దాఖలాలు కన్పించవు. వారే కాదు వారి ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్న మంత్రులుకానీ, సైన్యాధ్యక్షులుకానీ, మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించేవారుకాదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయాల్లో కొన్ని విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. ప్రజలకు ప్రజాసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని విస్మరించేవారు కాదు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు మంత్రి పదవి నిర్వహించినా చివరకు తమ కంటూ ఏమీ మిగిల్చుకోకుండా కీర్తినే మిగిలించుకొని వెళ్లిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉండేవారు. జాతీయ స్థాయిలో సర్దార్‌వల్లభాయిపటేల్, లాల్‌బహాదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద లాంటి మహానుభావులు ఎందరో మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి స్థాయికాకపోయినా దామోదరం సంజీవయ్య, జువ్వాడి చొక్కారావు, వావిలాల గోపాలకృష్ణయ్య, తదితరులు ఎందరో ఉన్నారు. కానీ రానురాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారులను నియంత్రించి అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రజలుదోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలున్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లో కాలుమోపితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలతో చట్టం రూపొందించారు. 1951 ప్రజాప్రాతినిధ్యం చట్టంప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కారాదని, ఎన్నిక కాకముందే ఈ అర్హతలు ఉన్నవారికి పోటీలో అవకాశం ఇవ్వాలని నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు నేటికీ అలాగే ఉన్నాయి. ప్రభుత్వ అధికారులు కూడా ఎలాంటి వ్యాపారాలు చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా తీసుకొని తమ ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉంటే ముందుగా అక్కడ వాలిపోయేది కొందరు రాజకీయ నాయకులే. వారి జోలికి ఎవ్వరూ పోలేరు. తనిఖీలు ఉండవు. ఇష్టారాజ్యంగా మార్చుకుంటున్నారు. దీనికితోడు కీలకపదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా మిత్రులపేరుతోనో, సన్నిహిత బంధువుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇది, అది అనే వ్యాపారమేకాదు. ఎక్కడ లాభాలు అధికంగా ఉన్నాయని భావిస్తే అవి దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులు పరిశీలించండి. గ్యాస్ డీలర్‌షిప్‌ను తీసుకోండి, కాంట్రాక్టులను చూడండి, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి కూడాచొచ్చుకుపోతున్నారు. చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడాభాగస్వాములైపోతున్నారు. కన్‌స్ట్రక్షన్ కంపెనీల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఏ నాయకుడిదో బాహాటంగా ప్రజలకు తెలుసు. రికార్డులపరంగా రుజువు చేయలేకపోయినా ఏ కంపెనీదో ఎవరిదో జగమెరిగిన సత్యమే. రాజకీయ అధికార అండతో జరుగుతున్న ఈ వ్యాపారంలో సామాన్యులు ఎవరూ పోటీకి కాదుకదా ఆ ఛాయలకు కూడా వెళ్లలేకపోతున్నారు. వాటిలో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. ఈ ధోరణి ఇలాగే పెరిగితే అసలు వ్యాపారస్తులు ఉంటారా? పోటీలో నిలబడగలు గుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? ప్రజాస్వామ్య వాదులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టాలు చేయడం కాదు ఆ చట్టాలు ఏమేరకు అమలు చేయగలుగుతామో ఆలోచించాలి. అవసరమైతే చట్టాన్ని మరింత పదును పెట్టేవిధంగా సవరించాలి.

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కానీ దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

మనిషి విలువ అతని మాటలను బట్టి, చేతలను బట్టి కాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

# ప్రజావాక్కు



## బస్ షెల్టర్లు నిర్మించాలి

**హైదరాబాద్** నగరం దినదినాభివృద్ధి చెందుతూ విశ్వనగరంగా ప్రపంచపటంలో పేరుగాంచుతుంది. అలాగే ప్రజలకు జనాభా తగ్గట్టుగా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చేందుకు బస్, సబర్బన్ రైళ్లు, మెట్రో సౌకర్యాలు మెరుగుపడుతున్నవి. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ జాతీయరహదారులు ఉన్నందువల్ల వాహానాల రాకపోకలు అధికం. ఈమధ్యకాలంలో రవాణా సౌకర్యాల కొరకు నగరంలో ఎక్కడ చూసినా ఫ్లైఓవర్లు, స్కై వాక్ వంతెనలు నిర్మించడం అభినందనీయం. అలాగే రహదారులను కూడావిస్తరించడంలో భాగంగా బస్‌ప్రయాణీకుల బస్ షెల్టర్లు తొలగించి తరువాత రహదారులు వెడల్పు చేసిన తరువాత మరల షెల్టర్లు నిర్ మ్మించడంలో అధికారులు విస్మరిస్తున్నారు. దీనివలన పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు, స్త్రీలు, రోడ్డుపై నిలబడి బస్సుల కొరకు ఎదురుచూడవలసిన పరిస్థితి నెలకొని ఉంది. కావున రోడ్డు విస్తరించిన తరువాత వెంటనే తొలగించిన అత్యాధునిక బస్ షెల్టర్లు నిర్మించాలి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## ఆశా వర్కర్స్ అవసరం

**భారతదేశంలో** 10 లక్షలకుపైగా ఆశావర్కర్స్ పనిచేస్తున్నారు. ఆశా అనగా అక్రెడిటేడ్ షోషల్ హెల్త్ యాక్టివీస్ట్ అని అర్థం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యసిబ్బందిని నియమించడం జరుగుతుంది. అదేవిధంగా ఆశావర్కర్లను కూడా నియమించాలి. కరోనా వైరస్‌కాలంలో దాదాపుగా గత మూడు సంవత్సరాల కాలంనుండి ఆశా వర్కర్లు ఫ్రంట్‌లైన్ వారియర్లుగా వైద్య సేవలుఅందిస్తున్నారు. గ్రామగ్రామాన నూతనంగా ఆశావర్కర్లను నియమించాలి. వీరికి ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్‌ఓ సేవలందించిన వారికి గ్లోబల్ హెల్త్‌లీడర్ అవార్డులను ప్రకటించడం జరుగుతుంది. వీరి సేవలను మెరుగుపరచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఉచితాలు ఎందుకు?

**ఇటీవల** కాలంలో మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలకు అన్ని ఉచితంగా ఇస్తామంటున్నారు. ఇస్తున్నారు. ఇందువలన కొన్నిరోజులకు దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోతుంది. తాగునీరు, సాగునీరు ఇస్తే సరిపోతుంది. ప్రజలకుఅన్నవస్త్రాలకు లోటులేకుండా చేస్తే సరిపోతుంది. కాని అన్ని రకాల ఉచితాలు వద్దు. ఇందువలన శ్రీలంక పరిస్థితి మనకు వచ్చే అవకాశం ఉంది. జనాభాకు తగ్గట్టు వనరులు పెంపొందింపచేయాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## టిఎస్‌పిఎస్‌సి నిర్ణయం సరికాదు

**తెలంగాణ** పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 మెయిన్స్ ప్రధాన పరీక్షలను ఒక్క హైదరాబాద్‌లోనే నిర్వహించాలని అనుకోవడం సరికాదు. ఈ నిర్ణయంవల్ల రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రాసే వేల అభ్యర్థులు ఇబ్బందులు పడాల్సివస్తుంది. వారంరోజులు వివిధ హాస్టళ్లలో, హోటళ్లలో ఉంటూ పరీక్షలు రాయడం అనేదిఆర్థికంగానేకాక, మానసిక, శారీరక, సర్దుబాటు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీనివల్ల అందరి అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతింటాయి. యుపిఎస్‌సి మెయిన్స్, జెఇఇ మెయిన్స్ పరీక్షలు దేశవ్యాప్తంగా అనేక రోజులు జరుగుతుండగా టిఎస్‌పిఎస్‌సి కేవలం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు నిర్వహించలేదా? ఇంతకుముందు ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్‌సి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అనేక నగరాల్లో ప్రశాంతంగా నిర్వహించింది. మొన్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా జరుగగా హైదరాబాద్‌లోనే సమస్యలు తలెత్తాయి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

**వందే భారత్** రైలు 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్ప వరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్యవిషయం ఏమిటంటే సికింద్రాబాద్‌నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతోఅవి ధనికులరైళ్లుగా మారేప్రమాదం ఉంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని వందే భారత్ రైళ్ల ఛార్జీలు తగ్గించి వాటిని మధ్యతరగతి ప్రయాణీకులకు అందుబాటులో తేవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మత్తులో యువత

**గంజాయి** మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుంది. మొదట ఫ్యాషన్‌గా ప్రారంభించి చివరికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి లభ్యత విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలో గజాయి నిరోధక ప్రత్యేక పోలీసు ఫోర్స్‌ని ఏర్పాటు చేసి గంజాయి ముఠాపై ఉక్కుపాదం మోపాలి.

-ఎస్.రామారావు, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రాణాలు తీస్తున్న మితిమీరిన వేగం

**కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారి బాధ తీర్చలేం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టానికి మరింత పదును పెట్టాలి. తప్ప తాగి వాహనం నడిపి మరణాలకు కారకులైన వాహనచోదకులపై హత్యానేరం లాంటి సెక్షన్లు నమోదు చేయడమే గాక వారు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా ఉండే విధంగా చట్టాలను సవరించాలి. అంతేకాని ఆదాయం వస్తుంది కదా అనుకొంటూ జరిమానాలతో సరిపెట్టుకొంటూ, ఇలానే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యువు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది జీవితాలు అర్థాంతరంగా ముగియక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

మానవుని సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖంకోసం అభివృద్ధిమార్గాలనుఅన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. కానీ ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులు అయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. యేటా దాదాపు లక్షాయాభైవేల మందికిపైగా మృతులతో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నది. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన చైనా, బ్రెజిల్ దేశాల రోడ్డు ప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వారి సంఖ్యలక్షలోపే ఉందంటే మన దేశంలో ప్రమాదాలు ఏస్థాయిలో ఉన్నాయో అర్థమౌతుంది. భారత్‌లో నడిచే వాహనాల సంఖ్య మొత్తం ప్రపంచ వాహనాల్లో కేవలం ఒకశాతం మాత్రమే. కానీ దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో మొత్తం ప్రపంచ రోడ్డుప్రమాదాల్లో పదకొండు శాతాన్ని ఆక్రమిస్తున్నాయి. భారత్‌లో అతిపెద్ద రహదారి వ్యవస్థ ఉన్నట్లు పేరు ప్రతిష్టలున్నా రోడ్ల నిర్మాణాలు, డిజైన్‌లు, లోపభూయిష్టంగా ఉన్నాయనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. ఇక ప్రపంచ వ్యాప్తంగా రోజూ రహదారి ప్రమాదాల్లో మూడువేల ఏడువందల మంది మరణిస్తుండగా, యేటా ఐదుకోట్ల మంది క్షతగాత్రులవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. దేశంలో 2021లో మొత్తం నాలుగులక్షల పన్నెండువేల నాలుగువందల ముప్పైరెండు రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షాయాభైమూడువేల తొమ్మిదివందల డెబ్బైరెండు మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగువేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ తాజాగా వెల్లడించింది. మృతుల్లో దాదాపు డెబ్బైవేల మంది ద్విచక్ర వాహనదారులేకాగా, కారు ప్రమాదాల్లో ఇరవైఐదువేల ఐదువందల మందికిపైగా మరణించారు. లారీ వంటి భారీ వాహనాల ప్రమాదాల్లో పద్నాలుగువేల ఆరువందల ఇరవైరెండు మందికిపైగా మృతిచెందారు. అయితే ప్రమాదాల సంఖ్య కొన్నిసంవత్సరాల్లో కొంతమేరకు తగ్గుతున్నట్టు కన్పించినా మరణాలు, క్షతగాత్రుల సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నా, అధికారులను నియమిస్తున్నా, జరిమానాలు విపరీతంగా పెంచినా ఈ మారణహోమం ఆగడం లేదు. ముఖ్యంగా మితిమీరిన వేగమే ఈ ప్రమాదాలకు కారణమవుతుందనే విషయం ఎన్నోసార్లు బయటపడింది. 2021 సంవత్సరంలో డెబ్బైనాలుగుశాతం ప్రమాదాలకు, అలాగే డెబ్బైరెండు శాతం మరణాలకు అతివేగమే కారణమని కేంద్రప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిని నివారించేందుకు మోటారు వాహన చట్టంలోని 136-ఎను పటిష్టంగా అమలు పరచాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా ఆదేశించింది. అందుకోసం రవాణా కార్యదర్శితో కలిసి విధివిధానాలు రూపొందించాలని సుప్రీం మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎఎం సప్రే నేతృత్వంలో ఏర్పాటు అయిన కమిటీ సూచించింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఈ ప్రమాదాల నివారణ విషయంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం ఎన్నోసార్లు హెచ్చరికలతోపాటు మరెన్నో సూచనలు చేసింది. కేంద్రప్రభుత్వం కూడా చట్టాలు తీసుకువస్తున్నది. వాటికి సవరణలు చేస్తున్నది. అయినా ఇవి ఆగడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో 2021లో జరిగిన 21వేల556 రోడ్డుప్రమాదాల్లో ఎనిమిదివేల మందికిపైగా మరణించారు. తెలంగాణలో జరిగిన 21వేల315ప్రమాదాల్లో ఏడున్నర వేలమంది ప్రాణాలుపోయాయి. మృతులపరంగా ఏపి, తెలంగాణలో వరుసగా ఏడు, తొమ్మిది స్థానాల్లో నిలుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రలు తొలిమూడుస్థానాల్లో ఉన్నాయి. వేగం పెరిగేకొద్దీ అంతకురెట్టింపు స్థాయిలోప్రమాదాల సంఖ్యపెరిగిపోతున్నది. ప్రముఖులు ప్రమాదాల్లో చనిపోయినప్పుడో, లేక పెద్దఎత్తున నిరుపేదలు ప్రమాదాల్లో మరణించినప్పుడో అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు పాలకులు ప్రకటించడం, ఆ తరువాత మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి సీనియర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్రరావు విజయవాడలో స్కూటర్‌పై వెళ్తుండగా సిటీబస్సు ఢీ కొనడంతో

**ఒక్క మాట**

అక్కడికక్కడే మరణించారు. ఎన్టీఆర్ చలించిపోయారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే విజయవాడకు తరలివెళ్లింది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలగురించి చర్చోపచర్చలు జరిగాయి. ఆ తర్వాత ఎన్నోకమిటీలు వేశారు. అధ్యయనాలు చేయించారు. అందులో భాగంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటు చేశారు. డిజిపి స్థాయి అధికారులను నియమించారు. కానీ సిబ్బందిని నియమించలేదు. పనిలేకుండా ప్రతియేటా లక్షలాది రూపాయలు జీతభత్యాల కింద చెల్లిస్తున్నారు. తమ మాట వినని అధికారులను, తమకు ఇష్టం లేని అధికారులను పనిష్మెంట్ కింద అక్కడ పోస్టుచేసి ఏళ్లతరబడి పనిలేకుండా కూర్చోబెడుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో ఇలాగే కొనసాగుతుండడం దురదృష్టకరం. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణంమిన్న అన్న ప్రధాన సూత్రాన్ని ప్రచారం చేస్తున్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి అటుకేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నాయి. మరోకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలు తీసుకొని రూపొందిస్తున్నారు. మరోకపక్క ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అయినా ప్రమాదాలు జరగనిరోజంటూ ఉండదు. ఎందరో మరణిస్తున్నారు. అటువంటి సందర్భాల్లో కానిస్టేబుల్స్ వస్తారు. పంచనామాలు చేసి మృతదేహాలను సమీప బంధువులకు అప్పగిస్తారు. కనీసం కడసారి చూపులకు అయినా ఇంటికి తీసుకు వెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థిక పరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లోనే ఖననం చేసి వెళ్లిపోతున్నారు. ఒంటరిగా ప్రయాణం చేస్తూ ఏ ఆధారం లేక, గుర్తింపునకు నోచుకోని వారివి అనాథ శవాలుగా మిగిలిపోతున్నాయి. కొన్ని ప్రమాదాలు వెలుగు చూడ కుండా పోలీసు రికార్డులకు ఎక్కకుండానే కనుమరుగు అవుతు న్నాయి. కొన్నిసందర్భాల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే కొందరు దళారులు రంగప్రవేశం చేసి రాజీ పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. మరణించినవారు ఎలాగో తిరిగి రారు, డ్రైవర్‌ను కానీ, వాహన యజమానిని కానీ ఇబ్బందిపెడితే వచ్చేది ఏమీలేదని డబ్బు ఎర చూపి కేసులు వెలుగుచూడకుండా చేయగలుగుతున్నారు. పోలీసు స్టేషన్ వరకు వెళ్తున్న కేసుల్లో కూడా దళారుల ప్రమేయం పెరిగి పోతుండడంతో నిండుప్రాణాలు బలికొన్న వాహనాలు మరుసటి రోజు నుంచే అదే దారిలో, అదే నిర్లక్ష్యంతో తిరుగుతున్నాయి. ప్రమాదాలకు ఎన్నోకారణాలున్నా మద్యం కీలకపాత్ర వహిస్తు న్నది. ఇది నిపుణుల అధ్యయనంలో కూడా బయటపడింది. ఆత్మాహు తికి సిద్ధపడే ఉగ్రవాది ఎంతటి విధ్వంసకారుడో తప్పతాగి వాహ నం నడిపేవారు అంతటి ప్రమాదకారులని గతంలో ఢిల్లీ న్యాయ స్థానం వ్యాఖ్యానించింది. మద్యం మత్తులో కన్నుమిన్నుకానని వాహనచోదకులు రహదారులపై రక్తపుటేరులు పారిస్తున్నారు. రహదారుల పక్కన మద్యం షాపులు పెట్టించి అమ్మేందుకు ప్రభుత్వాలు కూడా ప్రోత్సహించడం అత్యంత దురదృష్టకరం. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం బాధాకరం. 2021లో మద్యం తాగి వాహనాన్ని నడుపుతున్న అభియోగంపై ఒక్క హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో అరవైఐదు వేల కేసులకుపైగా నమోదు అయ్యాయి. దేశంలో ఇదేపరిస్థితి కొనసాగితే ఈ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒకరేమిటి గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షలకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారిబాధ తీర్చలేం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టానికి మరింత పదును పెట్టాలి. తప్పతాగి వాహనం నడిపి మరణాలకు కారకులైన వాహనచోదకులపై హత్యానేరం లాంటి సెక్షన్లు నమోదు చేయడమే గాక వారు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా ఉండేవిధంగా చట్టాలను సవరించాలి. అంతేకాని ఆదాయం వస్తుంది కదా అనుకొంటూ జరిమానాలతో సరిపెట్టు కొంటూ, ఇలానే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యువు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది జీవితాలు అర్థాంతరంగా ముగియక తప్పదు. ●

# ఉపాధికి హామీలేని బడ్జెట్!


డాక్టర్ తిరునహరి శేషు

ఏదు ప్రాధాన్యతా అంశాలతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ కొవిడ్ అనంతరం దేశం ఎదుర్కొంటున్న అత్యంతప్రధానమైన సమస్యలైన ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకి స్వయంఉపాధికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఆశ్చర్యమేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న ఆర్థిక మందగమన పరిస్థితులలో వేలాదిమంది ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్న తరుణంలో బడ్జెట్‌లో ఉపాధి ఉద్యోగాల కల్పనకి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. 2006 నుండి దేశవ్యాప్తంగా విస్తృతంగా అమలవుతున్న మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్‌కి గత మూడు బడ్జెట్లో వరుసగా నిధులు కోతపెట్టడం వలన పథకంలక్ష్యం నీరుగారిపోయే ప్రమాదం ఏర్పడింది. 113.7 మిలియన్ కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకానికి 2021-22బడ్జెట్‌లో 98వేల కోట్ల రూపాయలు 2022-23బడ్జెట్‌లో 75వేల కోట్లరూపాయలు 2023-24బడ్జెట్‌లో కేవలం 60వేలకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. అంటే ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి21.6 శాతం నిధులను తగ్గించారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేసి గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యంలేని వారికి వంద రోజుల పనిదినాలు కల్పించడానికి 2.72 లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. కానీ ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీపథకానికి కేవలం60వేల కోట్లరూపాయలు కేటాయించడంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికిహామీ దొరకదేమో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిధులలేమితో పథకంఅమలుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయనేది వాస్తవం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీప్రకారంగా భారతదేశంలో నిరుద్యోగం 8.3 గా ఉన్నది. దీనిలో గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగం 9 శాతం కంటే ఎక్కువగా ఉన్నదని సర్వేసంస్థ తననివేదికలో వెల్లడిచేసిన తరుణంలోఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గించడంతో నిరుద్యోగం మరింత పెరిగేప్రమాదం లేకపోదు. 2021- 22బడ్జెట్ పెడుతున్న సమయంలో ఎన్నికలున్న కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అసొంరాష్ట్రాలకు పెద్దఎత్తున నిధులు కేటాయించినట్లుగానే తొమ్మిది రాష్ట్రాలకి జరుగుతున్న శాసనసభ ఎన్నికలను 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని రైతులు మహిళలు వేతనజీవులు గిరిజనులపైన ఈ బడ్జెట్‌లోవరాలజల్లు కురిపించినట్లుగా కనిపిస్తుంది. నాగాలాండ్ మేఘాలయ, త్రిపుర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గిరిజనుల ప్రాబల్యం ఎక్కువ కాబట్టి ఆ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపుకోసం గిరిజన సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేసారనే చెప్పాలి. వ్యవసాయరంగంలో సంస్కరణలు కేటాయింపులు రుణపరిమితి లక్ష్యం పెంపు (20లక్షల కోట్లు) వేతన జీవులకు వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితి పెంపు ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజనపథకంద్వారా 80కోట్ల పేదలకు ఉచిత బియ్యంపంపిణీ ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ఇళ్ల నిర్మాణ పథకానికి 70వేల కోట్లరూపాయల కేటాయింపులు ఆహ్వానించదగినవే రైల్వేలకి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణానికి నిధులు కేటాయించిన విధంగానే విద్య, ఆరోగ్యరంగాలకు మరిన్నినిధులుకేటాయిస్తే బాగుండేది. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కూడా తెలంగాణ రాష్ట్రానికి నిరాశఎదురైందనే చెప్పాలి. విభజన చట్టంలో పొందుపరిచిన హామీల ప్రస్తావన లేకుండా రైల్వే ప్రాజెక్టులు నీటిపారుదల ప్రాజెక్టుల నిధులప్రస్తావన లేకుండాజాతీయహోదా ప్రస్తావన లేకుండా జాతీయ విద్యాసంస్థల కేటాయింపులేకుండా మరోకసారి కేంద్రబడ్జెట్ నిరాశ పరిచిందనే చెప్పాలి. 45 లక్షల కోట్లరూపాయల బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగానే ఉన్నాయి. కానీ కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేసి లక్ష్యాలను సాధించినప్పుడే విజన్ ఫర్ అమృత్‌కాల్‌కి సార్థకత చేకూరుతుంది. ●

# కేన్సర్ గురించి అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

కేన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరి 4న ప్రపంచ కేన్సర్ రోజుగా గుర్తిస్తారు. 'ఇంటర్నేషనల్ యూనియన్ ఎగెనెస్ట్ కేన్సర్ సంస్థ ప్రతియేటా ఫిబ్రవరి 4న కేన్సర్ దినోత్సవంగా జరిపి ప్రజలలోకి కేన్సర్ అవగాహనను తీసుకెళ్లేందుకు కృషి ప్రారంభించింది. ఆ సంస్థలో మొత్తం 100 దేశాలు కేన్సర్‌వ్యాధి మీద యుద్ధంచేస్తున్న 350సంస్థలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. వీరందరూ మీడియా ద్వారా కేన్సర్ వ్యాధి ప్రమాదాన్ని ప్రచారం చేయాలని పాలనా విధానాలలో కేన్సర్ వ్యతిరేక చర్యలు చేపట్టేలా ప్రభుత్వాలమీద ఒత్తిడి తేవడం కూడా వారు చేస్తున్నపని. 2006 నుండి ఫిబ్రవరి 4 కేన్సర్ డేగా జరుపుతూ తగిన చర్యలు చేపట్టారు. అసలు కేన్సర్ అంటే ఏమిటి? సాధారణంగా మన శరీరంలో కణవిభజనలు ఒక క్రమపద్ధతిలో నియంత్రించబడతాయి. కొన్ని సందర్భాల్లో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణసమూహాలను ఏర్పరుస్తాయి. ఈ కణ సమూహాలను 'కంతి' (టూమర్) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన వాటిని కేన్సర్ అని వ్యవహరిస్తారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. కేన్సర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఆంకాలజీ' అంటారు. కేన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి. కేన్సర్ మహమ్మారి యేటా రూ. 41,17,000 కోట్లు హరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మూడింట రెండొంతుల కేన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్సఅందించడం ద్వారా నయం చేయవచ్చని డబ్ల్యుహెచ్‌ఓ వెల్లడించింది. కేన్సర్ అనేది ఏ వయస్సు వారికైనా రావచ్చు. ఆడవారికి, మగవారికి కూడా రావచ్చు. శరీరంలో నోరు, గొంతు, ఎముకలు, రొమ్ము, చర్మం మున్నగు ఏ భాగానికి అయినా రావచ్చు. శరీరంలో ఏదైనా అవయవానికి కేన్సర్ సోకితే తొలిదశలో లక్షణాలు అంతగా కనిపించవు. వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి దీని నిర్ధరణ పరీక్షలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని రకాల కేన్సర్లనూ ఒకే విధమైన పరీక్షతో తెలుసుకోవడం సాధ్యంకాదు. కేన్సర్ అంటువ్యాధి కాదు. అలాగే వంశపారంపర్యంగా వచ్చే అవకాశం కూడా తక్కువే. అయితే రొమ్ము, థైరాయిడ్, పెద్దపేగు, పాంక్రియాస్ కేన్సర్లు జన్యుపరంగా సంక్రమిస్తాయి. కుటుంబంలో ఎవరికైనా ఈ కేన్సర్లు వస్తే వచ్చే ప్రమాదం ఉంది. కేన్సర్లను తొలిదశలో గుర్తించకపోతే ఇతర భాగాలకూ వ్యాపించి, చికిత్సకు సైతం ఏమాత్రం తగ్గుముఖం పట్టవు. కాబట్టి దీనిపై అవగాహనతో ఎదుర్కోవాలి. కేన్సర్‌కు కారణాల్లో ఆధునిక జీవన శైలి ప్రధానమైంది. మద్యం, పొగతాగడం, ఆహార పదార్థాల్లో రంగులు వినియోగం, రసాయనాలు వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు,




నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

కాలుష్యం, క్రిమిసంహారకాలు, చికిత్సలో భాగంగా లేదా ప్రమాదవశాత్తు రేడియేషన్‌కు గురికావడం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు, ఇవన్నీ కేన్సర్‌కు కారకాలు. కొన్ని రకాల కేన్సర్లను రాకుండా వ్యాక్సిన్ వేసుకోవచ్చు. వాటిలో గర్భాశయ ముఖద్వారా కేన్సర్‌కు ప్రధాన కారణం హెచ్‌పివి వైరస్. కాబట్టి దీనికి వ్యాక్సిన్ వేసుకుని నివారించవచ్చు. 9ఏళ్ల పైబడిన బాలిక నుంచి 40ఏళ్ల మహిళల వరకు ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చు. అలాగే అండాశయం, గొంతు కేన్సర్ రాకుండా కూడా ఇది అడ్డుకుంటుంది. కేన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. కేన్సర్‌ను తొలిదశలోనే గుర్తించడం, దానికి ఇతర అవయవాలకు విస్తరించే గుణం ఉందా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా దీనిపైనే ఆధారపడి ఉంటాయి. కేన్సర్‌ను జయించడం, త్వరగా గుర్తించడంతోపాటు ఆ కణితుల పరిమాణం, దశ, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం. కేన్సర్‌కు వయసుతో సంబంధం లేదు. అన్ని వయసుల వారూ దీనిబారిన పడే అవకాశాలు మెండుగా ఉంటాయి. కానీ చిన్నపిల్లల్లో వచ్చే కేన్సర్లను చాలా వరకు పూర్తిగా నయం చేయగలిగినవే. అయితే వయస్సు పెరిగే కొద్దీ కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ఈ సమయంలో వచ్చే కేన్సర్ల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే కేన్సర్ చికిత్సను కూడా వయస్సును బట్టి నిర్ధారిస్తారు. కేన్సర్ కణాలను నిర్వీర్యం చేయడానికి కీమోథెరపీ, రేడియో థెరపీలతోపాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీహోల్ సర్జరీలు కూడా నేడు అందుబాటులో ఉన్నాయి. సర్జరీ తర్వాత రేడియో, కీమో, హార్మోన్ థెరపీ లాంటివి చేసినా, లేక థెరపీల తర్వాత సర్జరీచేసినా చికిత్స అంతటితో అయిపోయిందని భావించరాదు. క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి. కేన్సర్‌కణం శరీరంలో ఎక్కడుందనే విషయం తెలుసుకోవడం కష్టం. ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటేదానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. ప్రభుత్వాలు చర్యలలో భాగంగా పొగాకు వాడకంపై యుద్ధం ప్రకటించడం, సిగరెట్ తయారీ కంపెనీలు వ్యాపార ప్రకటనలు ఇవ్వడాన్ని నిషేధించాయి. అదేవిధంగా బీడీకట్టల మీద పుర్రె గుర్తు ముద్రణతో కేన్సర్ భయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లగలిగారు. మత్తుపానీయ ప్రకటనల మీద నిషేధం తీసుకు వచ్చారు. మనదేశంలో నోటికేన్సర్ కేసులు అధికంగా నమోదవడానికి కారణం గుట్కా వాడకమే. భారతదేశంలో 80 శాతం మందికి కేన్సర్ ముందుగా గుర్తుపట్టలేకపోతున్నారు. కేన్సర్‌పై అవగాహన పెరగాలి. లేటు వయస్సు వారికి ఎక్కువగా కేన్సర్ వస్తున్నది. కేన్సర్ కష్టనష్టాల గురించి ప్రజలకు తెలియచేసి అవగాహన కల్పించాలి. కేన్సర్ వ్యాధిని నయం చేయడానికి శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీ అవసరం. ఆరోగ్యపు అలవాట్లను, ఆహారపు అలవాట్లను 30 నుంచి 40 ఏళ్ల వయస్సు నుంచే ప్రారంభించాలి. తొలిదశలోనే కేన్సరును గుర్తించి చికిత్స పొందాలి. ధూమపానం, సురాపానం, గుట్కా, జర్దాకిల్లీలు మానాలి. పండ్లు, కూరగాయలు పీచు పదార్థం ఎక్కువగానూ, కొవ్వు తక్కువగానూ ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. కేన్సరు బారి నుండి శరీరాన్ని రక్షించుకోవాలి. స్క్రీనింగ్ పరీక్షలు జరపాలి. ●

# జమ్ముకాశ్మీర్‌లో 37 ప్రాంతాల్లో సిబిఐ సోదాలు

**శ్రీనగర్, ఫిబ్రవరి 3:** జమ్ముకాశ్మీర్‌లో నియామకాల పరీక్షల్లో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేపట్టిన సిబిఐ బృందాలు శుక్రవారం ఏకంగా 37 ప్రాంతాల్లో తనిఖీలుచేసాయి. ఆర్థికశాఖపరిధిలో అకౌంట్స్ అసిస్టెంట్ల నియామకానికి సంబంధించి జరిగిన పరీక్షల్లో అనేకఅవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు రావడంతో కేంద్రపాలితప్రాంతం అయిన జమ్ముకాశ్మీర్‌లో సిబిఐ దర్యాప్తునకు లెఫ్టినెంట్ గవర్నర్ సిఫారసుచేసారు. దీనితో ఇపుడు మొత్తం ఈ వ్యవహారాలపై సిబిఐ దర్యాప్తును ముమ్మరంచేసింది. గత ఏడాది మార్చి 16వ తేదీ ఈ పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షల్లో కీలకంగా వ్యవహరించిన మధ్యవర్తులు, ఇతర నిందులపై 30 ప్రాంతాల్లో జమ్ము, ఆరెస్‌పురల్లోను, కరన్‌బంగ్, ఇతర అనేక ప్రాంతాల్లో శుక్రవారం ఉదయంనుంచి సోదాలు ముమ్మరంచేసారు. అలాగే ఇతర జిల్లాలయిన



ఉధంపూర్, రాజౌరి, రైజీ, దోడా ప్రాంతాల్లోకూడా సిబిఐ సోదాలునిర్వహించింది. ఎంపికప్రక్రియలో ఈ మధ్యవర్తులు అనేకమంది అభ్యర్థులకు సహకరించారని అందువల్లనే వీరందరిపైని నిఘా పెంచినట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబరులోనే సిబిఐ కేసునమోదుచేసింది. జమ్ముకాశ్మీర్ సర్వీసెస్ సెలక్షన్‌బోర్డు ఆధ్వర్యంలోజరిగిన ఈపరీక్షల్లో అనేకఅవకతవకలు వెల్లువెత్తడంతో వాటిపైనే సిబిఐ ప్రధానంగా ఫోకస్‌పెట్టింది. మొత్తం 20 మందిపై ఈకేసునమోదుచేసింది. జెకెఎస్‌ఎస్‌బి మాజీ సభ్యుడు నీలమ్ ఖజూరియా, సెక్షన్ అధికారి అంచు రైనా, కర్నయిల్‌సింగ్ బిఎస్‌ఎఫ్ ఫ్రాంటియర్ కేంద్ర కార్యాలయంలోసింగ్ అప్పట్లో మెడికల్ అధికారిగాపనిచేసారు. జెకె ఎస్ఐ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్ కుంభకోణం కేసులో కూడా ఆయన నిందితుడుగా ఉన్నాడు. ఇపుడు అకౌంట్స్ అసిస్టెంట్‌పరీక్షలను గత ఏడాది మార్చి 6వ తేదీనిర్వహించారు. ఏప్రిల్ 21వ తేదీ వాటిఫలితాలనుప్రకటించారు. జమ్ము, కతువా, రైజీ జిల్లాల అభ్యర్థులకు ఎక్కువ పర్సంటేజీ వచ్చింది. దీనితో పేపర్‌లీక్, ఇతర అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పరీక్షల్లో కూడా మాల్‌ప్రాక్టీస్ జరిగిందని ఇందుపై రాష్ట్రప్రభుత్వం ఒక విచారణకమిటీని కూడా నియమించిందన్నారు.


బెంగళూరుకేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రైవేటు కంపెనీలో జెకెఎస్‌ఎస్‌బి కుమ్మక్కయిందని విచారణకమిటీ నివేదిక ఇచ్చింది. ఈ అవకతవకలు జరిగాయన్న నివేదికలతో సిబిఐ గత ఏడాది నవంబరు 28వ తేదీ కేసునమోదుచేసింది. జెకెఎస్‌ఎస్‌బి నిబంధనలు ఉల్లంఘించిందని, బెంగళూరు కేంద్రంగా ఉన్న ప్రైవేటు కంపెనీకి ప్రశ్నాపత్రాలు సెట్‌చేసే బాధ్యతలు అప్పగించడం నిబంధనలకు విరుద్ధమని సిబిఐభావించింది.

# బిబిసి డాక్యుమెంటరీని నిషేధించడంపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ప్రధాని నరేంద్ర మోడీపై ఆరోపణలున్నట్లు భావిస్తున్న బిబిసి డాక్యుమెంటరీపై నిషేధం విధించడంపై వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీస్ జారీ చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లు జరిగిన సమయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న మోడీపై బిబిసి డాక్యుమెంటరీలో విమర్శ లుండటం వివాదాస్పదంగా మారింది. దాంతో, ఆ డాక్యుమెంటరీపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఆ నిషేధాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది బిబిసి డాక్యుమెంటరీని చూస్తున్న పౌరులను ప్రభుత్వం అరెస్ట్ చేస్తోందని, దానిపై నిషేధం విధించడం భావప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమని పేర్కొంటూ సీనియర్ జర్నలిస్ట్ ఎన్.రామ్, టిఎంసి ఎంపి మహువా మెయిత్రా, న్యాయవాదులు ప్రశాంత్‌భూషణ్, ఎంఎల్ శర్మ సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్రంతోపాటు మరికొందరికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ వరకెల్లా ఆ డాక్యుమెంటరీపై విధించిన నిషేధానికి సంబంధించిన ఒరిజినల్ రికార్డులను సమర్పించాలని స్పష్టం చేసింది. ' ఇండియా ద మోడీ క్వశ్చన్ ' పేరుతో బిబిసి రూపొందించిన డాక్యుమెంట్‌ను యూట్యూబ్, ట్విట్టర్‌లాంటి సామాజిక మాధ్యమాలు నెటిజన్లకు అందు బాటులో ఉంచా యి. దాంతో, ఆ లింకులను వెంటనే తొలగించా లని ఆయా సామాజిక మాధ్యమాలను జనవరి 21న కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

# బాల్య వివాహాలపై ఉక్కుపాదం.. ఏకంగా 18 వందల మంది అరెస్టు!



**డిస్పూర్, ఫిబ్రవరి 3:** బాల్యవివాహాలపై ఉక్కుపాదం మోపింది అస్సోం ప్రభుత్వం. ఈ బాల్యవివాహాలను పూర్తిగా అణచివేయాలని అస్సోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ పిలుపునిచ్చారు. ఈ విషయంలో పోలీసులు ఓపికతో వ్యవహరించొద్దని చెప్పారు. జీరో టోలరెన్సే లక్ష్యంగా ఈ బాల్యవివాహాలకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు ఈ విషయమై అస్సోంవ్యాప్తంగా సుమారు 1800 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి బిస్వా ట్విట్టర్‌లో "బాల్య వివాహాలను అంతం చేయాలనే సంకల్పంలో అస్సోం ప్రభుత్వం చాలా దృఢంగా ఉంది. రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉందని అందుకు అందరూ సహకరించాల్సిందిగా కోరుతున్నా. ఈ పక్షం రోజుల్లోనే అస్సోంలో దాదాపు 4వేల కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి 3 నుంచి ఆ కేసులపై చర్యలు తీసుకుంటాం"అని చెప్పారు. ఈ బాల్య వివాహాల విషయంలో నిందితుల పట్ల దయాదాక్షిణ్యాలు చూపించవద్దని నొక్కి చెప్పారు. దీనిపై యుద్ధం సెక్యులర్‌గా ఉంటుందని, ఏ ఒక్క వర్గాన్ని లక్ష్యంగా చేసుకోబోమని వెల్లడించారు. అంతేకాకుండా ఈ విషయాలను ప్రోత్సహించే మత పెద్దలు, పురోహితులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదీగాక అస్సోం మంత్రి వర్గం 14యేళ్లలోపు పిల్లలను పెళ్లి చేసుకున్న వ్యక్తులపై పోస్కో చట్టం, బాల్య వివాహాల చట్టం కింద అభియోగాలు మోపి అరెస్టు చేయాలని అస్సోం మంత్రి వర్గం గట్టిగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి ఈ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వాస్తవానికి అస్సోంలో మాతా, శిశు మరణాల రేటు ఎక్కువగా ఉంది. దీనికి బాల్యవివాహాలు ప్రధాన కారణం. అదీగాక రాష్ట్రంలో సగటున 31శాతం మందికి చిన్న వయసులోనే వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం.

# అమెరికా అణు స్థావరంపై చైనా నిఘా బెలూన్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** అమెరికాలోని అణు స్థావరంపై చైనా వదిలిన హై అల్టిట్యూడ్ నిఘా బెలూన్‌ను గుర్తించారు. ఈ విషయాన్ని పెంటగాన్ స్వయంగా వెల్లడించింది. ఈ బెలూన్‌ను అమెరికా నిఘా వర్గాలు కొంతకాలంగా గమనిస్తున్నాయి. వాణిజ్య విమానాలు ప్రయాణించే ఎత్తుకన్నా పై గగనతలంలో అది ప్రయాణించడాన్ని గుర్తించారు. ఉత్తర అమెరికా గగనతలంపై దానిని గుర్తించినట్లు పెంటగాన్ ప్రతినిధి పాట్రిక్ రైడర్ తెలిపారు. దానిని కూల్చేస్తే శకలాలు ప్రజలపై పడే అవకాశమున్నదని సీనియర్ అధికారులు అధ్యక్షుడు జోబైడెన్‌కు సూచించారు. ఈ బెలూన్ అమెరికాలోని అత్యంత కీలక ప్రదేశాల మీదుగా ఎగురుతోందని రక్షణశాఖ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, దీనిద్వారా తమ రహస్యాలు లీక్ కాకపోవచ్చని కూడా ఆ వర్గాలు తెలిపాయి. బుధవారం ఈ బెలూన్‌ను మోంటానా రాష్ట్ర గగనతలంపై గర్తించారు. ఆ తర్వాత అది కెనడా మీదుగా అలస్కా గగనతలంపై ఎగిరింది. వైట్‌హౌస్ నుంచి ఆదేశాలు రాగానే దానిని కూల్చేందుకు ఇప్పటికే ఎఫ్ 22సహా ఇతర ఫైటర్ జెట్లను సిద్ధం చేశారు. అమెరికాలోని మూడు భగర్భ అణు క్షిపణి స్థావరాల్లో మోంటానా ఒకటి. అక్కడే మాల్మ్‌స్ట్రోమ్ వైమానిక స్థావరం కూడా ఉంది. ఈ నిఘా బెలూన్ దానిపై ఎగిరి ఉంటుందని భావిస్తున్నామని అమెరికా రక్షణశాఖ పేర్కొన్నది.



# విశ్వనాథ్ సినీ ప్రపంచంలోనే ఒక దిగ్గజం : ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ మృతి పట్ల ప్రధాని మోడీ విచారాన్ని వ్యక్తం చేశారు. సినీ ప్రపంచంలో విశ్వనాథ్ ఒక దిగ్గజమని కొనియాడారు. సృజనాత్మక దర్శకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా సినీ లోకంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. వివిధ ఇతివృత్తాలతో తీసిన ఆయన సినిమాలు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించాయని చెప్పారు. ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని అన్నారు. ఈ మేరకు మోడీ తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ట్వీట్ చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 99

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,122

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 99 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,122కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,617 మంది కోలుకోగా 1764 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,741కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,172కి చేరగా,79,88,678 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,778కి చేరింది.అందులో 67,57,006మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,965 చేరింది.అందులో 40,32,523మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు.

# గగనతలంలో ఇంజిన్‌లో మంటలు

**అబుదాబీ, ఫిబ్రవరి 3:** అబుదాబీ నుంచి భారత్‌కు వస్తున్న ఓ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఇంజిన్‌లో మంటలు రావడంతో అప్రమత్తమైన ఫైలట్ వెంటనే విమానాన్ని వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం ఉదయం అబుదాబీ నుంచి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం కాలికట్ (కోజికోడ్) బయల్దేరింది. అయితే టేకాఫ్ అయి విమానం 1000 అడుగుల ఎత్తులో ఉండగా ఒక ఇంజిన్‌లో సాంకేతిక సమస్య ఏర్పడి మంటలు చెలరేగాయి. దీన్ని గుర్తించి ఫైలట్ వెంటనే విమానాన్ని అబుదాబీ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు డిజిసిఎ వెల్లడించింది. ఘటన సమయంలో విమానంలో 184 మంది ప్రయాణికులున్నారు.

# నిర్మలమ్మ బడ్జెట్‌ను మెచ్చుకున్న తాలిబన్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్లు మెచ్చుకుంటున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ బాగుందని అంటున్నారు. ఈ బడ్జెట్‌లో ఆఫ్ఘనిస్థాన్‌కు సాయం ప్రకటించడాన్ని తాలిబన్ పాలకులు స్వాగతించారు. భారత ప్రభుత్వ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం తాలిబన్ ప్రతినిధి సుహైల్ షాహీన్ మాట్లాడారు. అఫ్ఘనిస్థాన్ అభివృద్ధికి భారత ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నట్లు షాహీన్ చెప్పారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. బుధవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆఫ్ఘనిస్థాన్ అభివృద్ధికి రూ.200 కోట్ల సాయం ప్రకటించారు. అఫ్ఘనిస్థాన్ ప్రజలను ఆదుకునేందుకు, అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భారత ప్రభుత్వం తరఫున సాయంగా ఈ మొత్తాన్ని అందించనున్నట్లు మంత్రి తెలిపారు. కాగా 2021లో అఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్న విషయం విదితమే. ప్రస్తుతం ఆ దేశాన్ని తాలిబన్ ప్రభుత్వమే పాలిస్తోంది. ఈ ఆక్రమణ తర్వాత ప్రపంచ దేశాల నుంచి అఫ్ఘనిస్థాన్‌కు సాయం నిలిచిపోయింది. ఐక్యరాజ్య సమితితో పాటు పలు దేశాలు చేపట్టిన ప్రాజెక్టులు అర్ధాంతంగా నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం కూడా అఫ్ఘనిస్థాన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. తాలిబన్ల ఆక్రమణ కారణంగా నిలిచిన ఆయా ప్రాజెక్టులు మళ్లీ మొదలుపెడితే భారత్, అఫ్ఘన్ దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని తాలిబన్ ప్రతినిధి ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య పరస్పరం నమ్మకం, విశ్వాసం పెంపొందుతయని పేర్కొన్నారు.

# ఒక్క దెబ్బకు రెండు పిట్టలు

## చైనా.. భారత్‌ల పట్ల అమెరికా వ్యూహం: గ్లోబల్ టైమ్స్

**బీజింగ్, ఫిబ్రవరి 3:** ఒక్క దెబ్బకు రెండు పిట్టల్ని కొట్టాలన్నది అమెరికా వ్యూహమని చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ ఓ కథనంలో విశ్లేషించింది. భారత్‌ను తన మిత్ర దేశంగా చేసుకోవడం ద్వారా తన ప్రయోజనాలను సాధించగలనని అమెరికా యోచిస్తున్నదని ఆ కథనంలో పేర్కొన్నారు. భారత్‌ను తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవడం ద్వారా చైనా వృద్ధిని దెబ్బతీయవచ్చునన్నది అమెరికా వ్యూహమని పేర్కొంది. భారత్..అమెరికాల మధ్య అత్యంత కీలకమైనదిగా భావిస్తున్న ఐసిఇటి (ఇనీషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ)పైనా ఆ కథనంలో విమర్శలు గుప్పించింది. అయితే, అమెరికాకు భారత్ వంతపాడే అవకాశాలు తక్కువని కూడా ఆ కథనంలో పేర్కొన్నారు. భారత్ అలీన విధానం అనుసరించే దేశమని గ్లోబల్ టైమ్స్ గుర్తు చేసింది. అంతర్జాతీయ నిపుణులు కూడా అమెరికాను ఒకింత దూరంగా ఉంచి చైనాతో సహకార దృక్పథంతో వ్యవహరించాలని భారత్‌కు సూచిస్తున్నారని పేర్కొంది. ఈ రెండు దేశాల పరిస్థితుల్లో పోలికలున్నందున ప్రాంతీయ ఆర్థిక వృద్ధిలో కలిసి పని చేయడం శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారని తెలిపింది.

# పంజాబ్ సరిహద్దుల్లో పాక్‌డ్రోన్ కూల్చివేత



**అమృత్‌సర్, ఫిబ్రవరి 3:** భారత్‌లోకి పాకిస్తాన్‌వైపు చొరబడుతున్న ఒక డ్రోన్‌ఖు పంజాబ్‌పోలీసులు సరిహద్దు గస్తీ బృందాలు నేలకూల్చాయి. సరిహద్దుభద్రతా దళం సిబ్బంది పాక్‌మీదుగా ఒక డ్రోన్ వస్తున్నట్లు గుర్తించారు. తెల్లవారుఝామున 2.30 గంటలకు అమృత్‌సర్ సెక్టార్‌లోని రేర్‌కక్కర్ పోస్టువద్ద ఈ డ్రోన్‌ను గుర్తించారు. సరిహద్దుపరిశీలన పోస్టు వద్దకు వచ్చీరావడంతోనే బిఎస్‌ఎఫ్ జవాన్లు అప్రమత్తం అయ్యారు. నిషేధిత మత్తు ఉత్పత్తులతో ఉన్న ఒక ప్యాకెట్‌ఖు ఈడ్రోన్‌నుంచి సిబ్బంది స్వాధీనంచేసుకున్నారు. సరిహద్దు కంచె, జీరోలైన్ మధ్యలో ఈ డ్రోన్ కుప్పకూలింది. అంతకుముందురోజు కూడా బిఎస్‌ఎఫ్‌సిబ్బంది డ్రోన్ కదలికలను గుర్తించారు. ముంబేకే గ్రామంలో ఫాజిల్కా జిల్లాలో ఈ డ్రోన్లు సంచరిస్తున్నట్లు గుర్తించి నిఘా పెంచారు. ఈ డ్రోన్‌నుంచి 2.622 కిలోల గంజాయిని స్వాధీనంచేసుకున్నారు. డ్రోన్‌ను తుపాకులతో పేల్చి కూల్చివేసారు. ఈనెల ఒకటవ తేదీ కూడా రాత్రి వేళల్లో బిఎస్‌ఎఫ్ సిబ్బంది సరిహద్దుల్లో కొంత శబ్దాలు వస్తున్నట్లు గుర్తించారు. అలాగే ఎర్రటి లైటు వెలుగుతూ ఆరుతూ కనిపించింది. దీన్నిబట్టి ఒక డ్రోన్ పాకిస్థాన్‌వైపునుంచి వస్తున్నట్లు అనుమానించారు. ఫాజిల్లా జిల్లాలోనిముంబేకె గ్రామానికి సరిహద్దులో ఈ డ్రోన్ రావడం గుర్తించి వెంటనే అప్రమత్తం అయ్యారు. డ్రోన్‌నుంచి 2.622 కిలోల గంజాయిని పట్టుకోవడంతోపాటు పరిసరప్రాంతాల్లోతనిఖీల్లో మరో 2.612 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్నారు. మొత్తంగా బరువు 5.234 కిలోలు ఉంది. రెండు బ్లింకర్ పరికరాలు కూడా కనిపించాయి. వీటికి రెండు బ్యాటరీలను కూడా అమర్చి తాము వస్తున్నట్లు ఎదుటి వ్యక్తులకు సంకేతాలిచ్చేందుకు వినియోగించారని దర్యాప్తు అధికారులు చెపుతున్నారు.



# వీఐటీలో కరుణానిధి హాస్టల్, పెరల్ రీసెర్చ్ పార్క్ ప్రారంభించిన సిఎం స్టాలిన్

**చెన్నై, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వేలూరులోని' వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' (వీఐటీ) ప్రాంగణంలో నిర్మించిన కరుణానిధి హాస్టల్, పెరల్ రీసెర్చ్ పార్క్‌లను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.స్టాలిన్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ నేటి యువత విద్య, జ్ఞానం, ఆలోచనా సామర్థ్యం, విశిష్ట నైపుణ్యాలతో అత్యుత్తమ వ్యక్తులుగా ఎదగడానికి ఇలాంటి పరిశోధానా పార్కులు, కళాశాలలు, హాస్టళ్లు ఎంతో అవసరమని సీఎం తెలిపారు. విద్యా రంగంలో పరిశోధనలకు పెద్దపీట వేస్తామని, పరిశోధనలే కొత్త ఆవిష్కరణలకు ప్రాణం పోస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వేలూరును క్యాపిటల్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. వీఐటీ దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని అభినందించారు. అంత గొప్ప యూనివర్సిటీలో తన తండ్రి కరుణానిధి పేరుతో హాస్టల్ బ్లాక్ నిర్మించడం గర్వించదగ్గ విషయమన్నారు. తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కురుణానిధితో వీఐటీ వ్యవస్థాపకుడు డాక్టర్ విశ్వనాథన్‌కు చిరకాల బంధముందని గుర్తు చేసుకున్నారు. 1986లో 180 మంది విద్యార్థులతో ప్రారంభమైన వీఐటీ నేను 80 వేల మందికి విద్య అందిస్తుండటం సామాన్యమైన వషయం కాదన్నారు. భారతదేశానికి మార్గనిర్దేశం చేయగలిగేలా తమ పాలన పురోగతిలో ఉందని, ఈ విషయం గ్రహించిన అనేకమంది పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టేందుకు రాష్టానికి వస్తున్నారన్నారు. కార్యక్రమంలో వీఐటీ ఛాన్సలర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ తమ యూనివర్శిటీకి వచ్చిన తొలి ముఖ్యమంత్రి కరుణానిధి కాగా, రెండో ముఖ్యమంత్రి ఆయన తనయుడు స్టాలిన్ కావడం విశేషమన్నారు. వీఐటీ అభ్యున్నతిలో కరుణానిధి పాత్ర ఉందని శ్లాఘించారు. కార్యక్రమంలో టీఎన్ సీనియర్ మంత్రులు పొన్ముడి, దురైమురుగన్, వీఐటీ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, జీవీ సెల్వం, వైస్ ఛాన్సలర్ రాంబాబు, ప్రొ వైస్ ఛాన్సలర్ పార్థసారధి పాల్గొన్నారు

# కొలీజియం సిఫారసులపై త్వరలోనే సుప్రీంకోర్టు జడ్జిల నియామకాలు : ఏజి ఆర్.వెంకటరమణి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ఐదుగురు హైకోర్టు న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ 2022 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు త్వరలోనే క్లియరెన్స్ ఇవ్వనున్నట్లు భారత అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి తెలిపారు. శుక్రవారం ఈ అంశంపై విచారించిన జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ ఎఎస్ ఓకలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ' డిసెంబర్‌లో ఐదు పేర్లు ప్రతిపాదించాం. ఇప్పుడు మనం ఫిబ్రవరిలో ఉన్నాం' అని ఎజిని ఉద్దేశిస్తూ జస్టిస్ కౌల్ అన్నారు. అందుకు ఎజి సమాధానమిస్తూ.. ఈ సాయంత్రమే రాష్ట్రపతి ఆమోదానికి వారి నియామక పత్రాలను పంపిస్తున్నాం. ఆదివారం వాటిని జారీ చేస్తామని తెలిపారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 13కు వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. న్యాయమూర్తుల నియామకాలపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కాలవ్యవధిని పాటించడంలేదని బెంగళూర్ అడ్వకేట్స్ అసోసియేషన్ వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవులకు కొలీజియం సిఫారసు చేసినవారిలో రాజస్థాన్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ పంకజ్ మిత్తల్, పాట్నా హైకోర్టు చీఫ్‌జస్టిస్ సంజయ్‌కరోల్, మణిపూర్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ పివి సంజయ్‌కుమార్, పాట్నా హైకోర్టు జడ్జి అహ్సానుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు జడ్జి మనోజ్ మిశ్రా ఉన్నారు. సుప్రీంకోర్టులో ఉండాల్సిన న్యాయమూర్తుల సంఖ్య 34. కాగా, ఏడు ఖాళీలున్నాయి. త్వరలో ఐదుగురి సిఫారసుపై క్లియరెన్స్ ఇస్తామని ఎజి తెలిపారు. మరో ఇద్దరి పేర్లను కూడా కొలీజియం ఈ యేడాది జనవరి 31న కేంద్రానికి సిఫారసు చేసింది.

# 13.9 వేల కోట్ల క్రిప్టో కరెన్సీని దోచిన ఉత్తరకొరియా హ్యాకర్లు



**సియోల్, ఫిబ్రవరి 3:** బ్లాక్‌చైన్ టెక్నాలజీతో నడిపించే క్రిప్టో ఎక్స్ఛేంజ్‌ల్లోకి చొరబడ్తూ ఉత్తర కొరియా హ్యాకర్లు వేల కోట్ల చోరీకి పాల్పడుతున్నారు. గతేడాది హ్యాకింగ్ ద్వారా 1.7 బిలియన్ డాలర్ల(రూ.13.9 వేల కోట్లు) కొల్లగొట్టినట్లు డిజిటల్ కరెన్సీ లావాదేవీల విశ్లేషణా సంస్థ చైన్ ఎనాలసిస్ తెలిపింది. అంతకుముందు యేడాది దోచిన మొత్తం 429 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది నాలుగు రెట్లు అధికమని పేర్కొంది. ప్రపంచం మొత్తమ్మీద గతేడాది 3.8 బిలియన్ డాలర్ల క్రిప్టో కరెన్సీని హ్యాకర్లు దోచేయగా..అందులో 44 శాతం ఉత్తరకొరియా హ్యాకర్ల చేతివాటమేనని చైన్ ఎనాలసిస్ తెలిపింది. చైనా, నాన్..ఫంగిబుల్ టోకెన్స్ బ్రోకర్ల ద్వారా ఈ హ్యాకర్లు క్రిప్టోలను దోచుకున్నట్లు చైన్ ఎనాలసిస్ తెలిపింది. క్రిప్టో కరెన్సీని హ్యాకర్ల ద్వారా దోచేసి, ఆ సొమ్మును తన అణ్వాయుధ ప్రయోగాలకు ఉత్తరకొరియా ప్రభుత్వం వినియోగిస్తున్నదని పరిశీలకులు చెబుతున్నారు. గతేడాది హారిజన్ బ్రిడ్జ్ అనే బ్లాక్‌చైన్ నెట్‌వర్క్‌లో 100 మిలియన్ డాలర్ల విలువైన క్రిప్టోలు చోరీకి గురయ్యాయి. అది ఉత్తరకొరియాకు చెందిన లాజరస్ గ్రూప్ పనేనని అమెరికాకు చెందిన ఎఫ్‌బిఐ నిర్ధారించింది. ఉత్తరకొరియాకు డాలర్లు చేరకుండా అమెరికా ఆంక్షలు విధిస్తోంది.

దాంతో, కిమ్ ప్రభుత్వం క్రిప్టో కరెన్సీని చోరీ చేసి వినియోగిస్తోంది.

# ప్రపంచాన్ని వదలని మాయదారి వైరస్

## 67.58 కోట్లకుపెరిగిన బాధితులు

## 67.68 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 3:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లు ఇప్పటికీ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.58 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 67.68 లక్షలమందిచనిపోయారమరో 41,824 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.06 లక్షలమందిచనిపోయారు. మరో 6527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.98 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.35కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.99 లక్షలమంది చనిపోయారు. మరో 8572 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.87 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.29 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.30 లక్షలమంది చనిపోయారు.

# జమ్ముకాశ్మీర్ దోడాలో ఇళ్లకు బీటలు జోషిమఠ్ తరహాలోనే 50 ఇళ్లవద్ద కుంగిన భూమి

**దోడా:(జమ్ముకాశ్మీర్), ఫిబ్రవరి 3:** జోషిమఠ్‌తరహా భారీ సమస్యలు జమ్ముకాశ్మీర్‌లోని దోడా జిల్లాలో కూడా సంభవించాయి. గ్రామంలోని సుమారు 20 ఇళ్లతోపాటు ఒక మసీదుకు కూడా పెద్దపెద్ద బీటలు వారినట్లు స్థానికులు నివాసితులు గుర్తించారు. అంతేకాకుండా 20కిపైగా ఇళ్లు కుంగిపోతుండటం గుర్తించారు. ఇక్కడి కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని నిపుణులు ఈగ్రామానికి పంపించి విచారణజరిపించాలని నిర్ణయించారు. అలాగే భూసారపరీక్ష లను కూడా నిర్వహించడంతోపాటు బీటలు వారిన భవనాలను కూడా తనిఖీలు చేపట్టారు. దోడా డిప్యూటి కమిషనర్ విశేష్ మహాజన్‌మాట్లాడుతూ ప్రజలకు భద్రత కల్పించే అన్నిరకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 50ఇళ్లు నాయిబస్తీ ప్రమాదంలోఉన్నాయని, తాత్రి మున్సిపల్‌ప్రాంతంలో ఈఇళ్లు ఉన్నట్లు ఆయన చెప్పారు. తాత్రి సబ్‌డివిజనల్‌మేజిస్ట్రేట్ అథర్ అమిన్‌మాట్లాడుతూ దెబ్బతిన్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని భూమి కుంగిపోతుండటంవల్లనే ఈపరిస్థితి ఎదురయిందని, సమగ్ర దర్యాప్తు, పరిశీలనచేయిస్తున్నట్లు చెప్పారు. రోడ్లనిర్మాణంతోపాటు నీరు ఇంకిపోతుండటం వంటివికూడా ఈ భూసారం తగ్గడానికి కారణం అయింది. అందువల్లనే కొండప్రాంతంలోకూడా భూమి కుంగుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణజరిగిందని వివరించారు.



# ప్రభుత్వ జూ. కాలేజీల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి

- 1వ తేదీ నుంచే అమలు
- హాజరు ఆధారంగానే వేతనాలు మంజూరు
- ఆదేశాలిచ్చిన ఇంటర్ విద్య కమిషనర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫిబ్రవరి 1 నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ అటెండెన్స్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈ ఆదేశాలను జారీ చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్ట్, గెస్ట్, ఎంటీఎస్, పార్ట్‌టైమ్, ఔట్‌సోర్సింగ్ ఫ్యాకల్టీతోపాటు సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఆదేశాలోలన స్పష్టం చేశారు. ఉదయం వచ్చినపుడు వేసిన పంచింగ్‌కు తిరిగి సాయంత్రం వెళ్లేటప్పుడు వేసే పంచింగ్‌కు మధ్యాహ్నం 6 గంటల సమయం ఉండాలని.. అలా ఉంటేనే ఒక రోజుగా పరిగణిస్తారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. పంచింగ్‌కు మధ్య 3 గంటల సమయం ఉంటే ఒక పూటగా పరిగణిస్తామని.. 3 గంటల కంటే తక్కువ సమయం ఉంటే.. ఆ రోజు గైర్హాజరుగా పరిగణిస్తామని ఉత్తర్వులో స్పష్టం చేశారు. వీటిని ఫిబ్రవరి 1 నుంచి అమలు చేయాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. రాష్ట్రంలోని 408 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1.87 లక్షల మంది ఉన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలోలన రెగ్యులర్ జూనియర్ లెక్చరర్లు సుమారు 750 మంది ఉండగా.. కాంట్రాక్ట్ లెక్చరర్లు 3500 మంది.. గెస్టు ఫ్యాకల్టీ 900 మంది ఉంటారు. వీరు కాకుండా ఎంటీఎస్, ఫార్ట్‌టైమ్ లెక్చరర్లు సుమారు 200 నుంచి 300 వరకు ఉంటారు. బోధనేతర సిబ్బంది సుమారు 1500 మంది వరకు ఉంటారు. వీరందరూ కూడా బయో మెట్రిక్‌న అటెండెన్స్‌ను అమలు చేయాలని.. తద్వారా వారి హాజరు ద్వారా వారికి వేతనాలు.. గౌరవ వేతనాలను లెక్క కట్టడానికి ఉపయోగపడుతుందని ఆదేశాల్లో నవీన్ మిత్తల్ పేర్కొన్నారు.

## ‘ఎందుకు రావట్లేదు?’: మంత్రి కెటిఆర్
## ‘పిలిస్తే కదా వచ్చేది’ : ఎమ్మెల్యే ఈటల
### అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ముందు ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. బిజెపి ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, రాజాసింగ్ వద్దకు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యే కంగా వచ్చి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారి మధ్య సంభాషణ జరిగింది. హుజురాబాద్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఎందుకు పాల్గొనలేదని ఈటలను మంత్రి కెటిఆర్ ప్రశ్నించినట్లు తెలిసింది. పిలిస్తే కదా హాజరయ్యేది అంటూ ఆయన సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలు ప్రజల్లోకి వెళ్లే ప్రాక్టీస్ సరిగా లేదని మంత్రి కెటిఆర్‌కు ఈటల హితవు పలికారు. వారి మధ్య సంభాషణ జరుగుతుండగానే సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అక్కడికి వెళ్లారు. తనను సైతం అధికారిక కార్యక్రమాలకు పిలవడం లేదని ఆయన ప్రస్తావించారు. మళ్లీ ఈటల కలుగజేసుకుని కనీసం కలెక్టర్ నుంచైనా ఆహ్వానం ఉం డాలన్నారు. ఆయన వ్యాఖ్యలకు మంత్రి కెటిఆర్ నవ్వి ఊరుకున్నారు. ఆ తర్వాత రాజాసింగ్, కెటిఆర్ మధ్య కూడా సరదా సంభాషణ జరిగింది. కాషాయరంగు చొక్కా వేసుకొచ్చిన రాజాసింగ్‌ను ఉద్దేశించి మాట్లాడారు. రంగు చొక్కా భవిష్యత్‌లో మీరూ వేసుకోవచ్చేమో అని రాజాసింగ్ సరదాగా అన్నారు. మరోవైపు గవర్నర్ సభలో వస్తున్నారంటూ మంత్రిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అలెర్ట్ చేయగా... ఆయన తన ట్రెజరీ బెంచీల వైపు వెళ్లిపోయారు. కెటిఆర్ కంటే ముందు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ వచ్చి ఈటలతో ప్రత్యేకంగా మాట్లాడారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## బయ్యక్కపేటలోని సమ్మక్కగుడిలో పూజలు
### డోలు వాయిద్యాలతో వనం గుడిలో ప్రతిష్ఠ
### గద్దెకు చేరిక సమ్మక్క..
### మొక్కులు చెల్లించిన భక్తులు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఆదిపరాశక్తి కోట్లాది మంది భక్తులకు వరాలిచ్చే సమ్మక్క తల్లి పుట్టింట బయ్యక్కపేటలో పండుగ ప్రారంభమైంది. గుడిని శుద్ధి చేసి పసుపు, కుంకుమలు పెట్టి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రధానపూజారి చందా పరమయ్య ఆధ్వర్యంలో చందా రఘుపతి, గోపాల్‌రావు, కళ్యాణ్‌రావు, భూషణం, గోపాలకృష్ణ గుడిలో పూజలను నిర్వహించారు. డోలు వాయిద్యాలతో దేవుడి గుట్టకు వెళ్ళి వనాన్ని తీసుకుని గుడికి చేరారు. సమ్మక్క దేవత పుట్టింట బయ్యక్కపేటలో అయినందున చందా వంశస్తుల ఇంట్లో జన్మించింది. సమ్మక్క పుట్టుక ఇక్కడే అయినందున చందా వంశస్తులే ప్రధాన పూజారులు అయినందున పండుగను ఇక్కడనే నిర్వహించేది. కానీ 1939కు ముందుగానే నిజాం పరిపాలకులు సమ్మక్క దేవత బయ్యక్కపేటలో కొలువుదీరిందని జగమెరిగిన సత్యం వస్తుంది. దేశమంతా తెలిసే విషయంగా ప్రజల్లో మొదులుతుంది. ఆ కాలంలో సమ్మక్క పండుగను చేయాలంటే ఆర్థిక స్తోమత లేక చందా వంశస్తులు, దేవతను సిద్ధబోయిన వంశస్తులకు వదిలారు. అప్పటి నుండి మేడారంలోని నిజాం కాలంలో రాజు చేయాలని అనుమతించినట్లు పెద్దలు అనుకుంటున్నారు.

**గద్దెకు చేరిన సమ్మక్క దేవత**

దేవుడి గుడి నుండి వనాన్ని ప్రధాన పూజారి ఇంట్లోకి చేర్చారు. ప్రత్యేక పూజల అనంతరం సమ్మక్క దేవతను డోలు వాయిద్యాలతో గద్దెపైకి ప్రతిష్ట చేశారు. ఆ రోజంతా పూజారులు ఉపవాస దీక్షలను చేస్తారు. రాత్రి ఏడున్నర గంటలకు ఊరేగింపుగా చేసి గద్దెపై ప్రతిష్ట చేశారు. రాత్రంగా జాగారం చేసి దేవత కొలువుల్లో ఉన్నారు. భూపాలపల్లి, అజాంనగర్, దూదేకులపల్లి, కరీంనగర్ ఈ ఏరియాల నుండి వేలాదిమంది భక్తులు బయ్యక్కపేటకు చేరుకుని సమ్మక్క దేవతకు మొక్కులు సమర్పించారు. శుక్రవారం మొక్కులు ఇస్తే కోరిన భక్తులకు వరాలిస్తుందని భక్తులకు నమ్మకంగా ఉంటుంది. బయ్యక్కపేట అంతా సందడిగా ఉంది. అదేవిధంగా గంగలో స్నానం చేసిన పూజారులు అడేరాలు (దేవుడి కుండలు)లను తీసుకుని గ్రామానికి చేరుకుని ప్రధాన పూజారి ఇంటో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కడి నుండి అడేరాలతో బయలుదేరి గుడికి చేరుకున్నారు. గుడి నుండి రాత్రి 8 గంటలకు సమ్మక్క దేవతను గద్దెలపై ప్రతిష్ట చేశారు. బయ్యక్కపేటకు చేరుకున్న భక్తులంతా సమ్మక్క దేవతకు మొక్కులను సమర్పించారు.

## నేను, దేవుడు వద్దనుకున్నాం.. అందుకే సచివాలయం కాలిపోయింది : కెఎ పాల్

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సచివాలయాన్ని చూసేందుకు వెళ్ల కుండా తనను అడ్డుకున్నారని, దేవుడికి కూడా కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఉన్నారని, నేను దేవుడు వద్దనుకున్నాం కాబట్టే సచివాలయం భస్మమైపోయిందని కెఎ పాల్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈసారి కెసిఆర్ ముఖ్యమంత్రిగా గెలవలేరని, అలాంటి వ్యక్తి ప్రధాని అవుతారా అని ఎద్దేవా చేశారు. కొత్త సచివాలయాన్ని కెసిఆర్ పుట్టినరోజున కాకుండా అంబేద్కర్ పుట్టినరోజున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల వద్దకు వెళ్లకుండా తనను అడ్డుకున్నారని తనను తెలంగాణ నుంచి బహిష్కరిద్దామనుకుంటున్నారా అని ప్రశ్నించారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ గ్యాంగ్

- భారత్, న్యూజిలాండ్ టి-20 మ్యాచ్‌పై పందెం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి క్రికెట్ బెట్టింగ్ గ్యాంగ్ పట్టుబడింది. అహ్మదాబాద్‌లో బుధవారం భారత్, న్యూజీలాండ్ జట్ల మధ్య జరిగిన టి.20 మ్యాచ్‌ను ఈ ముఠా పందెం కాయగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ముగ్గురు పందెం రాయుళ్లను కటకటాల్లో నెట్టారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 12 లక్షల ఐదు వేల రూపాయల నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని బర్కత్‌పురాకు చెందిన వికాస్ అగర్వాల్ (40) చిన్నపాటి వా ్యపారి. అయితే తన వ్యాపారం అంతంత మాత్రంగానే సాగుతుండడం, నష్టాలు రావడంతో ఇతను దారితప్పి క్రికెట్ బెట్టింగ్‌కు దిగాడు. ఈ క్రమంలో తనకు పరిచయం వున్న గుజరాత్‌కు చెందిన మహేంద్ర పటేల్ (36), రాజేంద్ర పటేల్ (36)లతో కలిసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు దిగాడు. ఇందుకోసం రాధే ఎక్స్‌చేంజ్ అనే వెబ్‌ను ఎంచు కున్నాడు. ఈ వెబ్‌ను తనకు తెలిసిన వ్యక్తి నుంచి ఖరీదు చేశాడు. ఇలా వికాస్ అగర్వాల్ తన ఇద్దరు మిత్రులు మహేంద్ర పటేల్, రాజేంద్ర పటేల్‌లతో కలిసి ఈ వెబ్ ద్వారా నగరంలో తనక తెలిసిన ఫంటర్లను రంగంలో దించి ఆన్‌లైన్ ద్వారా క్రికెట్ మ్యాచ్‌లను పందెం కాయసాగాడు. ఇందులో భాగంగా ఈ నెల ఒకటవ తేదీన భార త్, న్యూజీలాండ్ జట్ల మధ్య గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో జరిగిన టి.20 మ్యాచ్‌ను ఈ ముఠా గోషామహల్ కేంద్రంగా పందెం కాసింది. కాగా దీనిపై పక్కా సమా చారం



క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడ్డ నేరగాళ్ల వద్ద లభించిన నగదు, సెల్‌ఫోన్లు

అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసులతో పాటు షా..ఇనాయత్ గంజ్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి ఇక్కడి గోల్‌మాల్ కార్యకలాపాలను రట్టు చేశారు. ఈ సందర్భంగా వికాస్ అగర్వాల్‌తో పాటు మహేంద్ర పటేల్, రాజేంద్ర పటేల్‌లు ఆన్‌లైన్‌లో క్రికెట్ మ్యాచ్‌ను బెట్టింగ్ చేస్తూ దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 12 లక్షల ఐదు వేల రూపాయల నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమి త్తం షా..ఇనాయత్ గంజ్ పోలీసులకు అప్పగించారు. కాగా ఇదే ముఠాలో హైదరాబాద్‌కు చెందిన కనక్, గుజరాత్‌కు చెందిన అశ్విన్ పటేల్, ముంబాయికి చెందిన సాగ ర్, నాగపూర్‌కు చెందిన అనిల్, చేతన్, మహారాష్ట్రకు చెందిన కార్తిక్, రాయ్‌పూర్‌కు చెందిన ప్రిన్సు అనే ఫంటర్లు పరారీలో వున్నారు. వీరి కోసం గాలిస్తున్నారు.

# మళ్లీ పెరిగిన అమూల్ పాల ధరలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** దేశంలోనే అతి పెద్ద పాల ఉత్పత్తి సంస్థ అమూల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది తొలిసారిగా పాల ధరలు పెంచింది. గత ఏడాది అక్టోబరు నెలలో అమూల్ పాల ధర లీటరుకు 2 రూపాయలు పెంచగా, తాజాగా 3 రూపాయలు పెంచింది. ఫుల్ క్రీమ్ మిల్క్, గేదె పాలపై లీటరుకు 3 రూపాయల చొప్పున పెంచుతున్న అమూల్ బ్రాండ్ పేరిట మార్కెటింగ్ చేసే గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) వెల్లడించింది. ఇది శుక్రవారం నుండే అమల్లోకి వస్తాయని ప్రకటించింది. తాజా పెంపుతో అమూల్ తాజా లీటరు ధర 54 రూపాయలు, అమూల్ ఫుల్ క్రీమ్ మిల్‌క లీటర్ ధర 66 రూపాయలకు చేరింది. అమూల్ ఆవు పాలు 56 రూపాయలు, గేదె పాలు లీటరు 70 రూపాయలకు పెరుగుతుంది. గుజరాత్ మినహా అన్ని రాష్ట్రాల్లోనూ పెరిగిన ధరలు అమలవుతాయని మార్కెటింగ్ ఫెడరేషన్ ఎండి ఆర్‌ఎస్ సోధి తెలిపారు. పెరుగుతున్న ఉత్పత్తి ధరల దృష్ట్యా పాల ధరను పెంచినట్లు వెల్లడించారు.

# రాష్ట్రంలో రాజన్న పాలన అందిస్తా
## మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే రమేష్‌పై వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు



**వరంగల్, ప్రభాతవార్త, ప్రతినిధి:** తెలంగాణ ప్రజలను మాయమాటలతో మోసం చేసే కేసీఆర్‌ను గద్దె దింపుతామని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల పిలుపునిచ్చారు. రాజన్న బిడ్డగా వస్తున్న రాజన్న పాలన అందిస్తానన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆమె నెక్కొండ మండల కేంద్రం నుండి 225వ రోజు యాత్రను ప్రారంభించారు. నెక్కొండ నుండి సాయిరెడ్డిపల్లి మీదుగా పర్వతగిరి మండ లంలోకి ప్రవేశించింది. సాయిరెడ్డిపల్లిలో ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె విమర్శించారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను కట్టుకున్నారని ఆమె తెలిపారు. నర్సం పేట నియోజక వర్గంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని గ్రామాలలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఏర్పాటుచేసిందో బిఆర్ఎస్ నాయకులు చెప్పాల న్నారు. ఋణ మాఫీ చేయకుండా రైతు లను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వాన్ని ఏమి చేయాలో మీరే చెప్పాల న్నారు. బంగారు తెలం గాణలో కేసీఆర్ కుటుం బం బంగారు మయమైందని ఎద్దేవా చేశారు. కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్న కేసీఆర్ తెలంగాణ ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టారని చెప్పారు. స్కూటర్ నుండి హెలికాప్టర్ స్థాయికి ఎదిగిన కేసీఆర్‌కు రాష్ట్రం బంగారు కుండగా మారిందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన పథకాల ఫలాలు ప్రతి గ్రామంలో ఉన్నాయని ఆయన బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే రాజన్న పాలనను అందిస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా సాయిరెడ్డిపల్లిలో ఆమెకు మహిళలు స్వాగతం పలికి హారతులు ఇచ్చారు.

**మంత్రి ఇలాకలో అభివృద్ధి శూన్యం**

రాష్ట్ర మంత్రి సొంత మండలమైన పర్వతగిరి అభివృద్ధిలో శూన్యమన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు సొంత మండల కేంద్రంలో కనీసం ఇంటర్ విద్యార్థులకు జూనియర్ కళాశాల లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. 24 గంటల ఆసుపత్రి లేదు. పంచాయితీ రాజ్ శాఖామంత్రి సొంత మండలంలోని పంచాయితీల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. మంత్రిగా ఉండి ఖాళీ సీసాలతో గ్రామ పంచాయితీలు నడుపుకోవాలని సూచిం చడం అవమానకరమన్నారు. వ్యవసా యాన్ని పండుగ చేసిన వైఎస్ఆర్ బిడ్డగా నన్ను ఆశీర్వ దించండి అని పిలుపునిచ్చారు. పోడు భూములకు పట్టాలివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వంపై రైతాంగం తిరగబ డుతుందని హెచ్చరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేస్తున్న భూకబ్జాలకు అంతు లేకుండా పోయిందన్నారు. అవినీతికి మారుపేరుగా ఎమ్మెల్యే నారాయణ అని ఒ పత్రికలో చదివానని చెప్పారు. తనకు ఎదురు తిరిగిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్న వ్యక్తికి ప్రజలు తగినరీతిలో సమాధానం చెప్పాలన్నారు. గుట్టలను మాయం చేస్తున్న ఎమ్మెల్యేను ఇంటికి పంపిద్దామన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు తీవ్ర అన్యాయం

- 45 లక్షల కోట్ల బడ్జెట్‌లో బిసిలకు 2 వేల కోట్లేనా?
- రివైజ్డ్ బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు

కేటాయించకుంటే తిరుగుబాటు: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులతో ప్రవేశపెట్టిన 45లక్షల కోట్ల బడ్జెట్‌లో బిసిలకు 2 వేల కోట్లు మాత్రమే కేటాయించి బిసిలకు అన్యాయం చేశారని కేంద్ర ప్రభుత్వంపై బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ధ్వజమెత్తారు. గతంలో ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను బిసి సంఘాలు కలిసి బిసిలకు రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరగా పెంచుతామని హామీ ఇచ్చారని, కానీ పెంచలేదని విమర్శంచారు.

ఈ యేడాది కేంద్ర బడ్జెట్‌లో 2వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే, 75కోట్ల మంది బిసిలకు ఎంత వస్తుంది. 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి 2వేల కోట్లు పంచితే ప్రతి రాష్ట్రానికి 50 కోట్లు కూడా రావని, కేంద్ర ప్రభుత్వం ఎంత తీవ్రంగా బిసి వ్యతిరేక వైఖరి అవలంభిస్తూ ఉన్నదో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బిసిలకు బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుంటే 96 మంది బిసి ఎంపిలు, 36 పార్టీలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి బిసి వర్గానికి చెందిన వారు ఉన్నారు. కానీ బిసిల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించడం లేదని విమర్శించారు.

బిజెపి బిసిల వ్యతిరేక వైఖరి మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బిసిలకు రివైజ్డ్ బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, లేకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఒబిసిల బడ్జెట్‌ను 2లక్షల కోట్లు పెంచాలని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కనీసం 5శాతం మొత్తాన్ని ఒబిసిలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా బిసి అభ్యర్థులకు 80శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేయగా కేవలం మూడు సిఫార్సులు విద్య-ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు, అలాగే జాతీయ బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. కానీ ఆర్థిక పరమైన స్కీములకు బడ్జెట్ కేటాయించడం లేదు. మండల్ కమిసన్ సిఫార్సులో బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పూర్తి ఫీజుల మంజూరు, ప్రత్యేక బిసి హాస్టళ్లు, బిసి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఈ కులాల పిల్లలు చదువుకునేటట్లు చేయాలని సిఫార్సు చేసిందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య గుర్తుచేశారు. బిసిల డిమాండ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.


కేంద్ర బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

## నడిరోడ్డుపై ఉపాధ్యాయురాలు హత్య
### అందరు చూస్తుండగానే భార్యను రాడ్‌తో కొట్టి చంపిన భర్త


కరీనా బేగం (ఫైల్)

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** నడిరోడ్లపై హత్యలు పరిపాటిగా మారాయి. కుటుంబ కలహాలు అయినా.. ఆర్థిక లావాదేవీ లైనా చివరకు హత్యలకే దారి తీస్తున్నాయి. నడిరోడ్డుపై అందరు చూస్తుండగానే హత్యలు జరుగుతుండడంతో స్థానికులు భయాం దోళనలకు గురవుతున్నారు. మొన్న కుల్సుంపుర పీఎస్ పరిధిలో.. తాజాగా లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నడిరోడ్డుపై హత్య జరగడం ప్రజలను కలరవపాటుకు గురిచేస్తున్నాయి. ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఓ మహిళను స్కూల్‌కు వెళ్తున్న సమయంలో నడిరోడ్డుపై అడ్డగించిన ఆమె భర్త రాడ్డుతో కొట్టి హత్య చేశాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆశంనగర్‌కు చెందిన కరీనా బేగం (26)కు ఏడేళ్ల క్రితం టోలిచౌకి హాకీంపేటకు చెందిన మహమ్మద్ యూసూఫ్‌తో వివాహం జరిగింది. ఈ క్రమంలో వారికి ముగ్గురు సంతానం. అయితే సంవత్సర కాలంగా భార్యభర్తలకు మనస్పర్థలు రావడంతో వేరువేరు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. భార్య కరీనాబేగం స్థానికంగా లంగర్‌హౌస్‌లోని ఓ ప్రైట్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. శుక్రవారం ఉదయం కరీనా స్కూల్‌కు వెళ్తుతున్న సమ యంలో కాపుకాసిన భర్త.. భార్యను అందరు చూస్తుండగానే నడిరోడ్డుపైనే రాడ్డుతో కొట్టాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలపాలైన కరీనా బేగంను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. క్లూస్ టీం సం ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,518 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4573 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,13,117 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,375మంది కోలుకోగా (99.51శాతం) శుక్రవారం ఎవ్వరూ కోలుకోలేదు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 32కు చేరింది. శుక్రవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 3 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## రాష్ట్రంలో తగ్గిన రైతు ఆత్మహత్యలు
### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో రైతుల మరణాలపై ఆత్మహత్యలంటూ జరుగు తున్న ప్రచారం అసత్యమని ఖండించారు. ప్రతీ ఏటా రైతుల మరణాలు తగ్గుతూ వస్తోందన్నారు. తెలంగాణలో 2017లో 846 మంది రైతుల మరణాలు నమోదైతే, 2021లో 352 అని స్వయంగా కేంద్ర మంత్రి ప్రకటించారని చెప్పారు. రైతు బీమా కింద ఇప్పటి వరకూ 90 వేలకు పైగా రైతుల కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తెలిపారు.

## కంటి వెలుగు వైద్య బృందానికి డిజిపి అభినందన

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో గడచిన పది రోజులుగా జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందాన్ని డిజిపి అంజనీ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా డిజిపి కార్యాలయంలో శుక్రవారం నాడు జరిగిన కార్యక్రమంలో డిజిపి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో పాల్గొన్న వైద్యులతోపాటు ఇతర సహాయ సిబ్బందిని


కంటి వెలుగు వైద్య బృందానికి జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్

అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా వైద్య శాఖ డిహెచ్‌ఎంఒ వెంకట్ ఆధ్వర్యంలో 15 మంది వైద్య బృందం జనవరి 25వ తేదీన డిజిపి కార్యాలయంలో అందరు సిబ్బందికి కంటి పరీక్షలు ప్రారంభించి, విరామం లేకుండా కొనసాగించిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా డిజిపి కార్యాలయంలో 1152 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని, వీరిలో 515 మందికి రీడింగ్ గ్లాస్‌లు ఇవ్వగా, 326 మందికి రెఫరల్ కళ్లజోళ్లను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్‌తో పాటు డిఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి పాటియాలా ఎంపి పర్నీత్‌కౌర్ సస్పెన్షన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: పంజాబ్‌లోని పాటియా లా ఎంపి, మాజీ సిఎం కెప్టెన్ అమరింద ర్‌సింగ్ సతీమణి పర్నీత్ కౌర్‌ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఈ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ఇందుకు సంబంధించిన ప్రకటనను ఆ పార్టీ విడుదల చేసింది. కాంగ్రెస్ పంజాబ్ చీఫ్ అమరీందర్‌సింగ్ రాజావారింగ్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు పర్నీత్‌కౌర్‌పై పార్టీ క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకున్నది. ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్తూ బిజెపికి మేలు జరిగేలా చూస్తున్నారని కార్యకర్తల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈ చర్యలు చేపట్టామని ఆ పార్టీ తమ ప్రకటనలో పేర్కొన్నది. పర్నీత్ భర్త కెప్టెన్ అమరీందర్‌సింగ్ 2021లో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఆయన గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు పంజాబ్ లోక్ కాంగ్రెస్ పేరుతో సొంత కుంపటి ఏర్పాటు చేసి ఒక్క సీటు కూడా గెలవలేకపోయారు. ఎన్నికల తర్వాత తన పార్టీని బిజెపిలో విలీనం చేశారు.

## గవర్నర్‌తో అనేక అబద్ధాలను చెప్పించింది

### సర్కార్‌పై హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల ధ్వజం

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అనేక అబద్దాలను ఈ ప్రభుత్వం చెప్పించిందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24గంటల కరెంటు అని గవర్నర్ ప్రసంగంలో చెప్పించింది అంతా శుద్ధఅబద్ధం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు గంటల కరెంటుకూడా రావడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ధర్నాలు చేస్తున్నారు. దేశంలోనే భూపక్షాళన పేరుతో ధరణి అని హడావుడి చేసిన ప్రభుత్వం, ఇవాళ గవర్నర్ స్పీచ్‌లో ధరణి ప్రస్తావన లేదన్నారు.

# అబద్ధాలు మాని ప్రగతిపై దృష్టి పెట్టాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ఉభయ సభలకు ఉదేశించి గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం అబద్దాలు చెప్పించిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాలను గొప్పగా చేసినట్లుగా చెప్పుకోవడం ప్రభుత్వం రాజకీయ దివాళా కోరుతనానికి నిదర్శనమన్నారు. గవర్నర్ ప్రసంగంపై మొదట రాజకీయంగా అనవసర రాద్ధాంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం కోర్టు జోక్యంతో మళ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు గవర్నర్ ప్రసంగానికి సిద్ధమైందన్నారు. ఇటీవల కాలంలో జై తెలంగాణ నినాదాన్ని సిఎం కెసిఆర్ విస్మరించిన రాష్ట్ర గవర్నర్ తన ప్రసంగాన్ని జై తెలంగాణ అని చెప్పి ముగించడం రాష్ట్ర ప్రజల పట్ల గవర్నర్‌కున్న ఆధారాభిమానాలకు నిదర్శనం అన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేశారు. పాడు బడ్డ తెలంగాణ గ్రామాల రూపురేఖలు మారాయని గవర్నర్‌తో చదివించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి సర్పంచ్‌లకు బిల్లులు ఇయ్యని విషయం మరిచారా? కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను దారిమళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడానికి బడ్జెట్‌లో ప్రస్తావించి ఉంటే బాగుండేద న్నారు. కేంద్రం నిధులతో చేపట్టిన అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుందని విమర్శించారు. బస్తీ దవాఖానాలు, పంచాయతీ రాజ్ వ్యవస్థ ఇలా ప్రతి రంగంలో కేంద్రం ఇస్తున్న నిధులతో జరుగుతున్న కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేసిన ఘనకార్యాలుగా చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్లతో సరిపెడుతూ ఉద్యోగ కల్పనపై అబద్దాలు చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఉపాధి కల్పనపై కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రజలకు అవాస్తవాలు చెప్పిన ప్రభుత్వం, రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టుల్లో అవినీతిని, నిజాం షుగర్ ఫ్యాక్టరీనిగతెరిపిస్తామని చెప్పి హామి ఇచ్చారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రంచేస్తున్న సహాయం గురించి గవర్నర్ బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించి సహకార సమాఖ్య విధాన స్ఫూర్తిని రాష్ట్ర ప్రభుత్వం చాటుకుని ఉంటే బాగుండేదన్నారు. ఇకనైనా అబద్దాలను ప్రచారం చేయడం మాని రాష్ట్ర సంక్షేమంపై దృష్టిపెట్టాలన్నారు.

# అప్పు తీర్చనందుకు చెల్లెలి భర్తను కడతేర్చిన బావమరిది

హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తన బావ చేసిన అప్పునకు బామ్మర్ది హామీగా ఉన్నాడు. అయితే ఆ అప్పును అతను ఎంతకు తీర్చకపోవడంతో తన సొంత చెల్లి భర్తనే హత్య చేసిన సంఘటన కెపిహెచ్‌బి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ హత్య కేసును కెపిహెచ్‌బి పోలీసులు ఛేదించారు. నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కూకట్‌పల్లి చంద్రశేఖర్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. సంగారెడ్డిలోని కోహీర్ గ్రామానికి చెందిన అన్వర్ (27) అనే వ్యక్తి స్థానికంగా హాఫీజ్‌పేటలో నివాసముంటూ ఆటోను కిరాయికి తీసుకుని నడుపుతుంటాడు. ఇతను ఆటో ఓనర్ అఖిల్ దగ్గర లక్ష 45వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ఈ అప్పును అన్వర్ ఎంతకు తిరిగి చెల్లించడంలేదు. ఈ విషయమై ఇరువురికి గత కొంతకాలంగా గొడవ జరుగుతూ వస్తుంది. ఈ విషయం అన్వర్ బావ అహ్మద్‌కు చెప్పాడు. అతని హామీ మేరకు కొన్నాళ్లు వేచి చూసినా అన్వర్ అప్పు చెల్లించేందుకు నిరాకరిస్తూ వచ్చాడని పోలీసులు తెలిపారు. దీంతో అఖిల్ డబ్బు కోసం అహ్మద్ మీద ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. దీంతో అసహనానికి గురైన అహ్మద్ తన చెల్లి భర్త అన్వర్‌ను చంపేందుకు ప్లాన్ వేశాడు. అహ్మద్ మంగళవారం రాత్రి అఖిల్‌తోపాటు మరో వ్యక్తిని కలుపుకుని నలుగురు కలిసి మద్యం సేవించి ఆటోలో కెపిహెచ్‌బి కాలనీ ఫోర్త్ ఫేస్ ముళ్ల కత్వ చెరువు వైపు వచ్చారు. అక్కడ ముగ్గురు కలిసి అన్వర్‌పై బీరు బాటిల్స్, విరిగిపోయిన టైల్స్ ముక్కలతో దాడి చేసి దారుణంగా హత్యచేశారు. బాధితుల ఫిర్యాదు అందుకున్న అనంతరం విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎసిపి చంద్రశేకర్ తెలియజేశారు.



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి చంద్రశేఖర్

## బిఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావుపై మనీలాండరింగ్ కేసులో యథాతథస్థితి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3: బిఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావుపై మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో యథాతథస్థితి కొనసాగించాలని ఈడీని హైకోర్టు ఆదేశించింది. రాంచీ ఎక్స్‌ప్రెస్ హైవే పేరిట బ్యాంకును మోసం చేశారన్న కేసులో ఈడీ అధికారులు నామా ఇంట్లో సోదాలు చేసి ప్రశ్నించడంతో పాటు పలు ఆస్తులను తాత్కాలిక జప్తు చేశారు. ఈడీ కేసు,ఆస్తుల అటాచ్ ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ నామా నాగేశ్వరరావు దాఖలు చేసిన పిటీషన్‌పై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్,జస్టిస్ ఎన్.తుకారాం ధర్మాసనం విచారణ చేపట్టింది. రాంచీ ఎక్స్‌ప్రెస్ హైవే వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని నామా నాగేశ్వరరావు తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. సిబిఐ ఎఫ్ఆఐర్‌లో,చార్జిషీట్‌లో తన పేరు లేదని, మధుకాన్ గ్రూప్ సంస్థలకు తాను 2009లోనే నామా రాజీనామా చేసినట్టు తెలిపారు. వేధించడం కోసం దురుద్దేశ పూరితంగా ఈడీ కేసు పెట్టినట్లు తెలిపారు. నామా పిటీషన్‌పై వాదనలు వినిపించేందుకు ఈడీ గడువు కోరింది. అంగీకరించిన ఉన్నత న్యాయస్థానం కేసు విచారణను మార్చి 3కి వాయిదా వేసింది. అప్పటి వరకు యథాతథస్థితి కొనసాగించాలని స్పష్టం చేసింది.

## ఎంఎల్‌ఎల కొనుగోలు కేసు..

# 6న హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో రాజకీయంగా సంచలనం రేపిన ఎంఎల్‌ఎల కొనుగోలు కేసును సిబిఐకి ఇస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ ఈ నెల ఆరవ తేదీన తుది తీర్పును ఇవ్వనుంది. సింగిల్ బెంచ్ తీర్పును రాష్ట్ర సర్కారు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయడంతో డివిజన్ బెంచ్ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలువబడుతున్న ఎంఎల్‌ఎల కొనుగోలు కేసు సంచలనం రేపడం తెలిసిందే. గత అక్టోబర్ 26వ తేదీన శివార్లలోని మొయినాబా ద్‌లో గల తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో ఈ కుట్ర కేసు వెలుగు చూడడం విదితమే. ఈ సందర్భంగా అధికార పార్టీ ఎంఎల్‌ఎలను కొనుగోలు చేసేందుకు రోహిత్ రెడ్డితో బేరసారాలు అడిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ అనే వ్యక్తులు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోగా వీరిని మొయినాబాద్ పోలీ సులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వీరు దాదాపు రెండు నెలల పాటు చంచల్‌గూడ జైల్లో వున్న తరువాత బెయిలుపై విడుదలయ్యారు. కాగా ఈ కేసును మ రింత లోతుగా విచారించేందుకు సర్కారు సిటీ కొత్వాల్ ఆనంద్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేయగా ఇందులో కొందరు ఐపిఎస్, ఇంకొందరు నాన్ ఐపిఎస్ అధికారు లు వున్నారు. దీని తరువాత సిట్ అధికారులు ఈ కేసు విచారణలో భాగంగా రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల సెల్‌ఫోన్‌లలోని నంబర్ల ఆధారంగా బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన జగ్గుస్వామి, తుషార్‌తో పాటు మరికొందరికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచారు. ఇందులో హైదరా బాద్‌కు చెందిన న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్, నందకుమార్ సతీమణి సహా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఒకరు విచారణకు రాగా సంతోష్ సహా మిగతా వారు హైకోర్టును ఆశ్రయించి స్టే పొందుతూ రాసాగారు. ఈ వాదనల్లో సర్కారు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ దవే వాదించగా ప్రత్యర్థుల తరపున కూడా సుప్రీం కోర్టు న్యాయవాదే వాదించారు. ఈ వాదనలు ఇటీ వలే ముగిశాయి. 6న హైకోర్టు డివిజన్‌బెంచ్ తుదితీర్పు ఇవ్వనుంది.

# అగ్రగామి తెలంగాణ

>>అవతరించిందన్నారు. తాగునీటి కోసం తల్లడిల్లిన పరిస్థితుల నుంచి పూర్తిగా బయటపడి, వందశాతం గ్రామాల్లో ఇంటింటికి ఉచితంగా నల్లాల ద్వారా స్వచ్ఛమైన సురక్షిత జలాలను సరఫరా చేస్తుందన్నారు. ఒకనాడు పాడుబడినట్లు తెలంగాణ గ్రామాల రూపురేఖలు మారి, నేడు అత్యున్నత జీవన ప్రమాణాలతో ఆదర్శవంతంగా తయారయ్యాయన్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా, ప్రపంచస్థాయి సంస్థలకు గమ్యస్థానంగా, ఐటి రంగంల మేటి రాష్ట్రంలో తెలంగాణ ప్రగతిపథకంలో పరుగులు పెడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలోనూ, పచ్చదనం పెంపుదలలోనూ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అగాధమైన పరిస్థితి నుంచి ఆదర్శవంతమైన పరిస్థితికి చేర్చే ప్రయత్నంలో నా ప్రభుత్వం అనేక సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నదని అన్నారు. అస్పష్టతలను చేధించిందని, అవరోదాలను చాకచర్యంగా అధిగమించిందన్నారు.

**ఆర్థికాభివృద్ధి**

2014-15లో రాష్ట్ర ఆదాయం రూ.62వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉండగా, నా ప్రభుత్వం చేసిన గొప్ప కృషి వల్ల 2021 నాటికి 1.84లక్షల కోట్ల రూపాయలకు పెరిగిందన్నారు. ఇక 2014-15లో రాష్ట్ర తలసరి ఆదాయం సగటున 1,24,104 రూపాయలు ఉండగా, 2022-12 నాటికి రూ.3,17,115 రూపాయలకు పెరిగిందన్నారు. అన్ని రంగాలలో పెట్టుబడి వ్యయాన్ని అధికంగా చేస్తూ అనూహ్యమైన ప్రగతిని సాధించిందన్నారు.

**వ్యవసాయ రంగం**

2014-15 సంవత్సరంలో రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణలో కేవలం 20లక్షల ఎకరాల సాగునీటి సౌకర్యాలు ఉండేవని, ఆ సౌకర్యాలు ఇప్పుడు 73లక్ష 33 వేల ఎకరాలకు పెరిగిందన్నారు. కోటి ఎకరాలకు మించి సాగునీటిని సమకూర్చే లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం ధృడ నిశ్చయంతో ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చిన రైతుబంధు పథకం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందిందన్నారు. 75 సంవత్సరాల భారతదేశ చరిత్రంలో 65లక్షల మంది రైతులకు 65వేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సాయం కింది అందించిన ఏకైన ప్రభుత్వం నా తెలంగాణ అన్నారు. రైతు భీమా ద్వారా రూ.5లక్షల రూపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. 2014-15లో 68.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి ఉండగా, నా ప్రభుత్వం తీసుకున్న వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమ చర్యల వల్ల కల్పిన సౌకర్యాల వల్ల 2.2లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు. మన రాష్ట్ర జిఎస్‌డిపిలో 18.2శాతం వ్యవసాయ రంగం నుంచే సమకూరుతుందన్నారు.

**విద్యుత్ రంగం**

తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన నాటికి 7,778 మెగావాట్లు ఉండగా ప్రస్తుతం 18,453 మెగావాట్లకు పెరిగిందన్నారు. 2014-15లో తలసరి విద్యుత్ వినియోగం 1356 యూనిట్లు మాత్రమే ఉండేదని, 2021-22 నాటికి 2,126 యూనిట్లకు తలసరి విద్యుత్ విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు.

- మిషన్ భగీరథతో ఇంటింటిని నీటిని అందించి, తెలంగాణ రాష్ట్రంలో ఫ్లోరైడ్ పీడ సంపూర్ణంగా అంతమై పోయిందని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ పార్లమెంటు వేదికగా ప్రకటించిందన్నారు.
- దళిత స్వాలంబన కోసం దేశ చరిత్రంలోనే మొట్టమొదటి సారిగా దళిత కుటుంబానికి ఉపాధి కల్పన కోసం రూ.10లక్షల రూపాయల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉచిత గ్రాంటును అందిస్తున్నాం.
- గిరిజన సంక్షేమం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, సమైక్య రాష్ట్రంలో ఎస్టీల జనాభా దామాషాను అనుసరించి ఆరు శాతం రిజర్వేషన్ అమలైందని, తెలంగాణ అవసరన తరువాత ఎస్టీల జనాభా దామాషా 10శాతానికి పెరిగిందన్నారు. ఆదివాసీ, గిరిజనులకు మాట ఇచ్చిన ప్రకారం వారికి రిజర్వేషన్‌లను 10శాతానికి పెంచిందన్నారు. ఎస్టీలకు సంబంధించి గిరిజన తండాలకు, గూడాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించి 3146 మంది గిరిజన బిడ్డలు సర్పంచులుగా స్థానిక పరిపాలనలో సగర్వంగా తమ భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నారన్నారు.
- బిసి వర్గాల సంక్షేమం కోసం గొల్ల కుర్మలకు 11వేల కోట్ల రూపాయలతో 7.3లక్షల గొర్రెల పంపణీ, మత్స్యకారులకు ఉచితంగా చేపలు, నేత కార్మికులకు చేనేత మిత్ర పథకం కింద నూలు, రసాయనాల కొనుగోలుపై 50శాతం సబ్సిడీ, గీత కార్మికుల సంక్షేమం కోసం వైన్ షాపులలో 15శాతం రిజర్వేషన్లు, లాండ్రీలకు, సెలూన్‌లను 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 19 బిసి రెసిడెన్షియల్ విద్యాలయాల నుంచి 310కి పెంచినట్లు తెలిపారు. 41 బిసి కులాలకు నగరంలో ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తున్నామన్నారు.
- మహిళల కోసం ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా నూటికి నూరు శాతం అంగన్వాడి కేంద్రాల్లో పాలు, గుడ్లతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తుంది. ఆరోగ్య లక్ష్మి పథకాన్ని నీతి ఆయోగం ఎంతగానో ప్రశంసించింది. సివిల్ పోలీసు ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముభాకర్ కింద రూ.1,11,600 రూపాయలను 12 లక్షల 469 ఆడపిల్లలకు అందించినట్లు తెలిపారు. మైనార్టీల కోసం 203 మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులకు, న్యాయవాదులకు రూ.100కోట్లతో నిధిని ఏర్పాటు చేసి ఆదుకుంటున్నామన్నారు.
- ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంధ్య ఏర్పడినప్పటికీ తెలంగాణలో కొలువుల జాతర కొనసాగిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 80,039 ఉద్యోగాలను ఒకేసారి భర్తీ చేస్తుందన్నారు. వీరితో పాటు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 95వాం స్థానిక అభ్యర్థులకే దక్కే విధంగా లోకల్ క్యాడర్ వ్యవస్థను రూపొందించుకున్నామని, దీని కోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371-డి ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణను సాధించుకున్నామన్నారు. 2014 జూన్ నుంచి ఫిబ్రవరి 2022 వరకు ప్రత్యక్ష నియామకాల ద్వారా 1,41,735 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తయిందన్నారు. ప్రస్తుతం 80039 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని, మొత్తంగా ప్రభుత్వం 2,21,774 ఉద్యోగ నియామకాలు జరపడం తెలంగాణ చరిత్రలో ఒక అపురూపమైన ఘట్టం అన్నారు.
- విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మన ఊరు-మన బడి/మన బస్తీ -మన బడి అనే బృహత్తర ప్రణాళికలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా మూడు దశల్లో 7,289 కోట్ల వ్యయంతో 26,065 పాఠశాలలో 12 రకాల మౌలిక వసతులను కల్పిస్తుందన్నారు.
- ప్రజారోగ్యం విషయంలో దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలందించే రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉందని నీతి ఆయోగ్ ప్రశంసించిందన్నారు. 20 జిల్లాలో దయాగ్నస్టిక్ సెంటర్లు ఉండగా, మరో 13 జిల్లాలో నెలకొల్పనుంది. 104 దయాలిసిస్ సెంటర్లు ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్ నగరం నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తుండగా, నిమ్స్‌లో మరో రెండు వేల పడకలను అదనంగా ఏర్పాటుచేస్తుంది. రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణ ప్రాంతంలో మూడంటే మూడు వైద్య కళాశాలలు మాత్రమే ఉండేవని, ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతుందన్నారు. ఇప్పటికే 12 మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, తద్వారా 16 జిల్లాలలో మొత్తం 17 వైదనకళాశాలలు పనిచేస్తున్నాయి. పేదల కోసం 342 బస్తీ దవాఖానాలు చక్కని వైద్యసేవలందిస్తున్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రసవాల రేటు 61 శాతానికి పెంచినట్లు, మాతృమరణాల రేటు 92 నుంచి 42కి తగ్గగా, శిశు మరణాల రేటు ప్రతి 1000కి 39 నుంచి 21కి తగ్గిందన్నారు.
- పల్లె, పట్టణ ప్రగతితో అనూహ్య మార్పులు వచ్చాయన్నారు. పల్లె ప్రగతితో గ్రామీణ ప్రాంతాలలో జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయన్నారు. పట్టణ ప్రగతితో పట్టణాల్లోనూ పారిశుధ్య ప్రమాణాలు పెరిగాయన్నారు. మౌలిక వసతుల కల్పన పెరిగిందన్నారు.
- హరితహారం కింద తెలంగాణలో 7.7శాతం పెరిగిందని, హైదరాబ్ నగరం ట్రీ సిటి ఆఫ్ ది వరల్డ్‌గా గుర్తింపు పొందిందన్నారు.
- ఐటి రంగంలో గణనీమైన వృద్ధి సాధించామని, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్నారు. గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా ఐటి రంగాల్లో 3,31లక్ష కోట్లకు పెట్టుబడులను ఆకర్షించినట్లు, ఐటి, ఉద్యోగ నియామకాల్లో 140శాం వృద్ధి ఉందన్నారు.
- యాదగిరి దేవాలయ పునర్నిర్మాణం ఒక చారిత్రాత్మక అద్భుతం అన్నారు. తెలంగాణ ప్రజల కొంగుబంగారమై యాదగిరి నరసింహస్వామి దేవాలయాన్ని నా ప్రభుత్వం వైభోపేతంగా పునర్నిర్మించింది. అడుగడుగునా ఆధ్యాత్మిక భావం వెల్లివిరిసేలా దేవాలయాన్ని తీర్చిదిద్దిందన్నారు.
- తెలంగాణ సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పేరు, సమీపంలో 125 అడుగుల అంబేర్కర్ విగ్రహంతో పాటు అమరవీరుల స్మారక కేంద్రాలను ఏర్పాటు విషయంలో సంతోషంగా ఉందన్నారు.
- దేశంలో శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూన్నమని, దేశంలోనే అత్యధికంగా 9.8లక్షల సిసి కెమెరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జోడుగుర్రాలుగా నా ప్రభుత్వం ప్రగతి పథకంలో వేగంగా పయనిస్తుందని గవర్నర్ అన్నారు. ఎనిమిదిన్నరేళ్ల వయస్సు ఉన్న తెలంగాణ రాష్ట్రం యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధి మోడల్ గురించిన చర్చ దేశ వ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో, ఇదే నిబద్ధదతో ప్రభుత్వం ముందుకుపోతుందని ప్రజలకు హామి ఇస్తున్నట్లు గవర్నర్ తెలిపారు.

కరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలెపుడో పసి పాపల నిదురకనులలో మురిసిన భవితవ్యం ఎంతో అంటూ తెలుగుకవి, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీదాశరతి కృష్ణమాచార్యులు చెప్పిన కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## పస లేని గవర్నర్ ప్రసంగం

### సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్ ప్రసంగం చాలా సాదాసీదగా ఉందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. గవర్నర్ ప్రసంగంలో ఎలాంటి పస లేదు, స్పందించడానికి ఎలాంటి విషయం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాసి ఇచ్చిననస్క్రిప్టులు చదివి వెళ్లారన్నారు. రాజ్యాంగానికి లోబడి ఎవరి పాత్రవారు నిర్వహిస్తే ఎలాంటి సమస్య ఉండదు, కానీ భిన్నంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదం అన్నారు. ఇద్దరు రాజకీయ పార్టీల నాయకులుగా వ్యవహరించడం వల్లనే రాజకీయ ఘర్షణ వాతావరణం తలెత్తిందన్నారు. ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6న ప్రవేశపెట్టి బడ్జెట్ ఉద్యోగాలు, వ్యవసాయం, విద్య, వైద్య, ఉపాధి, సంక్షేమం, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేయాలని కోరుతున్నాం. అదేవిధంగా ప్రజలకు కావాల్సిన ప్రాథమిక వసతులు, సౌకర్యాలను ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు.

## అసెంబ్లీని సందర్శించిన జర్మనీ పార్లమెంట్ సభ్యుల బృందం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3: జర్మనీ-ఇండియన్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్‌లో భాగంగా జర్మనీ పార్లమెంట్ సభ్యుల బృందం శుక్రవారం తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించింది. జర్మనీ బృందంతో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి,పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార అవకాశాలు,అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి జర్మనీ బృందం సభ్యులకు మంత్రి కెటిఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జర్మనీ బృంద సభ్యులను మంత్రి కెటిఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి శాలువా,మెమొంటోతో సత్కరించారు.

## త్వరలో 150 ఎలక్ట్రిక్ ఫాస్ట్ చార్జింగ్ కేంద్రాలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3: కాలుష్యాన్ని కట్టడి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అత్యాధునిక ఎలక్ట్రిక్ చార్జింగ్ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఈవీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. రెడ్కో ఆధ్వర్యంలో గ్రేటర్ వ్యాప్తంగా 150 ఎలక్ట్రిక్ చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిలో ఎక్కువ శాతం నెలాఖరు వరకు అందుబాటులోకి వస్తాయని రెడ్కో అభిప్రాయపడింది. ఇప్పటికే టెస్ట్ రన్‌లో భాగంగా చార్జింగ్ కేంద్రాల పనితీరును పరిశీలించింది,, ఈ స్టేషన్‌లో ప్రస్తుతం కార్లను చార్జింగ్ చేసుకోవచ్చని తెలిపింది. జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ,టిఎస్ఐసి,ఫుడ్ కార్పొరేషన్ల నుంచి సేకరించిన స్థలాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ స్టేషన్లలో వాహనదారుల సౌకర్యార్థం ఫుడ్ కోర్టులు,ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు రెడ్కో సంస్థ చైర్మన్ సతీష్‌రెడ్డి తెలిపారు. ఈవీ చార్జింగ్ కేంద్రాల సమాచారం అంతా ఒక్క క్లిక్‌లో అందుబాటులోకి వచ్చేలా రెడ్కో చర్యలు చేపట్టింది. టిఎస్ఈవీ యాప్‌లో వీటికి సంబంధించిన పూర్తి వివరాలను పొందుపరిచారు.

# తిరుమల నుండి గంగాపూర్ కొండకు వచ్చిన తిరుమలేశుడు



గంగాపూర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ఇన్‌సెట్- వెంకటేశ్వర స్వామి విగ్రహం

## జాతరకు ముస్తాబైన ఆలయం

## పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని భక్తుల డిమాండ్

ఉమ్మడి జిల్లా బ్యూరో ,ప్రభాతవార్త : క్రీ॥శ॥ 16వ శతాబ్దంలో ముమ్మడి పోతాజీ అనే భక్తుడు విశ్వబ్రాహ్మన కుటింభీకుడు, గంగాపూర్ వాస్తవ్యుడు ఎంతో నియమ నిష్టలు కలిగిన ఈ వ్యక్తి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామికి అపారభక్త శిఖామణి. ఈ భక్తి ప్రాప్తులతో ప్రతీ మాఘశుద్ధ పౌర్ణమి రోజున కాలి నడకన తిరుమల వెళ్లేవాడు. ఇలాగే అనన్య బక్తి కొనసాగుతున్న క్రమంలో వృద్యాప్యం సమీపించి తిరుమల కొండకు వెళ్లలేక ఆ శ్రీనివాసుని ముందు మొరపెట్టి ధీనుడై విలపించార. ఈ భక్తుని మేర ఆలకించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఈ భక్తుని కలలో కలిపించి తానే స్వయంగా వచ్చిన ఆ గంగాపురి కొండపై వేలుస్తానని మాట ఇచ్చి పద్మావతి అలివేలు మంగ సమీతుడై వెలిశాడు. ఈ దివ్యదర్శన భాగ్యంతో సంభ్రమాశ్చర్యానికి లోనై ముమ్మాడి పోతాజి ఇక ఆది మొదలు ఆలయ నిర్మాణం శరవేగంగా పూర్తయింది. రాష్ట్ర నులమూలల నుండి భక్తులు తరలిరావడం జరుగుతుంది. భక్తుల కోరికను తీర్చే దైవంగా భావించే జనం తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలి వస్తారు. అత్యంత మహిమానిత్యుడైన ఆలయంలో గంగాపురి శ్రీ వెకంటేశ్వర స్వామి దేవాలయంగా భావిస్తారు. రెబ్బెన మండలం గంగాపూర్ శివారులోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 4 నుండి 6వ తేదీ వరకు జరిగే జాతర ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఈ ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిబ్రవరి 4న ప్రారంభం కానున్న నేపథ్యంలో రాత్రి పగలు తేడా లేకుండా పనులు చేపడుతున్నారు. ఇప్పటికే ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు.

దేవాలయంలోని వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగ, పద్మావతి, వాయుపుత్ర గరుడ, శివాలయ విగ్రమాలకు, రథాలకు అర్చ్‌లకు, వివిధ రంగులు వేసి ముస్తాబు చేశారు. ముమ్మడి పోతాజి సమాధి సైతం అలకంరించారు. గత సంవత్సరం నుండి ఆలయ కమిటి శాశ్వత మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించారు. గంగాపూర్ వాగు దాటేందుకు కల్వర్టు నిర్మించారు. సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రథోత్సవాలు నిర్వహించేందుకు వాగులో జేసిబిలతో చదును చేస్తున్నారు. 4న శనివారం 11 గంటల 15 నిమిషములకు స్వామివారి కళ్యాణోత్సవం, ఆదివారం 6 గంటల 15 నిమిషాలకు రథోత్సవం, జాతర కొనసాగుతుంది. ప్రతీ సంవత్సరం జాతర ఆదాయం గణనీయంగా పెరుగుతున్నది. అందమైన గంగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ బాలజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంతం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఈ ఆలయానికి భక్తుల తాకిడి ఎల్లప్పుడు ఉంటుంది. గుట్ట మధ్యంలో వెలిసిన ఈ గంగాపూర్ ఆలయానికి పర్యాటక కేంద్రంగా ప్రకరించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రతీశనివారం అన్నదానం: శ్రీ బాలజీ వెంకటేశ్వర సేవా వెల్ఫేర్ సొసైటి**

రెబ్బెన మండల శ్రీ బాలాజీ వెంకటేశ్వర సేవా వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో ప్రతీ శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మొదట కొద్ది మందింతో ప్రారంభమైన ఈ కార్యక్రమం దినదిన అభివృద్ధి చెందుతూ భక్తుల తాకిడి అధికమైంది. ప్రతీ సోమవారం శ్రీ గంగాపూర్ బాలాజీ అన్నదాన సొఇటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నవి.

**అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా:**


**ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశంచారి**

ఈనెల 4 నుండి 6 వరకు జరిగే గంగాపూర్ జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో క్యూలైన్ల కోసం పైపులు, త్రాగునీటి కోసం ట్యాంకులు, ఆర్చ్‌లకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ వెంకటేశం చారి ప్రభాతవార్తకు తెలిపారు.


**'కళాతపస్వి'** కె.విశ్వనాథ్... తెలుగు చిత్ర సీమలో ప్రశస్తమైన సినిమాల సృష్టికర్త... తెలుగు సినిమాకు ఒక గౌరవాన్ని ఆపాదించిపెట్టిన మహా నీయుడు. ఆయన తీసిన సినిమాలు తరాలు మారినా ఇప్పటికీ ప్రతిబింబిస్తూనే ఉంటాయి. తొలుత సౌండ్ఇంజనీర్‌గా చిత్రసీమలోకి అడుగుపెట్టిన విశ్వనాద్, ఆదర్తి సుబ్బారావు వద్ద కొన్నాళ్లు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అక్కినేని నాగేశ్వరరావునటించిన'ఆత్మగౌరవం' సినిమాలో విశ్వనాథ్ నటుడిగా మారారు.. ఈచిత్రానికి రాష్ట్రప్రభుత్వం నుంచి నంది బహుమతి లభించింది.. ఆయన సినీ జీవితంలో పేరెన్నికగన్న చిత్రం 'శంకరా భరణం', ఇది జాతీయ పురస్కారం అందుకుంది. భారతీయ కళల నేపథ్యంలోఆయన తీసిన చిత్రాలు పరిశీలిస్తే.. శంకరాభరణం, సాగర సంగమం, శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం,స్వాతి కిరణం ప్రధానంగా నిలిచాయి.. సాంఘిక సమస్యలను ప్రస్తావిస్తూ కె.విశ్వనాథ్ తీసిన సప్తపది, స్వాతిముత్యం, స్వయం కృషి, శుభోదయం, శుభలేఖ, అపద్బాంధవుడు, శుభసంకల్పం మొదలైనవి.. దర్శకుడిగా పనిచేశాక ఆయన సినిమాల్లో నటించటం మొదలుపెట్టారు.. శుభసంకల్పం, నరసింహనాయుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఠాగూర్, ఆంధ్రుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్, కలిసుందాం రా.. వంటి సినిమాల్లో ఆయన కీలకపాత్రల్లో తెలుగు వారిని మెప్పించారు.. సినిమా రంగంలో ఆయన సేవలకు గానూ 2016లో దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని అందుకున్నారు. 1992లో ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్య పురస్కారం లభించింది.. అదే ఏడాది భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' తోసత్కారం అందుకున్నారు..



# ప్రశస్తమైన తెలుగు సినిమాల సృష్టికర్త




**వ్యక్తిగతం :** కె.విశ్వనాథ్ పూర్తిపేరు కాశీనాధుని విశ్వనాథ్. 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఆయన స్వస్థలం గురించి చెప్పాలంటే గుంటూరుజిల్లా అప్పటి తెనాలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని రేపల్లెకు సమీపంలోని పెదపువివర్రు గ్రామం... బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం పెదపులివర్రు లోనే జరిగింది.. ఆ ఊళ్లో ఎక్కువ రోజులు ఆయన నివాసం ఉండలేదు.. అక్కడి నుంచిఆయన



నివాసం విజయవాడకు మారి ఉన్నత పాఠశాల విద్యను అక్కడేపూర్తిచేశారు. అనంతరం కాలేజీ విద్యను గుంటూరు హిందూకళాశాల, ఏసీ కళాశాలల్లో బిఎస్సీ డిగ్రీ చేశారు.

**సినీ ప్రస్థానం:** కె.విశ్వనాథ్ డిగ్రీ పూర్తిచేయగానే సినిమాలపై ఆసక్తితో అప్పటి మద్రాసులోని ఒక స్టూడియోలోసౌండ్ ఇంజనీర్‌గా సినీ రంగ జీవితాన్ని ఆరంభించారు. అన్నపూర్ణ సంస్థ నిర్మించి 'తోడికోడళ్లు' అనే సినిమాకు పనిచేసే రోజుల్లో దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుతో పరిచయం ఏర్పడింది.. ఆయన వద్ద సహాయకుడిగా విశ్వనాథ్ పనిచేశారు. ఆయనతో కలిసి అన్నపూర్ణ వారి 'ఇద్దరు మిత్రలు', చదువకున్న అమ్మాయిలు', డాక్టర్ చక్రవర్తి సినిమాలు సహాయ దర్శకుడిగా పనిచేశారు. దీంతో విశ్వనాథ్ ప్రతిభను గుర్తించిన అక్కినేని నాగేశ్వరరావు తర్వాతి సినిమాకు దర్శకుడిగా అవకాశం ఇస్తానని వాగ్ధానం కూడ చేశారట.. ఆవిధంగా డాక్టర్ చక్రవర్తి తర్వాత అక్కినేని హీరోగా నిర్మించిన ఆత్మగౌరవం సినిమా తో కె.విశ్వనాద్ దర్శకుడిగా పరిచయం అయ్యారు..

**తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎల్వీప్రసాద్, బిఎన్ రెడ్డి, అక్కినేని నాగేశ్వరరావు, దగ్గుబాటి రామానాయుడు, బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి తర్వాత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును పొందిన దర్శకుడు విశ్వనాథ్**



**విశ్వనాథ్ సినిమాల్లో సంగీతానికి చాలా ప్రాముఖ్యత ఉంటుందనే సంగతి తెలిసిందే.. ఆయన తన సినిమాలకు ఎక్కువా కెవి మహదేవన్ లేదా ఇళయరాజా లను సంగీత దర్శకులుగా ఎంపిక చేసుకునేవారు.. కొన్ని సినిమాల్లో అయితే పండిత హరిప్రసాద్ చౌరాసియా, కేలూచరణ్ మహాపాత్ర,పరోన్ లోవెన్ వంటి ప్రముఖ కళాకారులతోకూడ కలిసి పనిచేశారు.**





ఆరోజుల్లో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో నిర్మాతగా ఉనన గొల్లపూడి మారుతీరావు, రచయిత్రి యద్దనపూడి సులోచనా రాణి ఈసినిమాకు కథను సమకూర్చారు. భమిడిపాటి రాధాకృష్ణ, గొల్లపూడి కలిసి మాటలురాశారు.. దుక్కిపాటి మధుసూదనరావు స్క్రీన్‌ప్లే అందిం చటం జరిగింది.. ఈచిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డు లభించింది.. కాగా 'సిరిసిరి మువ్వ' సినిమాతో విశ్వనాథ్ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కె.విశ్వనాథ్ దాదాపు 60 సినిమాలకు దర్శకత్వం వహించారు.. ప్రముఖ నటుడు జేవీ సోమయాజులుతో చేసిన శంకరా భరణం విజయం సాధించి ఈ సినిమాతో మంచి దర్శకుడిగా పేరు సాధించారు..

**నటుడిగా పలు కీలక పాత్రలు:** దర్శకుడిగానే కాకుండా నటుడిగా కూడ ఆయనపలుచిత్రాల్లో నటించారు. లాహిరి లాహిరి లాహిరి లో.. సినిమాలో హీరో హరికృష్ణకు తండ్రిగా నటించారు.. మిస్టర్ ఫర్ఫెక్ట్ లో హీరోయిన్ కాజల్‌కు తాతగా కన్పించారు.. అంతేకాదు మెగాస్టార్ పవర్ ఫుల్ మూవీ ఠాగూర్‌లో విశ్వనాథ్ సిఎం పాత్రలో హైలెట్‌గా మెప్పించారు. బాలకృష్ణ నటించిన లక్ష్మీనరసింహాలో బాలయ్య తండ్రి పాత్రలో కన్పించారు. ఆ తర్వాత ప్రముఖ నటుడు వెంకటేష్ నటించిన ఆడవారిమాటలకు అర్థాలే వేరులే సినిమాలో త్రిషకు తాతగా మెప్పించారు.

**'శంకరాభరణం' కలికితురాయి..**



కె.విశ్వనాథ్ సినీరంగ జీవితంలో 'శంకరాభరణం' చిత్రం కలికితురాయిగా పేర్కొనవచ్చు. జాతీయ పురస్కారంకూడ అందుకుంది.. ఈసినిమా తెలుగు సినిమాచరిత్రలో కూడ ఒక మైలురాయే.. పాశ్చా త్య సంగీతపు హోరు లో కొట్టుకు పోతున్న జాతీయ సంప్రదాయ సంగీతానికి పూర్వవైభవం పునస్థాపించాలనే ఉద్దేశ్యాన్ని ఈ సినిమాలోఆయన ఆవిష్కరించటం ఆయనకే సాధ్య మైంది.. జాతీయ సంప్రదాయ కళాలకు పట్టం కడుతూ, ఆయన మరిన్ని సినిమాలు చేశారు. 'సాగర సంగమం', శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం,స్వాతికిరణం ఎప్పటికీ మరపు రాని చిత్రాలుగా మిగిలిపోయాయి..

**ఆయన చేసిన చిత్రాలకు వరించిన పురస్కారాలు**





1980–జాతీయ ఉత్తమ కుటుంబ కథాచిత్రం–శంకరాభరణం, 1982 –నర్గీస్‌దత్ జాతీయ సమైక్యతా ఉత్తమ చిత్రం–సప్తపది , 19 84–జాతీయ ఉత్తమ చలనచిత్రం –తెలుగు– సాగర సంగమం, 1986– జాతీయ ఉత్తమ చలన చిత్రం –తెలుగు– స్వాతి ముత్యం, 1988– జాతీయ ఉత్తమ చలన చిత్రం –తెలుగు– శృతిల యలు, 2004 –జాతీయ ఉత్తమ చలన చిత్రం–తెలుగు–స్వరా భిషేకం. 1982– రఘుపతి వెంకయ్య పురస్కారం, 1992– భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' పురస్కారం, 2016– దాదాసాహెబ్ ఫాల్కే పురసాకరం, 1992– 'పద్మశ్రీ' పురస్కారం, 2016 –దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, 2017– జీవిత సాఫల్య పురస్కారం–రోటరీ క్లబ్, 2018– జీవితసాఫల్య పురస్కారం –వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్, 2022–జీవిత సాఫల్య పురస్కారం– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.

– కె.సురేష్‌బాబు













## 'బుట్టబొమ్మ' సినిమాలో కథే హీరో: సిద్ధు జొన్నలగడ్డ

డిజే టిల్లు, భీమ్లానాయక్ వంటి చిత్రాలతో ఘన విజయాలను అందుకున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ ఏడాదిని కూడా అతే ఘనంగా ప్రారంభిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో నిర్మించిన రొమాంటిక్ థ్రిల్లర్ బుట్టబొమ్మ.. గ్రామీణ నేపథ్యంలోరూపొందిన ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు..అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్‌ప్రధానపాత్రలు పోషించారు.. శౌరి చంద్రశేఖర్ రమేష్



దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈనెల 4న ఈచిత్రం ప్రేక్షకులముందుకురాబోతోంది. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను యూనిట్ నిర్వహించింది.. ప్రముఖ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దర్శకుడు మారుతి, సంపత్ నంది, శైలేష్ కొలను, అనుదీప్, లక్ష్మణ్ హాజరయ్యారు.. సిద్ధ జొన్నలగడ్డ మాట్లాడుతూ, సితార అనేది నాకు హోం బ్యానర్‌లాంటిదని అన్నారు. వాళ్ల సినిమా అంటే నా సినిమా లాంటిదే అన్నారు. బుట్టబొమ్మ గురించి చెప్పాలంటే కథే ఈసినిమా హీరో అన్నారు. ఈసినిమా ఎంత సాఫ్ట్‌గా ఉంటుందో అంతే వైల్డ్‌గా ఉంటుందన్నారు. అసలు ఈసినిమాను నేను చేయాలని, కానీ కొన్ని కారణాల వల్ల చేయలేకపోయానని అన్నారు. అందరినీ ఆశ్చర్యపరుస్తుందన్నారు. అంత అద్భుతంగా ఉంటుందన్నారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, ఈసినిమాకు టైటిల్ కరెక్ట్‌గా సరిపోతుందన్నారు. ఇంతమచి టీంతో తెలుగులో రూపొందించటం సంతోషంగా ఉందన్నారు. ట్రైలర్‌చాలా బాగుందన్నారు. టీం అంతా కష్టపడి పనిచేశారన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సంపత్‌నంది, చిత్ర దర్శకుడు రమేష్, అనిఖా సురేంద్రన్, సూర్య, దర్శకుడు శైలేష్ కొలను, దర్శకుడు అనుదీప్ తదితరులు మాట్లాడారు.

## ఓనం కానుకగా 'కింగ్ ఆఫ్ కొత్త'

పాన్‌ఇండియా స్టార్ దుల్కర్ సల్మాన్ సినీపరిశ్రమలో విజయవంతంగా 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన పాన్‌ఇండియా మూవీ 'కింగ్ ఆఫ్ కొత్త' 2023 ఓనం రోజున ప్రేక్షకుల ముందకు రాబోతోంది.. ఈ భారీ బడ్జెట్ చిత్రం సెకండ్ లుక్ పోస్టర్ ఇప్పటికే అభిమానుల్లో సందడి చేస్తోంది.. ఆయనతొలి చిత్రం సెకండ్ షోలోఅందరూ ఇష్టపడే గెటప్ లాగానే, అభిలాష్ జోషి దర్శకత్వం వహించిన ఈచిత్రంలో దుల్కర్ రగ్డ్ లుక్ ఈపోస్టర్ లో అలరిస్తోంది.. జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్న కింగ్ ఆఫ్ కొత్త చిత్రం షూటింగ్ తమిళనాడులోని కరైకుడిలోజరుగుతోంది.. అభిలాష్, ఎన్ చంద్రన్ రాసిన ఈచిత్రం పాన్‌ఇంఇయా స్టార్ నెక్ట్స్ బ్లాక్ బస్టర్ అవుతుందని భావిస్తున్నారు.



## 'సూర్యాపేట్ జంక్షన్'



'కొత్తగా మా ప్రయాణం' ఫేం ఈశ్వర్ హీరోగా, నైనా సర్వర్ హీరోయిన్‌గా కథనం ఫేం నాదెండ్ల రాజేష్ దర్శకత్వం లో యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై అనిల్‌కుమార్ కాట్రగడ్డ, ఎన్ఎస్ రావు, విష్ణు వర్ధన్‌లు కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రం టీజర్‌ను హీరో ఈశ్వర్ విడుదల చేశా రు.అనంతరం ఆయన మాట్లా డారు. టీజర్‌ను చూసిన వారందరూ చాలా బాగుందని ప్రశంసిస్తున్నారని, మా కష్టానికి ఊపిరి పోసినట్టు అన్పించిం దన్నారు. నా కథను నమ్మి రాజేష్‌గారు నాతో రెండున్నరేళ్ల జర్నీచేశారని, ఈ అవుట్‌పుట్ రావటానికి కారణం మా డైరెక్టర్ గారే అన్నారు. యదార్థ సంఘటన కథతో సినిమాటిక్‌గా మలచుకుని సినిమా పూర్తిచేశామన్నారు. హీరోయిన్ నైన సర్వార్, దర్శకుడు రాజేష్ ప్రొడ్యూసర్ నల్లపల్లి శ్రీనివాస్, నటుడు బాషా తదితరులు మాట్లాడారు.

# మహిళా రైతులకు అండగా..



బ్యాంకువాళ్లు ఇచ్చిన లోన్ కాగితాలని ఎక్కడా తడబడకుండా చకాచకా పూర్తిచేసింది బిబిజాన్. తనపక్కన చదువురాక ఆ కాగితాలు నింపడానికి ఇబ్బంది పడుతున్న తోటి ఆడవాళ్లకీ సాయం చేసింది. రెండేళ్లక్రితం వరకూ బ్యాంకు రుణాలపై ఏమాత్రం అవగాహన లేని ఈ గ్రామీణ మహిళ ఇప్పుడు వెయ్యిమంది రైతులకు అండగా నిలిచిన ఓ అగ్రిప్రెన్యూర్ అంటే ఆశ్చర్యంగానే ఉంటుంది.

దార్వాడ్ జిల్లాలోని.. కందగోళ్ తాలూకాలోని తీర్థగ్రామం 38 ఏళ్ల బిబి జాన్ స్వస్థలం. నాలుగేళ్ల క్రితం స్వయం సహాయక బృందంలో సభ్యురాలిగా చేరే అవకాశం ఉందని తెలిసి దరఖాస్తు చేసుకుందామనుకుంది. అత్తమామలు, భర్త ఒప్పుకోలేదు. 'ఇలాంటివి మన ఇంటావంటా లేవు. గడప దాటకూడద'న్నారు. ఎంతో శ్రమపడి వాళ్లని ఒప్పించింది. త్వరలోనే ఆ బృందానికి నాయకురాలిగా మారింది. పద్నాలుగు మంది సభ్యులున్న ఆ స్వయం సహాయక బృందాన్ని నడిపిస్తూ.. చిరుధాన్యాలని ప్రాసెస్ చేసే ఒక యూనిట్‌ని నడిపిస్తోంది. ఇందుకు కావాల్సిన చిరుధాన్యాలని వెయ్యిమంది రైతుల నుంచి సేకరిస్తూ వారికీ ఉపాధి కల్పిస్తోంది. 'నేను బిఎ చదివా. మా ఊర్లో చాలామంది ఆడవాళ్లు హైస్కూల్ కూడా దాటని వాళ్లే. వీళ్లలో చాలామంది వ్యవసాయ కూలీలుగా ఉండేవారు. సాగు లాభ సాటిగా లేకపోవడంతో.. వస్త్ర పరిశ్రమల్లో రోజు కూలీలుగా కుదిరారు. వ్యవసాయ పనులకు దూరమైన అలాంటి వాళ్లందర్నీ ఏకం చేసి.. సహజ సమృద్ధ అనే స్వచ్ఛంద సంస్థ. సహజ వనరుల్ని వాడుకుని ఉపాధి పొందేలా, సొంతంగా తమకాళ్లపై తాము నిలదేలా శిక్షణ ఇచ్చింది. ఆ సంస్థే పెట్టుబడి పెట్టి చిరు ధాన్యాలని ప్రాసెస్ చేసే యూనిట్ ఏర్పాటు చేసింది. ఇది పూర్తిగా సౌరశక్తితో నడుస్తుంది. విద్యుత్ వినియోగం తక్కువ. మొదట మూడొందల మంది రైతుల నుంచి చిరుధాన్యాలని కొని ప్రాసెస్ చేసి వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేసేవాళ్లం. తర్వాత మాతో కలిసి పనిచేయాలనుకొనే రైతుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. విత్తనాల కోసం మరొకరిపై ఆధారపడకుండా సొంతంగా ఒక సీడ్ బ్యాంకుని ఏర్పాటు చేసి రైతులకు సాయంగా ఉంటున్నాం. మా నాన్న ఆడపిల్లలకు చదువు ముఖ్యమని భావించారు. అందుకే బిఎ వరకూ చదివించారు కానీ పెళ్లైన తర్వాత నా చదువు ఎక్కడా అక్కరకు రాలేదు. గ్రూపులో చేరిన తర్వాత మళ్లీ బుక్ కీపింగ్, లెక్కలు వంటి వన్నీ సొంతంగా నేర్చుకున్నా. మొదట్లో వద్దన్న మావారు ఇప్పుడు నా సామర్థ్యం చూసి మెచ్చు కుంటున్నారు. నాలానే ఎంత మంది అమ్మాయిలు ఇంటికే పరిమితం అయ్యారు. వాళ్లు బయటకు రావాలి. సొంతగా ఉపాధి బాట పట్టించాలనేది నా లక్ష్యం' అంటోంది బిబి జాన్.



# ఈ కాలంలో ఇలా తాగండి..



చలికాలంలో సహజంగానే దప్పికుండదు. అలాగని వదిలేస్తే శరీరానికి కావాల్సిన నీరు అందదు. ఫలితమే దేనిమీదా ఆసక్తి లేకపోవడం, అలసట.. కొన్నిసార్లు చర్మ, అనారోగ్య సమస్యలకు దారితీయొచ్చు. వాటన్నింటి నుంచీ తప్పించుకోవాలి?

- టీ.. ఈ కాలం బోర్ కొట్టనిది ఏదైనా ఉందంటే టీనే! వెచ్చగా తాగుతోంటే ఉత్సాహమొచ్చినట్లు అనిపిస్తుందని ఎన్ని సార్లైనా తాగేస్తుంటాం. కెఫిన్ శరీరంలోకి అధికంగా చేరినా సమస్యే! బదులుగా చామంతి టీని తాగండి. ఒళ్లు నొప్పులు, నిద్రలేమి, ఆందోళన, కడుపుబ్బరం వంటివి దూరమై చక్కని నిద్రా దరి చేరుతుంది.
- ఇంట్లో వాళ్లకి జలుబు చేసినప్పుడు పాలల్లో పసుపు వేసిస్తుంటాం. ఈ బామ్మల చిట్కా నలతగా ఉన్నప్పుడే కాదు. రోజూ ప్రయత్నించొచ్చు. శరీరానికి వెచ్చదనాన్ని ఇవ్వడమే కాదు జలుబు లక్షణాలను దూరం చేయడం, చక్కని నిద్ర పట్టేలా చేయడంలోనూ సాయపడుతుంది. పాలు శరీరాన్ని హైడ్రేట్ చేస్తే.. పసుపు ఆరోగ్యాన్నిస్తుంది.
- శీతకాలం ఆహారం త్వరగా జీర్ణమవదు. కాబట్టి. నీటితోపాటు పోషకాలు, ఫైబర్ వంటివీ అందేలా చూసుకోవాలి. క్యారెట్, బీట్‌రూట్, టొమాటో.. వంటి వెజిటబుల్ జ్యూసులు, తాజా ప ండ్ల రసాలకు పుదీనా, కొత్తిమీర వంటివి చేర్చి తీసుకోండి శరీరానికే కాదు. ముఖానికీ' తేమ అందుతుంది.
- చలి గాలికి నోటికి తిండి సహించదు.. పిల్లలూ వద్దని మారం చేస్తుంటారు. అందుకే ఓ పూట సూప్‌ని తప్పని సరి చేయండి. జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది. ❑

# అందమైన పూల లాకెట్స్



నెక్లెసులూ హారాలు కంటెలూ గుండ్ల గొలుసులూ ఇలా నగల్లో చాలారకాలే ఉన్నా పెండెంట్ లేదా లాకెట్టు గొలుసులకో ప్రత్యేక స్థానం ఉంది. మిగిలినవన్నీ వేడుకల సమయంలోనే ధరిస్తే పెండెంట్‌తో కూడిన చెయిన్లను రోజువారీ వేసుకుంటుంటారు. పూలబొకేల్నీ బుట్టల్నీ కూడా పూలు విరిసాయా అన్నంత అందంగా తయారు చేస్తున్నారు. వీటిల్లో కూడా గులాబీలు చామంతలూ లిల్లీలూ ఇలా అన్ని రకాల పూలనూ చొప్పించడంతో అవి మన వాళ్లకీ తెగ నచ్చేయడంతో నయా ఫ్యాషన్‌గా మారి పోయాయి. బుట్టల



లాకెట్లలా చేయించు కుని మెడలో వేసుకుంటు న్నారు. అదే మంటే పూలను చూస్తే కలిగే ఆనందమే వేరు. అవి ఆశావాదానికీ సంకేతాలు. అందుకే ఎవరికైనా శుభాకాంక్షలు చెప్పేటప్పుడూ ఆరోగ్యం బాగా లేనప్పుడూ పూలనే కానుకలుగా అందిస్తుంటాం. అలాంటి పూలు మన మెడలోనే నిత్యం కళ్లముందు ఉండే మనకీ వాటిని చూసేవాళ్లకీ కూడా ఆనందంగా ఉంటుంది అంటూ భారీ విరవణే ఇస్తున్నారు. అనడమే కాదు, వజ్రాలూ పచ్చలూ నీలాలూ వంటి రత్నాలూ ముత్యాలూ పగడాలతో పొదిగిన అందమైన లాకెట్ల వేసుకుని కొత్త ఫ్యాషన్ కనిపెట్టినట్లు తెగ పోజు కొడుతున్నారు. అప్పట్లో వీటిని లిటిల్ గార్డెన్ డిజైన్ అనేవారట. ఎక్కువగా బ్రూచ్‌ల్లోనూ పెండెంట్ల లోనూ ఈ బొకేలూ బుట్టలూ కనిపించేది. మొదట్లో వీటిని బంగారపు పూత పూసిన వెండితోనే అందంగా చెక్కేవారట. ఆ తర్వాత గాజురాళ్లూ, రైన్ స్టోన్సూ పొదగడంతోబాటు పూరేకుల కోసం ఎనామిల్ పూత పూసే వారు. ఆపై రంగులరాళ్లూ ముఖ్యంగా కోరల్, జుడ్, ముత్యాలూ పచ్చలూ నీలాలూ వంటి రత్నాల్నీ వజ్రాల్నీ పొదిగి నిజంగానే అల్లికేకాదు, పూరేకుల సొగసు సైతం స్పష్టంగా అందంగా కనిపించేలా చెక్కు తుండటంతో వాటిమీద నుంచి చూపు తిప్పుకోవడం ఎవరికైనా కష్టమే. అందు కే ఈ పూలబొకేలూ బుట్టలూ అమ్మాయిలకు తెగ నచ్చేస్తున్నాయి. ❑





# అతి మంచిది కాదు..

అతి వద్దు

పిల్లలకు మంచి చెడులు నేర్పాలి. అంతమాత్రాన.. వారు చేసే ప్రతి పనినీ గమనించడం, చేయిపట్టి చేయించడం, వారి ప్రతి నిర్ణయానికీ షరతులు విధించడం వంటివి సరికాదంటారు మనస్తత్వ నిపుణులు. ఓవర్ పేరెంటింగ్‌గా పిలిచే ఈ విధానంతో భవిష్యత్తులో సొంతంగా ఆలోచించే శక్తికీ, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలకూ దూరమవుతారని హెచ్చరిస్తున్నారు.

వారి కెరియర్‌కు ప్రతి బంధకంగా మారుతుంది. తోడుగా ఉంటూనే, వారికి సంబంధించిన అంశాల్లో ఛాయిస్ తీసుకోవడానికి అవకాశమివ్వాలి. చిన్నచిన్న సమస్యలకు పరిష్కారాలను వారినే ప్రయత్నించమని చెప్పాలి. అలా కాకుండా వారికెదురయ్యే ప్రతి సమస్యకూ.. పెద్ద వాళ్లే ఆలోచిస్తే ముమ్మందు సొంతంగా నిర్ణయం తీసుకోవడానికి ధైర్యం చేయలేరు. వేసే అడుగులో పొరపాట్లు దొర్లినప్పుడు దానిపై అవగాహన కలిగించి సరిదిద్దుకోవడమెలాగో నేర్పాలి. అలా కాక పెద్దవాళ్ల మాటలు వినకపోతే ఇలాగే జరుగుతుందంటూ విమర్శలు మొదలుపెడితే వైఫల్యాన్ని విజయాలుగా మార్చుకోవడమెలాగో ఎప్పటికీ తెలుసుకోలేరు. కొత్త ప్రయత్నాలు చేయడానికీ వెనుకాడతారు. ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోలేని స్థాయికి చేరతారు.



**సహనంగా..** సరైన నిర్ణయం తీసుకోక తప్పటడుగు వేస్తారేమో అని ముందుగానే భయంతో అడ్డుపడకుండా, సహనంగా పిల్లలను ప్రోత్సహించాలి. పెద్దవాళ్లు చెప్పే పాఠాలుకన్నా, వైఫల్యాల నుంచి మరింత తేలికగా సరైన మార్గాన్ని ఎంచుకోవడానికి అవకాశం ఉందంటున్నారు నిపుణులు. సైకిల్ నేర్చుకొంటే కింద పడిపోతావని పూర్తిగా దానికి దూరంగా ఉంచితే ఏమవుతుంది? ఎప్పటికీ నేర్చుకోలేరు. అలా కాకుండా, పిల్లలు కింద పడకుండా తొక్కడం నేర్పే శిక్షకుడిలా పెద్దవాళ్లు మారాలి. వారికి సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని అనుసరించి నీడలా వెంటాడటం కన్నా.. స్వేచ్ఛనిచ్చి చూడాలి. అది సొంత నిర్ణయాలు తీసు కోవడం నేర్పుతుంది. ప్రతి విషయానికీ ముందుకు ముందే సలహాలివ్వకూడదు. అప్పుడే వారికి ఆలోచించడమెలాగో తెలుస్తుంది. అవసరమైనప్పుడు మాత్రం సూచనలిస్తూ.. పిల్లలకు తల్లిదండ్రులు స్ఫూర్తిగానూ నిలిస్తే చాలు భవిష్యత్తుకు కావాల్సిన నైపుణ్యాలను వారే అందుకొంటారు. ❑

పిల్లలను పట్టించు కోకుండా ఉండే పెంపకంవల్ల కలిగినట్టే, ఓవర్ పేరెంటింగ్‌తోనూ నష్టం ఉంటుందంటున్నారు నిపుణులు. చిన్నారులకు ప్రతి విషయంలో తల్లిదండ్రులు చేదోడువాదోడుగా ఉండాల్సిన అవసరమెంతో ఉంది. అయితే ఎదుగుతున్నప్పుడూ.. అదే అనుసరిస్తే అది

## చెలి చిట్కా



దోమల బెడద ఎక్కువగా ఉందా.. ఓ గ్లాసు నీటిలో నాలుగు టీస్పూన్ల ఆవనూనె కలపండి దీనిని పడక గదిలో ఓ మూల ఉంచండి. ❑

# కేన్సర్‌పై విజయం

నేడు వరల్డ్ కేన్సర్ డే



కేన్సర్‌ను జయించిన వారు, కేన్సర్ మహమ్మారి చేతుల్లో అంతమై పోయిన వారూ.. ఇద్దరూ ఉంటున్నా రు, ఈ వ్యాధి పట్ల అందరిలో ఎంతో కొంత అయోమయం, భయం, సందేహాలు నెలకొని ఉంటున్నాయి. తొలి దశలో గుర్తిస్తే ఈ వ్యాధిని చికిత్సతో లొంగదీయవచ్చు. కేన్సర్ సోకిన అవయాన్ని బట్టి లక్షణాలు మారతాయి. అన్ని రకాల కేన్సర్‌లలో సాధారణ లక్షణాలన్నీ ఒకే తీరులో ఉంటాయి. అవి.. తీవ్రమైన అలసట, జ్వరం, అకారణంగా బరువు.. రోగనిరోధక శక్తి.. ఆకలి తగ్గడం, వాంతులు, విరోచనాలు, రక్తహీనత.

**కేన్సర్‌ను ముందుగానే కనిపెట్టవచ్చా?** లేదు. కేన్సర్ సోకిన అవయవాన్ని బట్టి బయప్సీ, ఎఫ్ఎన్ఎ టెస్ట్ బ్లడ్ మార్కర్స్, ఎక్స్ రే, సిటిస్కాన్.. ఇలా పరీక్షలు ఉంటాయి. సర్వికల్ కేన్సర్‌ను పాప్ స్మియర్‌పరీక్ష ద్వారా ముందుగానే గుర్తించే వీలుంది.

**కేన్సర్ టీకా ..** గర్భాశయ ముఖద్వార కేన్సర్ సోకకుండా మాత్రం టీకా అందు బాటులో ఉంది. 9 ఏళ్ల వయసు నుంచి పెళ్లీడు వచ్చేవరకూ ఉన్న (లైంగిక జీవితం ప్రారంభానికి ముందు) అమ్మాయిలు ఈ టీకా వేయించుకోవాలి.

**కేన్సర్ నివారణ మన చేతుల్లో....** సర్వికల్ కేన్సర్ మినహా మరే ఇతర కేన్సర్‌లకు కచ్చితమైన కారణం తెలియదు కాబట్టి నివారణ మన చేతుల్లో లేనట్లే! అయితే పీచు పదార్థాలు ఉంటే పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, కాలుష్యం, రసాయనాలు, ధూమపానం, మద్యపానా లకు దూరంగా ఉండడం, ఇన్‌ఫెక్షన్లు సోకకుండా చూసుకోవడం ద్వారా కొంత మేరకు రక్షణ పొందవచ్చు.

**కేన్సర్ వంశపారంపర్యమా?** మిగతా కేన్సర్‌లకంటే రొమ్ము కేన్సర్ రక్త సంబంధీకుల్లో ఉంటే, సంక్రమించే అవకాశాలు ఎక్కువ పరీక్షల ద్వారా ఈ కేన్సర్ వచ్చే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టవచ్చు అయితే వంశంలో రొమ్ము కేన్సర్ చరిత్ర లేకపోయినా, మహిళలకు సోకుతోంది కాబట్టి ప్రతి మహిళా 20 ఏళ్ల వయసు మొదలుకుని అప్రమత్తంగా వ్యవహరించాలి. రుతుక్రమం మొదలైన ఏడో రోజు వేళ్లతో గడ్డల కోసం రొమ్ములను పరీక్షించుకోవాలి. 30 లేదా 40 ఏళ్ల వయసు నుంచి మమోగ్రామ్ ఏడాదికోసారి చేయించుకుంటే రొమ్ము కేన్సర్‌ను ముందే కనిపెట్టవచ్చు.

**కేన్సర్‌పై జయాపజయాలు! ....** కేన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రవర్తిసుంది. కేన్సర్‌ను కనుగొన్న దశ, కేన్సర్ గడ్డ స్వభావం, దశ, అది ఒక చోటకే పరిమితమైంది? వేరే చోటికి పాకిందా? అనే అంశాల మీద చికిత్స ఫలితం ఆధారపడి ఉంటుంది.

సర్జరీ, మందులు, థెరపీలు కూడా ఇవే అంశాల మీద ఆధారపడి ఉంటాయి. గ్రేడింగ్ కూడా కీలకమే!

**కేన్సర్ చికిత్స ..** కేన్సర్ చికిత్సలో దుష్ప్రభావాల తీవ్రత పూర్వంతో పోల్చుకుంటే తగ్గింది. వైద్య సలహాలు పాటించడం, అన్ని సదు పాయాలూ ఉన్న అనుభవజ్ఞులైన వైద్యులను కలవడం, మనోధైర్యం పెంపొందించు కోవడం, యోగా, ధ్యానం సాధన చేయడం లాంటి నియమాలు అనుసరించాలి. అలాగే ఎటువంటి



పత్యం పాటించ కుండా పౌష్టికా హారం తీసు కోవాలి. కీమో థెరపీ, రేడియో థెరపీలతో పాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీ హోల్ సర్జరీలు కూడా కేన్సర్ చికిత్సలో అను సరిస్తున్నారు. సర్జరీ కీమో, రేడియేషన్ తర్వాత కూడా క్రమం తప్పకుండా చెకప్స్‌కు వెళ్తూ, పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. అలా జాగ్రత్తలు పాటిస్తూ చికిత్స తర్వాత మొదటి ఐదేళ్లలో కేన్సర్ తిరగబెట్టకపోతే భవిష్యతుత్తులో మరోసారి కేన్సర్ వచ్చే ప్రమాదం తక్కువ. అయినప్పటికీ ఇరవై ఏళ్ల విరామంతో కేన్సర్ తిరగబెట్టిన సందర్భాలూ ఉన్నాయి కాబట్టి కేన్సర్ అదుపులో ఉంది అనుకోవాలి. అంతేగానీ కేన్సర్ మీద విజయం సాధించాం అనుకోకూడదు. ❑

# తీవ్ర భావం

'అమ్మ దర్శనం పొందలేదని తీవ్రంగా బాధపడుతున్నాను. ఆ దారుణ వ్యధ మెలిపెట్టి తడిబట్టను పిండేట్లు నా హృదయాన్ని పిండివేయ సాగింది. ఈ జన్మలో నాకు ఆమె సాక్షాత్కార భాగ్యం లభించదేమో అన్న ఘోర అశాంతీ, భయమూ నన్ను క్రమ్ముకొన్నాయి. వియోగతాపం దుర్భరమైంది. ఎందుకు ఈ బ్రతుకు అనిపించింది. హఠాత్తుగా నా దృష్టి గుళ్లోని ఖడ్గం మీద పడింది. జీవితం అంతంచేసుకో నిశ్చయించుకొని, పిచ్చివాడిలా అక్కడకు పరుగెత్తి ఖడ్గం పుచ్చు కొన్నాను. అకస్మాత్తు గా అమ్మ అద్భుత దర్శనం కలిగింది'. కాళికాదేవి భక్తుడైన రామకృష్ణ పరమహంస మాటలు ఇవి. భోధి ధర్మ గోడవైపు ముఖంపెట్టి మూట్లాడేవాడు. ఒకసారి ఆయన మాటలు వినదలచి ఒక వ్యక్తి వచ్చాడు. బోధిధర్మ అతనితోకూడా అలాగే గోడవైపుకు చూస్తూ పన్నెండు గంటలు మాట్లాడాడు. అంత మధురమైన బోధను వినిన ఆ వ్యక్తికి బోధి ధర్మ ముఖారవిందాన్ని చూడాలనిపించింది. కానీ బోధి ధర్మ అంత సులభంగా ఉత్తుత్తి మాటలకు లొంగేవాడుకాదని గ్రహించి తన ఒక చేతిని నరికి బోధి ధర్మముం ఉకువేసి, గురువుగారూ! మీరు ఇటువైపు, నా వైపు తిరిగి మీ ముఖాన్ని చూపకపోతే నా తలను నరికి వేసుకొంటాను అన్నాడు. అప్పుడు బోధిధర్మ, వద్దు, నీవు చేసిందే చాలు శ్రద్ధను తెలుపటానికి అంటూ అతనివైపు తిరిగి అతనితో సంభాషించి అతని సందేహాలను తీర్చాడు ఆ వ్యక్తికున్న తీవ్ర జజ్ఞాసను తెలుపుతుంది ఈ సంఘటన. ఆంగ్లేయులు కుమర్‌సింగ్ వెంటబడ్డారు. కుమర్‌సింగ్ గంగానది వరకు సాగివెళ్లాడు. ఈ జాతీయ వీరుడు నదీ మధ్యములో ఉండగా శత్రువులు ఆ వృద్ధుడు దానిని కూడా లక్ష్యపెట్టలేదు. మణికట్టు వేలాడుతూ అడ్డంగా ఉండేసరికి రెండవ చేత కత్తి ధరించి మోచేతి వరకు తెగనరికి 'అమ్మా, గంగా భవానీ' నీ ప్రియసుతుని ఈ ఆఖరి కానుకను స్వీకరించు, అంటూ నదిలో వదిలాడు. ఇది కుమర్ సింగ్ తీవ్రదేవ భక్తిని సూచిస్తుంది. ధైర్యాన్ని, సహనాన్ని సూచిస్తుంది.



**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# అల్లంతో ముంజేతుల మెరుపు

వేళ్లకు ఉంగరాలు, నఖ సౌందర్యానికి రంగులు వేసినంత మాత్రాన చేతికి అందం రాదు. ముంజేనతులు మెరుపులీనితేనే. మిగతావన్నీ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వంటింటి పదార్థాలతోనే ముంజేతులను తళుక్కుమనేలా చేసుకోవచ్చుంటున్నారు చర్మసౌందర్య నిపుణులు.

**విటమిన్ ఈ....** చర్మంపై పేరుకొన్న మృత కణాలను తొలగించడానికి విటమిన్ ఈ మసాజ్ మంచి ప్రయోజనాన్నిస్తుంది. రెండు చెంచాల బ్రౌన్ షుగర్‌కు అయిదారు చుక్కల విటమిన్ ఈ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని రాసి 2,3 నిమిషాలు స్క్రబ్ చేసికడిగితే చాలు. చర్మం కాంతులీనుతుంది.



**చక్కెరతో....** చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె కలిపిన మిశ్రమానికి పావ కప్పు చొప్పున చక్కెర, సీసాల్ట్, అయిదారు చుక్కల నిమ్మరంస వేయాలి. మరోసారి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మూడునాలుగు నిమిషాల తర్వాత శుభ్రం చేయాలి. పొడారి, నల్లబడిన చర్మం మృదువుగా, మెరిసేలా మారుతుంది.

**కాఫీపొడితో...** చర్మాన్ని పూర్వపుస్థితికి తీసుకొచ్చి మెరిసేలా కాఫీపొడి చేయగలదు. మూడు చెంచాల కాఫీ పొడి, రెండు చెంచాల కొబ్బరినూనె, చెంచా చక్కెర కలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మృదువుగా రుద్దాలి. ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగితేచాలు. చేతుల చర్మంపై చేరే మురికిని ఎప్పటికప్పుడు తొలగించకపోతే ముంజేతులు, వేళ్ల కణుపుల వద్ద నలుపు దనంతోపాటు పొడిబారినట్లు మారుతుంది. ఈ మురికిని స్క్రబ్బింగ్‌తో పోగొట్టొచ్చు. దీని కోసం.. కప్పుఎప్సమ్ సాల్ట్‌లో కప్పు ఆలివ్ లేదా గ్రేప్ సీడ్ ఆయిల్‌నుకలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి రెండుమూడు నిమిషాలు మృదువుగా స్క్రబ్ చేసి కడిగితేచాలు. చర్మమంతా మృదువుగా, మెరుపులీనుతుంది.

**అల్లంతో......** 100 గ్రాముల అల్లంను చెంచా కొబ్బరినూనె కలిపిన పావుకప్పు నీటిలో వేసి బాగా మరిగించి చల్లార్చి వడకట్టాలి. నీటిలో నానబెట్టి మిక్సీలో వేసిన 3.4 బాదం పప్పుల మిశ్రమాన్ని ముందుగా వడకట్టి ఉంచిన అల్లం నీటికి కలపాలి. ఇందులో చెంచా చెక్కరవేసి ముంజేతులకు రాసి స్క్రబ్ చేసి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చాలు చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. ❑

# ఇందులో పోషకాలు.. మెండు

పుట్టగొడుగుల్లో కెలొరీలు, పిండి, కొవ్వు పదార్థాలు తక్కువ. ఇందులో పీచు పదార్థాం ఎక్కువగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంచి గుండెనిఆరోగ్యంగా ఉంచు తాయి. బరువు తాగ్గాలనుకునే వారు వీటిని తినడం మంచిది.



- మష్రూమ్స్‌లో విటమిన్– సి అధికంగా ఉం టుంది. ఇది శరీరంలోని హాని కలిగించే ఫ్రీ రాడి కల్స్‌ను తొలగించడంలో సహాయ పడు తుంది. వీటిని తినడం వల్ల మధుమేహం మచ్చే ముప్పు తక్కువగా ఉంటుంది.
- పొటాషియం, మెగ్నీయం ఖనిజాలు పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును క్రమబద్ధీ కరించి, ఎముకలు బలంగా మారడానికి ఉపయోగపడతాయి.
- ఇందులో సెలీనియం సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగు తుంది. అంతేకాకుండా ఇది థైరాయిడ్ గ్రంథి పని తీరునూ మెరుగుపరు స్తుంది.
- పుట్ట గొడుగుల్లోని కాపర్ ఎర్ర రక్తకణాలు పెరగడానికి తోడ్పడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది. ❑

# గవాస్కర్‌ట్రోఫీ తొలి టి20కి భారత్ జట్టు ఇదే!



**న్యూఢిల్లీ:** భారత్‌లో ఈనెల 9వ తేదీనుంచి జగరనున్న గవాస్కర్ ట్రోఫీకిగాను భారత్‌జట్టును బిసిసిఐ సిద్ధంచేసింది. కెప్టెన్‌గా రోమిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్‌ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, కెఎస్‌భరత్ వికెట్‌కీపర్‌గా ఉంటారు. ఆతడితోపాటు ఇషాన్‌కిషన్, రవిచంద్రనన అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్/కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు కూడా ఉంటారని చెపుతున్నారు. టీమింబడియాలో ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. స్పిన్‌కు అనుకూలమైన వికెట్‌నే తొలి టెస్ట్‌కు సిద్ధంచేయనున్నారు. రవిచంద్రన్ అశ్విన్ జడేజాలు స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఉంటారు.మూడో స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ అక్షర్‌పటేల్‌లమధ్యనే పోటీ ఉంది. బ్యాటింగ్ డెప్త్‌కావాలనుకుంటే అక్షర్‌ను జట్టులోకి తీస్తారు. లేదంటే కుల్దీప్‌కు ఛాన్స్ వస్తుంది. పేసర్లుగా మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీలు ఉంటారు. ఎవరైనా గాయపడితే తప్ప జట్టులో మార్పులుండవని అంచనా. ఇక ఓపెనర్‌గాశుభ్‌మన్‌గిల్, రాహుల్‌లలోరోహిత్‌శర్మకు ఎవరు ఉంటారన్నది ఉత్కంఠగా ఉంది. గిల్ ఓపెనర్‌గా రావచ్చు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వరుస సెంచరీలతోజోరుమీదున్న ఆతడికే ఓపెనర్ అవకాశం ఉంటుంది. వైస్‌కెప్టెన్ కెఎల్‌రాహుల్ మిడిలార్డర్‌లో ఉంటాడు. రాహుల్ ఓపెనర్‌గా వస్తే గిల్‌ను మిడిలార్డర్‌లో ఆడిస్తారు. ఛతేశ్వర్‌పుజారా మూడోస్థానంలో వస్తే కోహ్లీ నాలుగోస్థానంలో బరిలోకి వస్తాడు. ఐదోస్థానంలో రాహుల్ ఉంటాడు. సూర్యకుమార్‌యాదవ్‌కు తుదిజట్టులో చాన్స్ కష్టమేనని చెప్పాలి. ఆతడు టెస్ట్ అరంగేట్రంకోసం మరికొన్నిరోజులు వేచిఉండాల్సిందే. ఇక వికెట్‌కీపర్‌గా తెలుగుతేజం కెఎస్‌భరత్‌కు తుదిజట్టులో ఆడే ఛాన్స్‌వస్తుంది. రిషబ్‌పంత్‌లాగా అటాకింగ్ బ్యాటింగ్ ఆప్షన్ ఉండాలంటే కెఎస్‌భరత్‌కు రిక్తహస్తమే ఉంటుంది. లేదంటే కీపర్‌గా భరత్ ఖరారు అవుతాడు.

## 13,14 తేదీల్లో ఉమన్ ప్రీమియర్ లీగ్ ప్లేయర్ల వేలం




ముంబయి: మహిళల ఐపిఎల్ ఫ్రాంచైజీలను భారీ మొత్తానికి కట్టబెట్టిన బిసిసిఐ ఇపుడుప్లేయర్ల వేలానికి సిద్ధం అవుతోంది. ఈనెల 13న ముంబైలో ప్లేయర్ల వేలం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లలో ఉంది. న్యూజిలాండ్‌తోమూడో టి20 సందరనర్భుభంగా నిర్ణయించినట్లు సమాచారం. వేలానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈనెల 13 లేదా 14న ఉంటుందని అంచనావేస్తున్నారు. కొత్తలీగ్‌కాబట్టి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, ప్రతి ప్లేయర్‌గురించి అన్ని విషయాలను మేం తెలుసుకోవాలనఇస ఉంటుందని ఆదాని స్పోర్ట్స్‌లైన్‌ప్రతినిధి ఒకరు తెలిపారు. మొత్తం వెయ్యిమంది ప్లేయర్లు వేలం కోసం రిజిస్టరుచేసుకున్నారు. వుమణనప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లుంటాయి. మ్యాచ్‌లన్నీ ముంబయిలోని బర్‌బోర్న్ స్టేడియం, డివై పాటిల్‌స్టేడియం వేదికగా నిర్వహిస్తారు. లీగ్‌మార్చి తొలివారంలోప్రారంభం అయి చివరివారంలోముగుస్తుంది. ఐదు జట్ల విక్రయాలద్వారా బిసిసిఐకి 4669.99 కోట్లు రాబడులు వచ్చాయి ఐదేళ్లమీడియా రైట్స్‌ను రిలయన్స్‌కు చెందిన వయాకామ్‌సంస్థ 951కోట్లకు కొనుగోలుచేసింది. అహ్మదాబాద్, ముంబయి, బెంగలూరు, ఢిల్లీ, లక్నో బేస్‌ఫ్రాంచైజీలకోసం మొత్తం 30 కంపెనీలు పోటీపడ్డాయి. కాగా ఆదానిగ్రూప్,ముంబయి ఇండియన్స్, ఆర్సీబి, ఢిల్లీ కేపిటల్స్, కాప్రిగ్లోబల్‌సంస్థలు ఫ్రాంచైజీలు దక్కించుకున్నాయి.

## గుజరాత్ జెయింట్స్ హెడ్‌కోచ్‌గా హేన్స్




**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మకంగా త్వరలో ప్రారంభం కానున్న మహి ళల ప్రీమియర్‌లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ తన జట్టు ప్రధాన కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీక్రికెటర్ రాచెల్‌హేన్స్‌ను నియ మించింది. అలాగే తుషార్ అరోథేను బ్యాటింగ్‌కోచ్‌గాను, భారత మాజీ స్పన్నర్ నూషిన్ ఆల్‌ఖదీర్‌ను బౌలింగ్‌కోచ్‌గా గుజరాత్ ఎంపికచేసింది. తొట్టతొలి అండర్19 మహిళల టి20 ప్రపంచ కప్‌ను సొంతంచేసుకున్న భారత జట్టుకు ప్రధానకోచ్‌గా నూషిన్ ఆల్‌ఖదీర్ పనిచేసాడు. ఆతడి నాయకత్వంలోని భారత జట్టు అన్నివిభాగాల్లో రాణించింది. ఇక ఈ ముగ్గరు గుజరాత్‌జెయింట్స్ మెంటార్ మిథాలిరాజ్‌తోకలిసి పనిచేస్తారు. ఆస్ట్రేలియా మహిళల క్రికెట్‌లో చాలాకాలం పాటు కొనసాగిన రాచెల్ హేన్స్ ఆరుసార్లుప్రపంచఛాంపియన్ అయిన జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఆమె ఆసీస్ జాతీయ జట్టుకు ఆరుటెస్టులు 77 వన్డేలు, 84 టి20ల్లో పాల్గొంది. ఆమె వన్డేల్లో అద్భుతంగా రాణించింది. హేన్స్ 77 వన్డేల్లో 2585 పరుగులుచేసింది. అందులో 19 అర్థసెంచరీలతోపాటు రెండు సెంచరీలుకూడా ఉన్నాయి.

## టి20 తొలిటెస్ట్‌కుముందే ఆసీస్‌కు గ్రేట్‌షాక్!



**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్ నాగ్‌పూర్‌టెస్టుకు దూరంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన బాక్సింగ్‌డే టెస్టులో గ్రీన్‌చేతివేలికి ఫ్రాక్చర్ అయింది. దీనితో 23 ఏళ్ల ఆల్‌రౌండర్ ఇప్పటికీ కోలుకుంటూనే ఉన్నాడు. ఫిట్‌నెస్ నిరూపించుకోడానికి గ్రీన్‌కు కొద్దిరోజులే మిగిలి ఉంది. దీనితోగ్రీన్ తొలిటెస్టులో ఆడే ఛాన్స్‌లేదన్నట్లు ఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సంకేతాలిచ్చాడు. నాగ్‌పూర్‌టెస్టులో ఆడినా బౌలింగ్‌చేయలేదని అంతకుముందే ఆసీస్ ఫాన్స్ తెలిపాయి. గ్రీన్ ఆడతాడో లేదో ఇప్పటికీ కచ్చితంగా తెలియదని కమిన్స్ వెల్లడించాడు. ఆతడు బౌలింగ్‌చేయలేదని నాకు తెలుసని వచ్చేవారంఎంతోముఖ్యమని ఇప్పటిక ఈపూర్తిగా కోలుకోలేదని, వచ్చే వారంరోజుల్లో ఆతడు గాయంనుంచి కోలుకోవాలనే ఆశిస్తున్నట్లు కమిన్స్ తెలిపాడు. ఆల్‌రౌండర్‌కమిన్స్ ఆడితే ఆసీస్‌జట్టులో సమతూకం ఉంటుంది. ఒకవేళ ఆడినా గ్రీన్‌బౌలింగ్ చేయలేకపోతే ఆతడిని ఒక బ్యాటర్‌గానే పరిగణిస్తుంది.గ్రీన్‌పూర్తి ఫిట్‌గా ఉంటే ఆతడు మూడో పేసర్‌గా పనికొస్తాడు కాబటి ఆసీస్‌జట్టు ఇద్దరు ఫాస్ట్‌బౌలర్లు ఇద్దరు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగితే సరిపోతుంది. ఆతడు బౌలింగ్‌చేయలేకపోతే జట్టులోకి అదనంగా మరో బౌలర్‌ను తీసుకోవాలి. తొలిటెస్టు నాగ్‌పూర్‌లో తొమ్మిదన ప్రారంభం అవుతోంది.





## అన్నిఫార్మాట్లకు జోగిందర్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** టీమిండియా తొలి టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో చివరి ఓవర్‌బౌలింగ్‌చేసి కప్ గెలవడంలో కీలకపాత్రపోషించిన జోగిందర్‌శర్మ రిటైర్ అయ్యాడు. 2007నుంచి టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో నరాలు తెగే ఉత్కంఠమధ్య చివరిఓవర్‌బౌలింగ్‌చేసిన జోగిందర్ మిస్బా ఉల్‌హక్ వికెట్‌తీసి జట్టుకు విజయం అందించాడు. అన్ని ఫార్మాట్లనుంచి రిటైర్ అవుతున్నట్లు శర్మ ప్రకటించాడు. 2002నుంచి 2017వరకూ నాప్రయాణం అద్భుతంగా సాగిందని భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. తన కలను నిజంచేసుకోడానికి సహకరించిన సహచర ఆటగాళ్లు కోచ్‌లు మెంటార్లు, సపోర్ట్‌స్టాఫ్‌కు జోగిందర్‌ధన్యవాదాలుతెలిపాడు. మీతో కలిసి ఆడటం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. క్రికెట్‌ప్రపంచంలో కొత్త అవకాశాలు వెదుకుతున్నానని, ఆరకంగా నాకెంతో ఇష్టమైన ఆటలో మరో విభాగంలో కొనసాగుతానని అన్నాడు. కొత్త చాప్టర్‌కోసం ఎదురుచూస్తున్నట్లు జోగిందర్ వెల్లడించాడు. 2004:07 మధ్య శర్మ నాలుగు వన్డేలు 4 టి20ల్లో భారత్‌తరపున ఆడి ఐదు వికెట్లు తీసాడు. 2007 టి20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో చివరిఓవర్‌వేసేబాద్యతను కెప్టెన్‌దోనీ ఆతడికి ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో పాక్ విజయానికి ఆరుపరుగులు అవసరం కాగా చేతికి ఒక వికెట్‌మాత్రమే ఉంది. ఈ దశలో స్కూప్‌షాట్ ఆడిన మిస్బా ఉబల్‌హక్ షార్ట్‌ఫైన్‌లెగ్‌లో శ్రీశాంత్‌కు క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో భారత్ వరల్డ్‌కప్ గెలిచింది. ధోనీ నాయకత్వంలోని సిఎస్కే తరపున ఐపిఎల్‌లో తొలి నాలుగుసీజన్లు ఆడాడు. ఐపిఎల్‌లో 16 మ్యాచ్‌లు ఆడిన జోగిందర్‌శర్మ 12 వికెట్లుతీసాడు. దేశవాళీక్రికెట్‌లో హర్యానా తరపున ఆడిన జోగిందర్ 77 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు 80 లిస్టఎ మ్యాచ్‌లు 43 టి20లు ఆడాడు. చివరిగా 2017లో ఆతడు హర్యానా తరపున విజయ్ హజారే ట్రోఫీలో ఆడాడు.

## అశ్విన్ కట్టడికి ఆసీస్ ట్రయల్స్

### డూప్లికేట్ బౌలర్‌తో నెట్‌ప్రాక్టీస్




**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్యతొమ్మిదవ తేదీ నుంచి జరిగే టెస్టుసిరీస్‌కోసం ఇరుజట్లు తీవ్రస్థాయిలో పోటీపడుతున్నాయి. భారత్ అనగానే స్పిన్‌పిచ్‌లే ప్రత్యర్థులకు ఎదురవుతాయి. టీమిండియా టాప్ స్పిన్నర్ రవిచంద్రన్‌అశ్విన్‌నుంచి ఆసీస్‌కు ఇబ్బందులుతప్పవు. భారత్ పిచ్‌లపై అశ్విన్ చాలాప్రమాదకరమైన బౌలర్ అని ఆసీస్ జట్టుకు తెలుసు. ఇదేక్రమంలో ఆతడిని కట్టడిచేసేందుకు కూడా ఆసీస్ జట్టు కృషిచేస్తోంది. ఆస్ట్రేలియా జట్టు ప్రాక్టీస్‌కోసం అశ్విన్ తరహా బౌలింగ్‌చేసే డూప్లికేట్ బౌలర్‌ను కూడా బెంగళూరులోని తమ శిబిరానికి రప్పించుకుంది. మహేశ్‌పితియా అనే యువబౌలర్ అచ్చం అశ్విన్ తరహాలోనే బంతులను సంధించడం సోషల్‌మీడియాలో ఆసీస్ కోచింగ్ బృందంచూసింది. వెంటనే ఆతడిని బెంగళూరుకు రప్పించింది. అశ్విన్‌వేసే ఫ్లైటెడ్ డెలివరీలను ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్ చేసేందుకు మహేశ్‌ను నెట్‌బౌలర్‌గా ఎంపిక చేసుకున్నారు. బెంగళేరులోనే ఆసీస్‌కు నాలుగురోజుల శిక్షణ క్యాంప్‌ను బిసిసిఐ ఏర్పాటుచేసింది. గత ఏడాది డిసెంబరులో బరోడా జట్టుతరపున ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోకి వచ్చిన 21 ఏళ్ల పితియా బౌలింగ్ యాక్షన్‌తో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు.

# వాణిజ్యం

## అదానీ కంపెనీలపై ఎన్‌ఎస్ఇ నిఘా

**ముంబై, ఫిబ్రవరి 3:** హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికతో ప్రారంభమైన అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల పతనం ఇంకా కొనసాగుతూనే ఉంది. శుక్రవారం కూడా ఈ స్టాక్స్ భారీ పతనాన్ని చవిచూశాయి. ఈ నేపథ్యంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను 'సస్టైనబిలిటీ సూచి' నుంచి తొలగిస్తున్నట్లు అమెరికాకు చెందిన ఎస్‌అండ్‌పి డోజోన్స్ వెల్లడించింది. అందుకనుగుణంగా 'డోజోన్స్ సస్టైనబిలిటీ సూచీ'కి ఫిబ్రవరి 7న సవరణలు చేయనున్నట్లు పేర్కొంది. అదానీ కంపెనీలను సమస్యలు చుట్టుముడుతున్నాయి. రోజులు గడిచే కొద్దీ అదానీ షేర్లపై బ్యాంకులు, నియంత్రణ సంస్థలు తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ అదానీకి చెందిన మూడు కంపెనీలపై దృష్టిపెంచింది. ప్రధానంగా అదానీకి చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీలపై స్వల్ప కాలిక అదనపు నిఘాను ఎన్‌ఎస్ఇ పెంచింది. ఈ క్రమంలోనే ట్రేడింగ్‌పై అందించే మార్జిన్ విషయంలో తాజాగా సర్క్యులర్ జారీచేసింది. కొత్త పొజిషన్లు ఫిబ్రవరి 6 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలోనే స్టాక్ ఎక్ఛేంజ్ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ బ్యాండ్‌ను 10శాతం నుంచి 5శాతానికి తగ్గించింది. అదానీ వివాదం దావానంలా ఇన్వెస్టర్ల సంపదను దహించి వేస్తుండగా, రాజకీయ డిమాండ్లు కూడా పెరిగాయి. అదానీ అండ్ కో వాణిజ్య ఆస్తులను జాతీయం చేయాలని బిజెపి నేత సుబ్రమణ్య స్వామి డిమాండ్ చేయడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. యుఎస్ స్టాక్ మార్కెట్ సూచి ఎస్‌అండ్‌పి డౌజోన్ అదానీ కంపెనీల విషయంలో కీలక ప్రకటన చేసింది. అదానీ గ్రూప్‌లోని ప్రఖ్యాత కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ సబ్సిడరీ ఇండీసెస్ నుంచి తొలగిస్తున్నట్లు అందులో వెల్లడించింది. ఫిబ్రవరి 7 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. అదానీ కంపెనీలపై వచ్చిన సంచలన రిపోర్ట్స్ తర్వాత చాలా సంస్థలు చర్యలకు దిగుతున్నాయి.




## అందుకే భారత్‌లో భారీ పెట్టుబడులు: ఆపిల్ సిఇఒ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్ మార్కెట్‌పై అత్యంత విశ్వాసంతో ఉన్నట్లు ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ చెప్పారు. భారత్ మార్కెట్ తమకు అత్యంత కీలకమని, అందుకే ఇక్కడ భారీ మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఆపిల్ సంస్థ తమ డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. మొత్తం 117.2 బిలియన్ డాలర్ల రెవెన్యూ సాధించింది. మార్కెట్ సంఖ్యపరంగా ఇది ఆల్‌టైమ్ రికార్డు. కెనడా, ఇండోనేషియా, మెక్సికో, స్పెయిన్, టర్కీ, వియత్నాం, బ్రెజిల్, భారత్ మార్కెట్ల నుంచి ఈ రెవెన్యూ వచ్చింది. భారత్‌లో ఆపిల్ సంస్థ రెండంకెల వృద్ధితో దూసుకెళ్తోందని, దీనిపై చాలా సంతృప్తికరంగా ఉన్నట్లు టిమ్ కుక్ పేర్కొన్నారు. భారత్‌లో కంపెనీ విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని అందులో భాగంగా 2020లో ఇక్కడ ఆన్‌లైన్ స్టోర్ ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో ఆపిల్ రిటైల్ స్టోర్‌ను కూడా తీసుకురానున్నట్లు చెప్పారు. కొవిడ్ సంక్షోభం తర్వాత భారత్‌లో తమకు బాగా కలిసివచ్చిందన్నారు. మార్కెట్ రీసెర్చ్ సంస్థ కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, 2020లో భారత్‌లో 30 వేల రూపాయలకుపైగా ధర ఉన్న ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల అమ్మకాల్లో ఆపిల్ వాటా 11శాతం. ఇది మార్కెట్ రెవెన్యూలో 35శాతం. భారత్‌లో గతేడాది ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల సెగ్మెంట్‌లో ఆపిల్‌దే అగ్రస్థానం. ఇందులో ఐఫోన్13 అత్యధికంగా అమ్ముడుపోయిన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది.



## నెమ్మదించిన సేవల రంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశంలో సేవా కార్యకలాపాలు జనవరిలో స్వల్పంగా నెమ్మదించాయి. ఎగుమతులు, కొత్త ఆర్డర్లలో వృద్ధి తగ్గడమే ఇందుకు కారణం. ఎస్‌అండ్‌పి గ్లోబల్ ప్రతినెలా విడుదల చేసే సేవల పిఎంఐ సూచి గత నెల 57.2గా నమోదైంది. డిసెంబరులో ఇది 58.5గా ఉంది. 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగా తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు. సేవారంగంలోని కంపెనీలకు కొత్త ఆర్డర్ల సంఖ్య వరుసగా 18వ నెలలోనూ పెరిగాయి. అయితే వృద్ధి మాత్రం నెమ్మదించింది. కొత్త ఆర్డర్ల పెరుగుదలలో దేశీయ కంపెనీలదే ప్రధాన పాత్ర. విదేశీ ఆర్డర్లు తగ్గాయి. ప్రస్తుత స్థాయిలతో పోలిస్తే భవిష్యత్తు ఉత్పత్తిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చునని చాలా కంపెనీలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే సేవారంగంలో ఉద్యోగ కల్పన జనవరిలో నెమ్మదించింది. మరోవైపు సేవా, తయారీ రంగాల సంయుక్త వృద్ధిని సూచించే 'ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా కాంపోజిట్ పిఎంఐ ఔట్‌పుట్ సూచి' జనవరిలో 57.5గా నమోదైంది. డిసెంబరులో ఇది 11యేళ్ల గరిష్టానికి పెరిగి 59.4గా నమోదైన విషయం విదితమే.



## హెచ్‌డిఎఫ్‌సి నికర లాభం రూ.7,078 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ప్రైవేట్ రంగ మార్టిగేజ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబరు-డిసెంబరులో నికర లాభం 15శాతం పెరిగి రూ.7,078 కోట్లకు చేరింది. స్టాండెలోన్ నికర లాభం కూడా రూ.3,261 కోట్ల నుంచి రూ.3,691 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 13శాతం మెరుగై రూ.4,840 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 3.5శాతంగా నమోదయ్యాయి. స్థూల మొండిబకాయిలు 2.32 శాతం నుంచి 1.49శాతానికి తగ్గాయి. ఆర్‌బిఐ వడ్డీరేట్ల పెంపునేపథ్యంలో లాభదాయకత మందగించినట్లు హెచ్‌డిఎఫ్‌సి వైస్ చైర్మన్, సిఇఒ కెకి మిస్త్రీ వెల్లడించారు. అయితే రుణాలను కొత్త రేట్లకు వేగంగా అనుసంధానిస్తున్నట్లు, ఈ ప్రభావం రుణాలపై తదుపరి త్రైమాసికం నుంచీ ప్రతిఫలించనున్నట్లు తెలియచేశారు. వ్యక్తిగత రుణ విభాగం 26శాతం వృద్ధిని సాధించగా, సగటు టిక్కెట్ పరిమాణం రూ.35.7 లక్షలకు బలపడినట్లు వెల్లడించారు. రూ.18 లక్షలకుపైగా వార్షిక ఆదాయం గల రుణ గ్రహీతలకు 52శాతంగా తెలియచేశారు. గ్రూప్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలీనంపై ఆర్‌బిఐ, ఎన్‌సిఎల్‌టి నుంచి నిర్ణయాలు వెలువడవలసి ఉన్నట్లు పేర్కొన్నారు.




## అమూల్ పాల ధరలు పెంపు

**ముంబై, ఫిబ్రవరి 3:** అమూల్ పాల ధర ఫిబ్రవరి 3 శుక్రవారం నుంచి మళ్లీ పెరిగింది. అమూల్ బ్రాండ్‌కు ప్రసిద్ధి చెందిన గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఈ విషయాన్ని తెలియచేసింది. అమూల్ మిల్క్ ప్యాక్‌ల అన్ని వేరియంట్లలో లీటరుకు రూ.3 చొప్పున పెంచబడింది. ఫిబ్రవరి 3, 2023 ఉదయం నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేలా సవరించబడిందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. గత 10 నెలల్లో పాల ధర రూ.12 పెరిగింది. అంతకుముందు సుమారు ఏడేళ్ల పాటు పాల ధర పెరగలేదు. ఏప్రిల్ 2013 నుంచి మే 2014 మధ్య పాల ధర లీటరుకు రూ.8 పెరిగింది. వేసవిలో పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాలను విక్రయించే కంపెనీలు పాడి రైతులకు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోంది. అందుకే రానున్న రోజుల్లో పాల ధర మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మదర్ డెయిరీ ధర మార్చి 5, డిసెంబరు 27, 2022 మధ్య లీటరుకు రూ.57 నుంచి రూ.66కి పెరిగింది. టోన్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.6 పెరిగింది. 2022 నుంచి పశుగ్రాసం ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. అలాగే కరోనా వైరస్ మహమ్మారి సమయంలో పాలను విక్రయించకపోవడం వల్ల పాడి రైతుల వద్ద పశువుల సంఖ్య బాగాతగ్గిపోయింది. ఇదికాకుండా దేశంలోని అనేక ప్రాంతాలకు వ్యాపించిన చర్మ నాద్యూల్ వ్యాధి పశువులను చాలా ప్రభావితం చేసింది. ఈవ్యాధి వేలాది ఆవులను చంపింది. దీని వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుంది. 2021 చివర్లో లాక్‌డౌన్ ప్రారంభమైన వెంటనే పాల సరఫరాతో పోలిస్తే డిమాండ్ గణనీయంగాపెరిగింది. అధిక డిమాండ్, పాల ఉత్పత్తి తగినంత లేకపోవడంతో ధరలు పెరిగాయి.




## ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.1.6లక్షల కోట్లు!

**ముంబై, ఫిబ్రవరి 3:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 36.8శాతం వృద్ధితో రూ.1.6 లక్షల కోట్లు దాటుతాయని ఇండియా సెల్యులార్, ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) అంచనా వేస్తోంది. ఇందులో మొబైల్స్ వాటా దాదాపు సగభాగం ఉంటుందని భావిస్తోంది. దేశం నుంచి 2021-22 లో రూ.1,16,937 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ పలు దేశాలకు సరఫరా అయ్యాయి. ఇందులో మొబైల్స్ వాటా రూ.60వేల కోట్ల రూపాయలు. ఉంటుందని అంచనా. 2021 ఏప్రిల్-డిసెంబర్‌లో మొబైల్స్ ఎగుమతులు27,288 కోట్ల రూపాయలు. యుఎఇ, యుఎస్, నెదర్లాండ్స్, యూకె, ఇటలీకి అధికంగా మొబైల్స్ సరఫరా అయ్యాయి అని ఐసిఇఎ వివరించింది. ఇందులో మొబైల్స్ వాటా రూ.45వేల కోట్లు. 2022-23లో ఇది రూ.76వేల కోట్లు దాటుతుంది. 2022 ఏప్రిల్-డిసెంబర్ లో భారత్ నుంచి ఎగుమతి అయిన ఎలక్ట్రానిక్స్ విలువ రూ.1,3,33,313 కోట్లు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో భారీ లాభాల్లో ముగిసాయి. ఆరంభం నుంచి పాజిటివ్‌గా సూచీలు ఆ తర్వాత మరింత కోలుకున్నాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు పుంజుకున్నాయి. సెన్సెక్స్ 910 పాయింట్లు పెరిగి 60,842 పాయింట్లకు చేరగా, నిఫ్టీ కూడా 244 పాయింట్లు పెరిగి 17,854 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్ 6.94శాతం, బజాజ్ ఫిన్ సర్వ్ 5.15 శాతం, బజాజ్ ఫైనాన్స్ 5.09 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3.46శాతం, హెచ్‌డిఎఫ్‌సి 3.15 శాతం చొప్పున లాభాల్లో ముగిసాయి. విప్రో 0.32 శాతం, టెక్‌మహీంద్రా 0.22శాతం, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ 0.16శాతం వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.